అర్హులైన పేదలకు
వెంటనే రేషన్ కార్డులు
జారీ చేయాలి
3

నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

కర్ర కావలికి జోల కట్టి
ప్రాణాలు కాపాడిన..
గ్రామస్తులు...
4

సూర్యాపేట | బుధవారం | 04-09-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 192 | పేజీలు: 4 | వెల: రూ.1/-

# ఆక్రమణల వల్లే వరదల విపత్తు

**చరిత్రలో కనీవినీ ఎరుగని ఉపద్రవం**

- సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్‌ల ప్రకారం కూల్చివేతలు
- కేంద్ర సాయం కోసం ప్రధానిని కలుస్తా
- ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం
- పువ్వాడ ఆక్రమణలపై హరీష్ స్పందించాలి
- ఖమ్మంలో మీడియాతో సిఎం రేవంత్



ఖమ్మం,సెప్టెంబర్3 ( నిజం చెపుతాం న్యూస్ )

చరిత్రలో ఎన్నడూ కనివిని ఎరుగన్నంత ఉపద్రవం సంభవించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దీనికి చెరువులు, కుంటల ఆక్రమణలు కూడా కారణమని అన్నారు. ఖమ్మంలోనే బస చేసిన సిఎం ఉదయం మీడియాతో ఆయన చిట్ చాట్ చేశారు. ఆపదలో ఉన్న తెలంగాణ ప్రజలను ఆదుకుంటామని.. ప్రజలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. తాను ఫామ్ హౌస్ లో పడుకున్నోడిలా కాదని పరోక్షంగా బీఆర్ ఎస్ అధినేత కేసీఆర్‌పై విమర్శలు గుప్పించారు. తాను చెప్పిందే చేస్తానని.. చేసేదే చెబుతానని వెల్లడించారు. తక్షణ సాయంగా బాధితుల ఇంటికి బియ్యం, ఇతర నిత్యావసరాలతో పాటు పదివేల రూపాయలు పంపిస్తున్నానని తెలిపారు. తెలంగాణకు వరదల కారణంగా రూ.5438 కోట్ల నష్టం జరిగిందని అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. పూర్తి స్థాయి నివేదిక వచ్చిన తర్వాత ప్రభుత్వం తప్పనిసరిగా ప్రతి ఒక్క కుటుంబాన్ని ఆదుకుంటుందని రేవంత్ అన్నారు. ప్రతి ఒక్క రైతును ఆదుకుంటుందని.. ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. అమెరికా పోయి కూర్చున్నోడు తలకాయ లేకుండా మాట్లాడుతుండని విమర్శించారు. ఇప్పటికే ప్రధానమంత్రికి లేఖ ద్వారా జరిగిన నష్టాన్ని వివరించానని రేవంత్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆదుకోవాలని ఈ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించి న్యాయం చేయాలని ప్రధాని మోదీని వెళ్లి కలుస్తానన్నారు. అనుక్షణం ఈ రాష్ట్ర ప్రజలను కాపాడుకునేందుకు కష్టపడుతున్నామన్నారు. ఈ మేరకు అధికార యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. గ్రామాలకు ప్రత్యేక బృందాలను పంపుతున్నామని రేవంత్ తెలిపారు. శానిటేషన్ దగ్గర నుంచి ప్రతి ఒక్క కుటుంబం తిరిగి కోలుకునే వరకూ అండగా నిలబడతామని వెల్లడించారు. పక్క రాష్ట్రంతో పోల్చి చూస్తే మనం చాలా మెరుగ్గా పని చేస్తామని రేవంత్ తెలిపారు. విపత్తు నుంచి ప్రజలు కాపాడుకునేందుకు అవసరమైన అన్ని రకాల వ్యవస్థలను అప్రమత్తం చేసి ఉంచామన్నారు. పనికి మాలినోడు.. తలకాయ లేనోడు అమెరికాలో కూర్చొని ఏదో మాట్లాడుతున్నాడని విమర్శించారు. 80,000 పుస్తకాలు చదివినోడు ఫామ్ హౌస్‌లో పడుకున్నాడని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంత విపత్తు జరిగితే ప్రతిపక్షంలో ఉన్నోడు నోరు మెదపలేకపోతున్నాడని విమర్శించారు. కష్టాల్లో ఉన్న ప్రజలను కనీసం కన్నెత్తి కూడా చూడలేదన్నారు. ప్రజలు అధైర్పడాల్సిన పడాల్సిన అవసరం లేదన్నారు. ఈ ప్రభుత్వం మీకు అండగా నిలబడుతుందని రేవంత్ భరోసా ఇచ్చారు. హైదరాబాద్‌లో వ్యవస్థలను చక్కదిద్దేందుకు ప్రణాళికా బద్ధమైన కృషి జరుగుతుందన్నారు. హైడ్రా ఆగదని.. ముందుకెళు తుందన్నారు. హైదరాబాద్ పట్టణాన్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు తీసుకోవలసిన అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు. నిపుణులు.. అనుభవజ్ఞు లు.. ఇంజనీర్లతో మాట్లాడుతున్నామన్నారు. తప్పనిసరిగా హైదరాబాద్‌ను మార్చి చూపిస్తామని రేవంత్ తెలిపారు. విమర్శలు చేస్తున్న హరీష్ రావు తమ పార్ట ఈనాయకుడు పువ్వాడ ఆక్రమించిన చెరవుల కబ్జాలపై మాట్లాడా లన్నారు. సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్ ప్రకారం ఆక్రమణ లు గుర్తించి కూల్చేస్తామని ఈ సందర్భంగా సిఎం హెచ్చరించారు. ఆక్రమణల వల్లే ఖమ్మంలో భారీగా వరదలు వచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మున్నేరు రిటైనింగ్ వాల్ ఎత్తు పెంపుపై ఇంజినీర్లతో చర్చిస్తామని చెప్పారు. సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్స్ ద్వారా గుర్తించి ఆక్రమణలు తొలగిస్తామని వెల్లడించారు. 75 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా 42 సెం.మీ వర్షం పడిం దన్నారు. ప్రభుత్వ ముందుచూపు వల్లే ప్రాణ నష్టం తగ్గిందని వివరించారు.వరదలపై మాజీ మంత్రి హరీశ్ రావు ఇష్టారీతిన మాట్లాడుతున్నారని రేవంత్ మండిపడ్డారు. భారాస నేత పువ్వాడ ఆక్రమణలపై హరీశ్ స్పందించాలని వ్యాఖ్యానించారు. ఆక్రమించిన స్థలంలో పువ్వాడ ఆస్పత్రి కట్టారని.. వాటిని తొలగించాలని ఆయనకు హరీశ్ చెప్పాలని సూచించారు.



## వరదబాధితులకు ఆహారం, నీరు

- నిరంతరంగా శ్రమిస్తున్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు
- సహాయక చర్యలపై చంద్రబాబు పర్యవేక్షణ

విజయవాడ,సెప్టెంబర్3(( నిజం చెపుతాం న్యూస్ )

విజయవాడను పెద్ద ఎత్తున వరద ముంచెత్తడంతో.. ఏకంగా సీఎం చంద్రబాబు సహా మంత్రులు, అధికారులు అంతా విజయవాడలోనే తిష్ట వేసి మరీ వరద సహా యక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. బాధితులకు ఎప్పటికప్పుడు ధైర్యం చెబుతు న్నారు. బాధితులకు మూడు పూటలా భోజనంతో పాటు వాటర్ సదుపాయం కల్పిస్తున్నారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దింపి మరీ సహాయక చర్యలు బాధితులకు అందేలా చూస్తున్నారు. విపత్తు సమయంలో సరిగా పని చేయకుంటే ఎవ్వరినీ వదలబోనని సీఎం చంద్రబాబు తెలిపారు. మరోవైపు మంత్రి నారా లోకేష్ పర్యవేక్షణలో విజయవాడ వరద బాధితులకు యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మంగళవారం సహాయక చర్యల్లో ఆరు హెలికాప్టర్లు ద్వారా ఆహారం, తాగు నీటిని సరఫరా చేశారు. బోట్లు చేరుకోలేని ప్రాంతాలకు డ్రోన్ల ద్వారా ఆహార సరఫరా చేస్తున్నారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ విజ్ఞప్తి మేరకు జక్కంపూడి వైఎస్ఆర్ కాలనీకి ప్రత్యేక హెలికాప్టర్‌లో 2,500 ఆహార పొట్లాలను చేరవేస్తున్నారు. విజయవాడ పరిధిలో వరద ముంపునకు గురైన 32 వార్డుల్లో సీనియర్ ఐఏఎస్ అధికారుల పర్యవేక్షణలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మంత్రి లోకేష్ పిలుపు మేరకు సహాయ చర్యల్లో రాష్ట్రం నలుమూలల నుంచి విజయవాడకు పార్టీ శ్రేణులు చేరుకున్నాయి. విజయవాడ డివిజన్ పరిధిలో 70 పునరావాస కేంద్రాల్లో 14,452 మంది నిరాశ్రయులు ఆశ్రయం పొందుతున్నారు. ప్రకాశం బ్యారేజి వద్ద వేగంగా వరద తగ్గుముఖం పడుతోంది. ప్రస్తుత వరద ప్రవాహం 8,71,776 క్యూసెక్కులకు చేరుకుంది. మరోవైపు రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. వరద పరిస్థితులు, బాధితులకు అందుతున్న ఆహారం గురించి ఆరా తీశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహిస్తు న్నారు. తాగునీరు, ఆహారం ప్రతి ఒక్కరికి చేరాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. క్షేత్ర స్థాయిలో జరుగుతున్న సహాయక చర్యల్లో కార్యకర్తలు పాల్గొనాలని సూచించారు. ఇప్పటికే మచిలీపట్నం నుంచి విజయవాడకు టీడీపీ కార్యకర్తలు చేరుకున్నారు.

## హత్యచారాలకు ఇక మరణశిక్ష

- అపరాజిత విమెన్ అండ్ చైల్డ్ బిల్లుకు బెంగాల్ ఆమోదం
- ఇదో చారిత్రక బిల్లు అని అభివర్ణించిన సిఎం మమత

కోల్‌కతా,సెప్టెంబర్3(( నిజం చెపుతాం న్యూస్ )



పశ్చిమ బెంగాల్ లో జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటన ప్రకంపనలు సృష్టిస్తోంది. తీవ్ర విమర్శల నేపథ్యంలో.. అసెంబ్లీలో మంగళవారం బెంగాల్ ప్రభుత్వం హత్యాచార నిరోధక బిల్లును ప్రవేశపెట్టింది. 'అపరాజిత విమెన్ అండ్ చైల్డ్ బిల్లు' పేరిట దానిని తీసుకువచ్చింది. ఇందుకోసం ప్రత్యేక సెషన్‌ను నిర్వహిస్తోంది. చర్చ అనంతరం దీనికి ఏకగ్రీవంగా ఆమోదం లభించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అసెంబ్లీలో మాట్లాడారు. ఈ బిల్లు చరిత్రాత్మకమని వ్యాఖ్యానించారు. సీబీఐ నుంచి న్యాయం కోరుతున్నాం. దోషులకు మరణశిక్ష విధించాలని కోరుతున్నాం. ఈ రోజు మేం ప్రవేశపెట్టిన బిల్లుపై గవర్నర్ సంతకం చేయాలని విపక్షాలు అడగాలి. ఆ తర్వాత దానిని అమలు చేసే బాధ్యత మాది. ఈ బిల్లు ద్వారా కేంద్రచట్టంలోని లోపాలను సరిద్దిద్దే ప్రయత్నం చేస్తున్నాం. సత్వర విచారణ, బాధితులకు న్యాయం లభించడం ఈ బిల్లు లక్ష్యం. ఒకసారి ఈ బిల్లు పాస్ అయితే.. ప్రత్యేక అపరాజిత టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటుచేస్తాం. అత్యాచారం వంటి దారుణాలు మానవాళికి శాపాలు. ఇలాంటి ఘోరాలు జరగకుండా సామాజిక సంస్కరణలు రావాలి. యూపీ, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో మహిళలపై అసాధారణ స్థాయిలో నేరాలు జరుగుతున్నాయి. ఉన్నావ్, హాథ్రస్ కేసుల్లో న్యాయం గురించి ఎవరూ మాట్లాడటం లేదు. కానీ బెంగాల్‌లో మహిళలకు కోర్టుల్లో న్యాయం లభిస్తుంది. మీవలే నేనూ ప్రధాని, హోంమంత్రిపై నినాదాలు చేస్తే ఎలా ఉంటుంది..? మహిళ రక్షణ కోసం సమర్థవంతమైన చట్టాలు తీసుకురాలేని ముఖ్యమంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేయండని పేర్కొన్నారు. మృతురాలికి నివాళి అర్పించారు. హత్యాచార ఘటనపై మమత ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తోన్న విపక్షాలు.. ఈ బిల్లుకు మద్దతు ఇచ్చాయి.

## ప్రభుత్వ వైఫల్యం వల్లే వరదల్లో భారీ నష్టం

- ప్రజలను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం
- పాలనపై పట్టులేక విపక్షాలపై సిఎం విమర్శలు
- మృతుల కుటుంబాలకు 25లక్షల పరిహారం ఇవ్వాలి
- ఖమ్మంలో పర్యటించిన ఎమ్మెల్యే హరీష్ రావు



ఖమ్మం,సెప్టెంబర్3(( నిజం చెపుతాం న్యూస్ )

ఖమ్మం నగరంలో పర్యటించిన మాజీ మంత్రి హరీష్ రావు.. రాష్ట్ర ప్రభుత్వం తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వ వైఫల్యం వల్లే వరదల కారణంగా భారీ నష్టం సంభవించిందన్నారు. ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ ఆఫీసులో మీడియాతో మాట్లాడిన ఆయన.. మూడు నాలుగు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా జనజీవనం స్తంభించిపోయిం దన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం, వైఫల్యం కారణంగానే భారీ నష్టం వాటిల్లిందని విమర్శించారు. వరద బాధితులకు సహాయం చేసేందుకే తాము ఇక్కడికి వచ్చామన్నారు. తొమ్మిది మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు మంత్రులు ఉండి కూడా జిల్లా ప్రజలను కాపాడలేకపోయారని హరీష్ రావు విమర్శించారు. పాలనపై పట్టుకోల్పోయిన సీఎం.. ప్రతిపక్షాలపై విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ఈ నష్టం జరిగిందన్నారు. కట్టు బట్టలు తప్ప తమవద్ద ఏమీ లెవని వరద బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని హరీష్ రావు తెలిపారు. వరదల కారణంగా మరణించిన వారి కుటుంబాలకు రూ. 25 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కోల్పోయిన వస్తువులకు రూ. 2 లక్షల ఆర్థిక పరిహారం ఇవ్వాలన్నారు. ఎంతో మంది విద్యార్థుల సర్టిఫికెట్లు వరదలో కొట్టుకుపోయాయని.. వారి సర్టిఫికెట్లను వారికి ఇప్పించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. వరద బాధితులకు కనీసం మంచినీళ్లు, అన్నం కూడా అందించలేకపోయారని ప్రభుత్వం తీరుపై హరీష్ రావు ధ్వజమెత్తారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయ లోపం కారణంగా ఈ ఘోరం జరిగిందని హరీష్ రావు

విమర్శించారు. వరదల కారణంగా 28 మంది చనిపోతే.. ప్రభుత్వం మాత్రం 16 మందిని మాత్రమే చూపిస్తోందని ఆరోపించారు.

## వరద బాధితులకు అండగా సినీ ప్రముఖులు

- కోటి విరాళం ప్రకటించిన జూనియర్ ఎన్టీఆర్
- 50లక్షల సాయం ప్రకటించిన నిర్మాత రాధాకృష్ణ

హైదరాబాద్,సెప్టెంబర్3 ( నిజం చెపుతాం న్యూస్ )

తెలుగు రాష్ట్రాల్లో కురిసిన వర్షాలకు ఎంతో మంది సామాన్య ప్రజలు నిరాశ్రయులయ్యారు. ప్రభుత్వం తమ తమవంతుగా సాయం చేస్తున్నప్పటికీ.. సాధ్యం కాని పరిస్థితి. ఈ క్రమంలో సినీ, రాజకీయ.. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు విరాళాలు ప్రకటిస్తూ 'మేము సైతం' అంటూ ముందుకొస్తున్నారు. ఇప్పటికే వైజయంతి మూవీస్ అధినేత అశ్వనీదత్ 25 లక్షల రూపాయిలకు ఏపీకి విరాళంగా ప్రకటించారు. ఆ తర్వాత టాలీవుడ్ యంగ్ హీరో జూనియర్ ఎన్టీఆర్.. తెలుగు రాష్ట్రాలకు కోటి రూపాయిలు విరాళం ఇచ్చారు. ఈ విషయాన్ని ట్విట్టర్ వేదికగా ప్రకటించారు.

## తెలంగాణ ఉద్యోగుల ఉదారత

- వరద బాధితులకు ఉడతాభక్తి సాయం
- ఒకరోజు వేతనం వందకోట్లు విరాళం ప్రకటన

హైదరాబాద్,సెప్టెంబర్3(( నిజం చెపుతాం న్యూస్ )

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు ఉదారత చాటుకున్నారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మరీ ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు ప్రజలు అతలాకుతల మైన సంగతి తెలిసిందే. తినడానికి తిండి లేక.. తాగడానికి నీళ్లు లేక పలు ప్రాంతాల ప్రజలు వరదలో చిక్కకుని ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఇది చూసి చలించిపోయిన ఉద్యోగులు పెద్ద మనసు చాటుకున్నారు. వరద బాధితుల కోసం ఒకరోజు వేతనంని ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా ఇస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ మంగళవారం ఉదయం కీలక ప్రకటన చేసింది. జేఏసీ ప్రకటించిన మొత్తం కాగా.. విరాళం ప్రకటించిన వారిలో ఉద్యోగులు, గెజిటెడ్ ఆఫీసర్లు, ఉపాధ్యాయులు, కార్మికులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, పెన్షన్‌దారులు ఉన్నారు.

## రాపర్తి సురేష్ గౌడ్ సహకారంలో ఆర్థిక సాయం అందజేత



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపూరం,సెప్టెంబర్3(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రనికి చెందిన పూలమోని గాలయ్య,అనారోగ్యంతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న స్ఫూర్తి కళాశాలల చైర్మన్,రాపర్తి సురేష్ గౌడ్,మృతుని కుటుంబానికి 5,000 ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సహకారంతో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం చేతుల మీదుగా మృతుని కుటుంబనికి అందచేశారు.అనంతరం మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాసాల వేంకటేష్,ఉప్పల శ్రీను,రాపర్తి కరుణాకర్,బొమ్మగోని రమేష్,పొట్ట వెంకటేష్,చిలువేరు శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 3,():సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన పులమోని గాలయ్య,అనారోగ్యంతో మృతి చెందాడు.వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబానికి 5000 ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయంగా అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ,మాజీ వార్డ్ మెంబర్ ఉప్పరగొని యాదయ్య,బోయిని నరసింహ,పూలమోని వెంకటేష్,మారగొని లక్ష్మయ్య, ఉప్పరగొని చిన్న యాదయ్య, ఉప్పల నాగరాజు,చెక్క కిరణ్,రేవన పెల్లి గోపాల్,ధోతి మహేష్,తదితరులు పాల్గొన్నారు.


## ఎల్ఓసి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే



వలిగొండ సెప్టెంబర్ 3 (నిజం చెపుతాం)

మండల పరిధిలోని వెలువర్తి గ్రామానికి చెందిన నారి ముత్యాలు గుండె సంబందిత ఆపరేషన్ కొరకు హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. ఆపరేషన్ తక్షణ ఖర్చుల నిమిత్తం కాంగ్రెస్ పార్టీ వెల్వర్తి గ్రామశాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి ఆధ్వర్యంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి 2,10,000/- రూపాయల ఎల్ఓసి చెక్కు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎడవెల్లి యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ కలుకూరి చంద్రయ్య, పరకాల ముత్యాలు, బైరు సైదులు, పిట్టల గణేష్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలి..సంగిశెట్టి క్రిస్టఫర్



వలిగొండ సెప్టెంబర్ 3 (నిజం చెపుతాం)

తెలంగాణ ఉద్యమంలో సమైక్య పాలకుల రాక్షస నిర్బంధాన్ని ఎదిరించి తెలంగాణ సాధన కోసం పోరాటం చేసిన ఉద్యమకారులను గుర్తించాలని కోరుతూ మంగళవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కే శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించినట్లుగా తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాన్ని ఇస్తూ ఇంటి నిర్మాణం చేపట్టాలని, అదేవిధంగా జార?ండ్ రాష్ట్రంలో అమలు చేస్తున్న విధంగా 25 వేల రూపాయల పెన్షన్ అందించి ఆదుకోవాలని ఆయన కోరారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణ ఉద్యమకారులు కొంతమంది నిర్బంధాలను ఎదిరించి పోరాటం చేసిన వారిలో కొంతమంది పై కేసులు అయ్యాయని అదేవిధంగా కేసులు కాకుండా పోలీస్ బైండోవర్ ఉద్యమాలు చేసిన ఉద్యమకారులను కూడా గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల పోరం మండల అధ్యక్షులు మారగొని శ్రీనివాస్ గౌడ్, సీనియర్ ఉద్యమకారులు శీలం స్వామి, మహిళా కమిటీ అధ్యక్షురాలు గంధమల్ల మల్లమ్మ, ఐటిపాముల పుష్ప, మల్లం వెంకటేశం, మంటి రమేష్, మంటి శంకర్, గంగదారి సత్తయ్య, కదిరేని స్వామి, కన్నెగంటి శ్రీనివాసచారి, పబ్బు లక్ష్మయ్య, మంటి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ రుణమాఫీ వర్తిస్తుంది

- రుణమాఫీ కాని వారు మండల వ్యవసాయ అధికారికి దరఖాస్తు చేసుకోవాలి
- జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 3, (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం అర్హత కలిగిన ప్రతి రైతుకు రుణమాఫీ వస్తుందని రుణమాఫీ కాని వారు మండల వ్యవసాయ అధికారికి దరఖాస్తు చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ తెలిపారు.మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని రైతు వేదికలో రుణమాఫీ కుటుంబా నిర్ధారణ కోసం నిర్వహించిన కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రైతుల నుండి వస్తున్న దరఖాస్తులను పరిశీలించారు.అనంతరం మండల పరిధిలోని వివిధ ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి ఎరువుల నిల్వల వివరాలను నిర్ధారించారు.ఈ సందర్భంగా డిఏఓ మాట్లాడుతూ సాంకేతిక కారణాలతో రుణమాఫీ కానీ రైతులందరూ మండల పరిధిలో ప్రత్యేకంగా చేపట్టిన కుటుంబ నిర్ధారణ కార్యక్రమంలో పాల్గొని తమ దరఖాస్తులను ఇవ్వాల్సిందిగా సూచించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఒక్కో రోజు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అర్హత కలిగిన రైతులందరికీ రుణమాఫీ వర్తిస్తుందని ఎవరు అపోహలకు గురి కావద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పావని,ఏఈఓ నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీ బిందెలతో మహిళల నిరసన




రాజాపేట,సెప్టెంబర్ 3(నిజంచెపుతాం)

రాజపేట మండలం బూరుగుపల్లి గ్రామంలో మహిళలు ఖాళీ బిందెలతో మంగళవారం గ్రామపంచాయతీ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ. మూడు నేలల నుంచి మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక గ్రామపంచాయతీ బోరు మోటారు మరమ్మత్తులకు గురైందని పంచాయతీ కార్యదర్శికి చాలా సార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మిషన్ భగీరథ వాటర్ తో పాటు బోరు మోటార్ ను మరమ్మతులు చేయించి నీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



మునుగోడు సెప్టెంబర్ 03 (నిజం చెబుతాం):

మునుగోడు మండలంలోని కిష్టాపురం గ్రామంలో లిమన గా ప్రియతమ నాయకులు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన చెక్కును పంపిణీ చేశారు. కిష్టపురం గ్రామానికి చెందిన బొమ్మ కంటి పద్మ.45000 మాలుగు ధనమ్మ.25500 ల చెక్ అందజేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీమానపల్లి సైదులు మాట్లాడుతూ ఆపద సమయాల్లో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా లిమునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు,మాజీ జెడ్పిటిసి జాజుల అంజయ్య గౌడ్, మాజీ సర్పంచ్ నందిపాటి రమేష్, మాజీ సర్పంచ్ భీమనపల్లి శంకరయ్య, మాజీ ఉపసర్పంచ్ ఆకుల అనిల్, గ్రామ శాఖ అధ్యక్షులు మునుకుంట్ల పరమేష్, మాజీ వార్డు మెంబర్ బోయ సతీష్, భీమనపల్లి కిష్టయ్య,కోనేటి దర్శన్, పంతంగి పరమేష, బోయ లక్ష్మణ్, బోయ సురేష్, భీమనపల్లి వేణుగోపాల్, మలుగు వేణుతదితరులు పాల్గొన్నారు...

## ఎమ్మెల్సీ కోటిరెడ్డి మరియు నల్లమోతు భాస్కర్ రావు చేతుల మీదుగా సిఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



మిర్యాలగూడ ప్రతినిధి సెప్టెంబర్ 3 (నిజం చెపుతాం న్యూస్)

ఉమ్మడి నల్గొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎం.సి కోటిరెడ్డి మరియు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మిర్యాలగూడ నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సిఎం ఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా, మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డులోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మొత్తం 72 మంది లబ్ధిదారులకు రూ. 18,96,500 విలువైన చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, డిసిఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, మాజీ జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు చింతారెడ్డి శ్రీనివాస రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ చిట్టిబాబు నాయక్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ వీరకోటిరెడ్డి, మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పిటిసిలు, కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జ్లు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన బుడిగే పెంటయ్య గౌడ్



రాజాపేట, సెప్టెంబర్3 (నిజంచెపుతాం)

రాజపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన దాసరి ఉపేందర్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా మంగళవారం వారి కుటుంబ సభ్యులను రఘునాథపురం తాజా మాజీ ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి,రూ.5000ల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అద్యక్షులు బింగి రమేష్,బల్ల మురళీ,రచ్చ నర్సింలు,కటకం గణేష్, కటకం శివ,కటకం సత్యనారాయణ, చెన్న శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జ్వరం సర్వేని సమీక్షిస్తున్న స్థానిక ఎంపీడీవో,మండల వైద్యాధికారి డాక్టర్ తరుణ్



రిపోర్టర్ కృష్ణ,నాంపల్లి,సెప్టెంబర్3(నిజంచెపుతాం):నాంపల్లి మండల పరిధిలోని నేరెళ్ల పెల్లి,జాన్ తండాలో జ్వరం సర్వే నిర్వహిస్తున్న ఎంఎల్ హెచ్ పి,సంతోష్ తో కలిసి సమీక్షలో స్థానిక ఎంపీడీవో,మండల వైద్యాధికారి డాక్టర్ తరుణ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీడీవో స్వర్ణలత స్థానిక అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు.అదేవిధంగా మండల వైద్యాధికారి డాక్టర్ తరుణ్,భారీ వర్షాలు కురిస్తున్న నేపథ్యంలో విష జ్వరాలను ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఇందులో భాగంగా అధికార సిబ్బందితో శానిటేషన్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో స్వర్ణలత, మండల వైద్యాధికారి డాక్టర్ తరుణ్,ఎంపీ ఓ,ఎంఎల్ హెచ్ పిఎస్, సంతోష,కళ్యాణి,అంగన్వాడీ సిబ్బంది,ఎఎన్ఎం లక్ష్మి,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## మన్నెం విజయ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు



మిర్యాలగూడ ప్రతినిధి సెప్టెంబర్ 3 (నిజం చెపుతాం న్యూస్)

ఐదో వార్డు హౌసింగ్ బోర్డ్ లో మన్నెం విజయ మరణం పట్ల దుఃఖాన్ని వ్యక్తం చేస్తూ వారి కుటుంబాన్ని పరామర్శించడానికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా హాజరైన వారు శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, డి సి సి జిల్లా అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్.ఈ సందర్భంగా, కాంగ్రెస్ పార్టీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు, స్థానిక కౌన్సిలర్ ముదిరెడ్డి నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, 17వ వార్డు కౌన్సిలర్ రవి నాయక్ మరియు కాంగ్రెస్ యువజన నాయకులు నాగునాయక్ వంటి ఇతర నాయకులు కూడా పాల్గొన్నారు.వారు మన్నెం విజయ కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తూ, పార్టీ తరఫున పూర్తి సహకారాన్ని అందిస్తామని భరోసా ఇచ్చారు.

## గ్రామ ప్రముఖుని అకాల మరణం: డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ సానుభూతి వ్యక్తం



మిర్యాలగూడ ప్రతినిధి సెప్టెంబర్ 3 (నిజం చెపుతాం న్యూస్)

పేరుపంగ వెంకయ్య గారి అకాల మరణం అన్న వార్త గ్రామ ప్రజలను తీవ్ర విషాదంలో ముంచెత్తింది. గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని తీవ్రంగా అనుభవించారు. తమ పట్ల ఎప్పుడూ స్నేహపూర్వకంగా ఉండే వెంకయ్య గారి అకాల మరణం, గ్రామానికి ఒక తీరని లోటు.వారు మరణించిన విషయాన్ని తెలుసుకున్న వెంటనే, డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ గ్రామానికి విచ్చేశారు. వారి పార్థివ దేహానికి పూలమాలతో నివాళులర్పించి, సంతాపం వ్యక్తం చేశారు. పేదరికంలో ఉన్న వెంకయ్య కుటుంబానికి తమవంతు సహాయంగా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

కేతావత్ శంకర్ నాయక్ వారి సానుభూతిని వ్యక్తం చేస్తూ, వెంకయ్య కుటుంబ సభ్యులను ఓదార్చారు. గ్రామ ప్రజలు వారి సేవకు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామంలో కేతావత్ శంకర్ నాయక్ ఈ మానవత్వం, సేవా దృక్పథం అందరినీ ఆకట్టుకుంది.

## మామిడాల భరత్‌కు ఘన నివాళులు



మిర్యాలగూడ ప్రతినిధి సెప్టెంబర్ 3 (నిజం చెపుతాం న్యూస్)

మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో జరిగిన మామిడాల భరత్ పెద్దకర్మ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భరత్ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి, పూలమాలలు అర్పించారు. భరత్ స్మృతిని స్మరించుకుంటూ, ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రంగా రెడ్డి, గిరి, వేణు, భరత్ కుటుంబ సభ్యులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారు భరత్ జీవితానికి సంబంధించిన స్మృతులను పంచుకున్నారు మరియు ఆయన కుటుంబానికి సానుభూతిని వ్యక్తం చేశారు.

## తొమ్మిదో వార్డులో వర్షం రావడంతో నడవలేక ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు



మునుగోడు సెప్టెంబర్ 03 (నిజం చెబుతాను): మునుగోడు మండల కేంద్రంలోని 9 వ వార్డులో రోడ్డు మరియు గుంతలు ఉండి నడవలేకపోతున్న కాలనీ వాసులు మరియు వర్షం రావడంతో అడుగు తీసి అడుగు పెట్టే పరిస్థితిలో లేదు బంక మట్టి కావడంతో చాలా అధ్వానంగా ఉంది రోడ్డు అని ఈరోజు ఎంపీడీవో కి వినతి పత్రం అందజేసిన బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్, మండల దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య పాల్గొన్నారు...

## మన్నెం విజయలక్ష్మి పార్థివదేహానికి మాజీ ఎమ్మెల్యేల నివాళులు



మిర్యాలగూడ ప్రతినిధి సెప్టెంబర్ 3(నిజం చెపుతాం న్యూస్ ). మిర్యాలగూడ పట్టణంలోని ఈదులగూడకు చెందిన మన్నెం విజయలక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ ఈ రోజు కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు, మరో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి ఆమె స్వగృహానికి వెళ్లి పార్థివదేహానికి నివాళులు అర్పించారు.మాజీ ఎమ్మెల్యేలకు తోడు మాజీ ఏఎంసీ ఛైర్మన్ చిట్టిబాబు నాయక్, మన్నెం శ్రీనివాస రెడ్డి, చిర్ర మల్లయ్య యాదవ్, కృష్ణా రెడ్డి బండి, సుధాకర్ రెడ్డి, పందిరి శ్రీనివాస్, సైదా నాయక్, లింగా రెడ్డి తదితరులు కూడా విజయలక్ష్మి పార్థివదేహానికి సంతాపం ప్రకటించారు.ఈ సందర్భంలో కుటుంబానికి ధైర్యం చెప్పి, సంతాపం ప్రకటించిన నాయకులు వారి సేవలను గుర్తుచేసుకున్నారు.

## జననీ స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో వ్యాసరచన పోటీల నిర్వహణ




ఆలేరు సెప్టెంబర్ 3 (నిజం చెపుతాం)

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక శ్రీ రామకృష్ణ విద్యాలయం వేదికగా జనని స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీ పరీక్ష నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో ఆలేరు పట్టణానికి చెందిన ఏకశీల హై స్కూల్,జే.ఎం.జే. పాఠశాల, ఎస్.ఆర్.కే.వి,ఎవరెస్టు హై స్కూల్ మరియు జిల్లా ప్రజాపరిషత్ హై స్కూల్ నుండి 100 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొని తమ తమ ప్రతిభను కనపర్చడం జరిగింది.ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించిన ఎస్.ఆర్.కే.వి కరెస్పాండెంట్ బండిరాజుల శంకర్ మరియు మీడియా మిత్రులకు మరియు విద్యార్థుల తల్లిదండ్రులకు సంస్థ తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనని స్వచ్ఛంద సంస్థ కన్వీనర్,కుంతావత్ కమలాకర్,చైర్మన్ మైదం భాస్కర్,సంస్థ మెంబెర్,జూకంటి సంపత్ మరియు వివిధ స్కూల్స్ ఉపాధ్యాయులు దూడల వెంకటేష్,ఇక్కిరి సిద్దేశ్వర్,సందీప్,తరిగొప్పుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు వెంటనే రేషన్ కార్డులు జారీ చేయాలి



ఆలేరు సెప్టెంబర్ 3 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో మంగళ వారం నాడు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 8 నెలలు దాటుతున్న కానీ అర్హులైన పేదలకు రేషన్ కార్డు లేక ఇందిరమ్మ ఇండ్లు లేక ఇంటి స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉందని,ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువ మహిళలకు 2500 ఇస్తామని ఎన్నికల ముందు చెప్పడం జరిగింది కానీ ఇప్పటివరకు ప్రజలకు అనేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఏర్పడుతుందనీ ఇప్పటికైనా ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే సిపిఐ పార్టీ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని చేపడుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ఆలేరులో బీరప్ప గుడి దగ్గర ఆలేరు మండలంలో అనేక గ్రామాలలో ప్రభుత్వ భూములు అన్న క్యాంతం అయిపోతున్నాయి,అర్హులైన పేదలకు పంచాలని డిమాండ్ చచేశారు.ఈ కార్యక్రమంలో బొడ్డు ఆంజనేయులు,ఆంజనేయులు,పోతు ప్రవీణ్,పొన్నబోయిన రవి,గిరబోయిన సామి,చౌడబోయిన పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప దేవాలయంలో 16 రోజుల పండుగ



నేరేడుచర్ల, 3 (నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల పట్టణంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం అత్యంత వైభవంగా -సాంప్రదాయ, సిద్ధంగా భక్తి శ్రద్ధలతో 16 రోజుల పండుగను నిర్వహించారు. ఈసందర్భంగా వేద పండితులు ఇరువంటి వెంకటరమణ శాస్త్రీ -ఆధ్వర్యంలో ఆలయంలోని స్వామి వారి విగ్రహాలకు ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్ర మాలను నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. పూజా కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కొణతం కృష్ణారెడ్డి సంధ్యా దంపతులు కుమారుడు శివచరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు అయ్యప్ప స్వామి గురుస్వాములు చిన్న పల్లిశ్రీనివాస్ ఆలయ కమిటీ సభ్యులు దొంతి రెడ్డి వెంకటరమణారెడ్డి కర్ణాకర్ రెడ్డి కొనతం ఆదిరెడ్డి చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి లక్ష్మారెడ్డి ఒంటెద్దు ప్రభాకర్ రెడ్డి మన్యం దుర్గారావు యారవ సురేష్ యామిని వీరయ్య దేవులపల్లి శంకరాచారి కిషోర్ అయ్యప్ప స్వామిభక్తులు, యడవల్లి సత్యనారాయణ రెడ్డి కీత కనకయ్య సైదులు భోగాల వెంకట్ రెడ్డి మల్లేపల్లి సైదులు హరిబాబు అయ్యప్ప స్వామి భక్తులు మహిళలు పూజార్లు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు అండగా ప్రజ ప్రభుత్వం

టీపీసీసీ నాయకులు బట్టు జగన్ యాదవ్



రిపోర్టర్ కృష్ణ,నాంపల్లి,సెప్టెంబర్3,(నిజం చెపుతాం):భారీ వర్షాలతో ప్రజలు అవస్థలు పడుతుంటే ప్రతిపక్ష నాయకులు వరదలో కూడా బురదలో రాజకీయాలు చేస్తున్నారు.గడిచిన 10 ఏండ్లలో ముఖ్యమంత్రిగా పని చేసిన కేసీఆర్ వరదలు వచ్చినప్పుడు సమీక్షలు గానీ కొండగట్టు ప్రమాదంలో చనిపోయిన బాధితులను పరామర్శ గాని జరపని అసమర్థ పాలన బిఆర్ఎస్ ప్రభుత్వంది.నేటి ముఖ్యమంత్రి అనుక్షణం సమీక్షించి స్వయంగా నిన్న ఖమ్మం నేడు మహబూబాద్ జిల్లాలో పర్యటన చేసి అన్ని శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి తక్షణ చర్యలు చేపట్టారు.భారీ వర్షాలు,వరదల కారణంగా మరణించిన కుటుంబాలకు రూ.5 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియాను అందిస్తున్నారు.చనిపోయిన పశువులకు,పాడి గేదెలు ఒక్కో దానికి 50 వేల రూపయల ఆర్థిక సాయాన్ని,మరణించిన మేకలు,గొర్రెలకు ఒక్కోదానికి రూ,5 వేల సాయం చేయాలనీ ఆదేశించారు.వర్షాలు,వరదల కారణంగా పూర్తిగా దెబ్బతిన్న పంటలకు ఒక్కో ఎకరానికి రూ,10 వేల చొప్పున పంట నష్ట పరిహారం అందించేందుకు తక్షణ ఏర్పాట్లు చేయలని ఆదేశించారు.

## గణేష్ మండపాలు పెట్టే వారికి కొత్త రూల్స్ పాటించాలి



మునుగోడు సెప్టెంబర్ 03 (నిజం చెబుతాం): మునుగోడు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు గణేష్ మండపాలు పెట్టే వారికి మునుగోడు పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు వారి యొక్క రూల్స్ రెగ్యులేషన్ తెలియజేయునది ఏమనగా మండపాల వద్ద రాజకీయ ప్రసంగాలు చేయకూడదు, మద్యపానం, జూదం లాంటి చట్టరీత్యామైన పనులు చేయకూడదు. మండపం వద్ద ఏదైనా ప్రమాదం జరిగితే కావడానికి వీలుగా ఎప్పుడు కనీసం ముగ్గురు వాలంటీర్లు అందుబాటులో ఉండాలి. ఏదైనా సంఘటన జరిగితే వెంటనే పోలీసులకు తెలియజేయాలి. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి. పబ్లిక్ రోడ్లు, కాలిబాట ప్రాంతంలో మండపాలు ఏర్పాటు చేయవద్దు. భక్తుల రద్దీ, గాలి, వానలను తట్టుకునేలా నిర్మాణం ఉండాలి. రాత్రి పది తర్వాత లౌడ్ స్పీకర్లు వాడొద్దు. ఇరుగుపొరుగు వారికి, వృద్ధులు, విద్యార్థులు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలి. మండపాల దగ్గర ఎలాంటి అవాంతని ఏమైనా చర్యలు జరగకుండా ఉండాలి. మా పోలీసు వారికి ఎలాంటి ఇబ్బందికరమైన సంఘటన లేకుండా మాకు సహాయ సహకారాలు అందించినందుకు మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం...

## ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



మిర్యాలగూడ ప్రతినిధి సెప్టెంబర్ 3 (నిజం చెపుతాం న్యూస్)

మిర్యాలగూడ పట్టణం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం మిర్యాలగూడ నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి చేతుల మీదుగా జరిగింది.

21 వ వార్డు కి చెందిన దొండ బాలకృష్ణ మరియు తోనకనూరి ఉదయ్ కుమార్ కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేయబడ్డాయి. ఈ కార్యక్రమంలో 7 వ వార్డ్ కౌన్సిలర్ కొమ్మన నాగలక్ష్మి, 20 వ వార్డ్ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, 21 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ లిపాతూరి ప్రసాద్ పాతూరి శరత్ పాల్గొన్నారు.

## పంట రుణమాఫీ అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది

**సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్**



చౌటుప్పల్,సెప్టెంబర్ 3(నిజంచెపుతాం):

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో కందాల రంగారెడ్డి స్మారక భవనంలో మంగళవారం సిపిఎం మండల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ


ఎన్నికల ముందు ఏకకాలంలో రుణమాఫీ హామీని నిలబెట్టుకోవడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు.గ్రామాలలో సర్వేల పేరుతో ప్రభుత్వ యంత్రాంగం కాలయాపన చేస్తున్నారని అన్నారు. గ్రామాలలో రైతులందరూ ఆందోళన గురవుతున్నారని, త్రిబుల్ ఆర్ బాధితులకు మార్కెట్ విలువ ప్రకారం బాధితులకు న్యాయం చేయాలని అన్నారు.సెప్టెంబర్ మాసంలో గ్రామ,మండల,జిల్లా నిర్మాణ మహాసభలకు పిలుపునిచ్చామని పార్టీ నిర్మాణం జరిగితే ప్రజా ఉద్యమాలకు వుతమిస్తాయని అన్నారు.పార్టీ మహాసభల పేరుతో ప్రజల్లోకి చొచ్చుకెళ్లే ప్రయత్నం చేయాలని,బలమైన ఉద్యమాలు నిర్వహించేందుకు మహాసభలు ఉపయోగపడతాయని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు,పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి,గడ్డం వెంకటేశం,పార్టీ కార్యవర్గ సభ్యులు రాగిరు కిష్టయ్య,తడక మోహన్,చీరిక సంజీవరెడ్డి,పల్లె మధుకృష్ణ,కొండే శ్రీశైలం,చింతల సుదర్శన్,బోయ యాదయ్య,పొట్ట శ్రీను,బోదాసు వెంకటేశం,అంతటి అశోక్,జక్కిడి రమణారెడ్డి,ఎల్లమొని సంజీవ,కాశం వెంకటేశం,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి రేసులో జక్కిడి చంద్రారెడ్డి



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 3, (నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేసులో జక్కిడి చంద్రారెడ్డి.గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవలు సేవలందిస్తూ,పార్టీ ఆదేశాల మేరకు పనిచేస్తూ,మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తలను,పార్టీ బలోపేతానికి తన వంతు శక్తిని ఉపయోగిస్తూ పార్టీ ముందుకు బలోపేతం చేస్తున్నటువంటి వ్యక్తి చంద్రారెడ్డి.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్త,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అనాధ ఆశ్రమానికి నిత్యావసర సరుకుల పంపిణీ



సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 3 నిజం చెపుతాం న్యూస్

వాపి క్లబ్ ఇంటర్ నేషనల్ ఆదేశాను సారం వాసవి క్లబ్ వారోత్సవాల్లో భాగంగా 3 వ రోజు సూర్యాపేట వాసవి క్లబ్ అద్యక్షులు చల్లా లక్ష్మయ్య ఆధ్వర్యంలో మంగళ వారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాసవి క్లబ్ కార్యాలయం వద్ద ఆలేటి ఆటం అనాధ ఆశ్రమము లో నివాసం ఉంటున్న నిరాశ్రాయుల నిమిత్తం నిత్యావసర సరుకులు బియ్యం,పప్పు,నూనె లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వాసవి క్లబ్ గవర్నర్ రాచర్ల కమలాకర్ మాట్లాడుతూ .వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కే.సి.గుప్తా జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం పుట్టిన రోజు నుండి వారం రోజుల పాటు సేవాకార్యక్రమాలు .నిరహిస్తున్నట్లు తెలిపారు.అందులో భాగంగా అనాధ లనిమిత్తం నిత్యావసర సరుకుల పంపిణీ చేసినట్లు తెలిపారు.వాసవి క్లబ్ స్థాపించప్పటి నుండి దేశ,విదేశాల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కోశాధికారి పాలవరపు శ్రీశైలం కార్యదర్శి సోమ ఉపేందర్ వాసవి క్లబ్ ఇంటర్ నేషనల్ సెక్రటరీ వేణుమాధవ్ ట్రెజరర్ కలకోట లక్ష్మయ్య జాయింట్ సెక్రటరీ బిక్కు మల్ల కృష్ణ జెడ్ సి బెలిధె శ్రీనివాసులు ఆర్.సి. జూలకంటి నాగరాజు ,ఐపిసిఐసిఆర్సిలు వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# కర్ర కావలికి జోల కట్టి ప్రాణాలు కాపాడిన.. గ్రామస్తులు...



దళిత ప్రజల కష్టాలు తీర్చేది ఎవరో...

కేశవపురం బంధముకు నిధులు కేటాయించాలని, గ్రామస్తులు ఆవేదన

తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 3 నిజం చెపుతాం

స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న ప్రజలు పూర్తిస్థాయిలో రవాణా సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్న వైనం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం కేశవపురం గ్రామంలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే... తుంగతుర్తి మండలం కేశవపురం గ్రామానికి చెందిన పడిసెల కుటుంబరావు మంగళవారం ఉదయం కుటుంబరావుకు తేలు కుట్టింది, చికిత్స నిమిత్తం అతన్ని దవాఖానాకు తీసుకు వెళ్లేందుకు ఇటీవల రెండు రోజుల కురిసిన భారీ వర్షంతో కేశవ పురం బంధం ఉప్పొంగి ప్రవహిస్తుండంతో రవాణా పూర్తిస్థాయిలో స్తంభించిపోయింది దీనితో అతని బయటకు తీసుకువెళ్లడానికి ప్రయత్నంలో కర్ర కావడి కి జోల కట్టి అతన్ని కూర్చోబెట్టుకొని ప్రవహిస్తున్న నీటి గుండా గ్రామస్తులు దాటివేసి అతన్ని ప్రాణాలను కాపాడారు. గడిచిన 30 సంవత్సరాల నుంచి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నప్పటికీ గెలిచిన ప్రజాప్రతినిధులు ఎన్నికల అప్పుడు వస్తున్నారు, పోతున్నారు తప్ప మాకు చేసింది ఏమీ లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేశవపురం మొత్తం దళిత కుటుంబాలే, దళితులకు న్యాయం చేయాలని, తక్షణమే స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు, జిల్లా కలెక్టర్ పూర్తిస్థాయిలో స్పందించి, బ్రిద్య నిర్మాణానికి తక్షణమే నిధులు మంజూరు చేసి యుద్ధ ప్రాతిపదికపై పనులు చేయించి దళిత కుటుంబాలకు భరోసా కల్పించాలని కోరుతున్నారు.

## వరదల వల్ల నష్టపోయిన బాధిత కుటుంబాలను పరామర్శించిన కోదాడ ఎమ్మెల్యే...



అనంతగిరి, సెప్టెంబర్ 03(నిజం చెపుతాం న్యూస్)

సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం కిష్టాపురం గ్రామంలో గత రెండు రోజుల నుండీ కురిసిన భారీ వర్షాలకు గానూ పాలేరు వాగు నుండి భారీగా వరధ రావటంతో కిష్టాపురం లో ఎస్సీ కాలని, బీసీ కాలనిలో సుమారు 150 ఇల్లులు మునగటంతో గ్రామ ప్రజలు భయానికి కట్టు బట్టలతో ఊరి చివరికు వెళ్ళడం జరిగింది,విషయం తెలుసుకున్న స్థానిక కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి గ్రామంలో పర్యటించి వరదల వల్ల నష్టపోయిన బాధిత కుటుంబాలను పరామర్శించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ బాధిత కుటుంబాల వారికి ప్రభుతం తరపున నష్టపరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.



బి ఆర్ ఎస్ పార్టీ మంగళ తండా గ్రామ శాఖ అధ్యక్షుడు ధరావత్ వీరు నాయక్–

కోదాడ, సెప్టెంబర్ 03 (నిజం చెపుతాం)

కోదాడ మండలం పరిధిలోగల మంగలి తండా గ్రామ రైతుల పంట పొలాలు భారీగా కురిసిన వర్ష ప్రభావానికి పాలేరు వాగు వరద ప్రవాహానికి మంగలి తండా గ్రామ రైతుల పంట పొలాలు నేల తో సహా కొట్టుకుపోయి ఇసుక పంట పొలాలుగా మారాయి.రైతుల మోటర్లు కూడా వరద ప్రవాహంలో కొట్టుకొని పోయాయి.గ్రామ రైతుల సుమారుగా100 ఎకరాల ఆస్తి నష్టం జరిగిందని.బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ధరావత్ వీరు నాయక్ తెలిపారు. ప్రభుత్వం రైతులను నష్టపరిహారం కల్పించి ఆదుకోవాలని కోరారు.

## ప్రాథమిక పాఠశాల ఉపధ్యాయులు సమావేశం.



మండల విద్యాధికారి శత్రు నాయక్.

నేరేడుచర్ల 3(నిజాం చెపుతాం న్యూస్):

ప్రాథమిక పాఠశాలల సముదాయ సమావేశాలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఎల్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు ఎంఈవో పానుగోతు శత్రు నాయక్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల మెరుగుదలకు కాంప్లెక్స్ సమావేశాలు దోహదపడతాయని విద్యార్థులకు సరళ రీతిలో బోధించుటకు తమ నైపుణ్యాలు మెరుగుపరుచుకొనుటకు ఇట్టి సమావేశాలను ఉపాధ్యాయని ఉపాధ్యా యులు సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఎం ఎన్ ఓ, పి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 19న 3, 6,9 తరగతుల విద్యార్థులకు నిర్వహించు ఎన్ ఎ ఎస్ (నేషనల్ అచీవ్మెంట్ సర్వే) పరీక్షల కోసం విద్యార్థులను సంసిద్ధులను చేయాలని కోరారు ఎఫ్ ఎల్ ఎన్ మరియు ఎన్ఏఎస్ లపై ఇట్టి సమావేశాల్లో ఆర్పీలు ఆర్ శ్రీనయ్య, పి శ్రీధర్ ఎడవల్లి సత్యనారాయణ రెడ్డి శిక్షణ అందించారు సీఆర్పీలు కె శ్రీనివాస్ రెడ్డి ఎం పద్మ వై ప్రవీణ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఖమ్మం లో బిఆర్ఎస్ మాజీ మంత్రులపై దాడిని ఖండిస్తున్నాం..



బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య

తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 3 నిజం చెపుతాం

గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మున్నేరు వాగు ఉప్పొంగి ఖమ్మం లో జనజీవనం అస్త వ్యస్తం అయినటువంటి పరిస్థితి లో భాధితులను పరామర్శించి మనో ధైర్యం కల్పించడానికి ప్రధాన ప్రతిపక్ష నాయకులైన మాజీ మంత్రివర్యులు.. ప్రస్తుత శాసనసభ్యులు టీం గా ఖమ్మం వెళుతుంటే కాంగ్రెస్ పార్టీ కి చెందిన కొందరు దుండగులు రాళ్ళ దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. రాళ్ళ దాడికి పాల్పడిన కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు చట్టపరంగా కఠినంగా చర్యలు తీసుకోవాలని అన్నారు .మాజీ మంత్రుల వెంట ఎంతోమంది బిఆర్ఎస్ పార్టీ మాజీ శాసనసభ్యులు.. మాజీ ఎంపీ లు.. ఎంతో మంది నాయకులు పరామర్షలో పాల్గొన్నారని. విశాద కర సంఘటన జరిగి ప్రజలు అల్లాడుతుంటే పరామర్శ కు వెళ్లిన ప్రధాన ప్రతిపక్ష నాయకుల మీద రాళ్ళదాడి చేయడం కాంగ్రెస్ కార్యకర్తలకు సబబెన.. గత పది సంహోత్సరాల కాలంలో ఎప్పుడైనా ఇలాంటి పని బిఆర్ఎస్ కార్యకర్తలు చేశారా.. కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుచేటని అన్నారు దాడి లో పాల్గొన్న వారిని పోలీసులు కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# రెండు లక్షల రైతు రుణమాఫీ కోసం రైతు కుటుంబ సభ్యుల నిర్ధారణ.



మండల వ్యవసాయ అధికారి జావిద్ ఆధ్వర్యంలో

నేరేడుచర్ల 3(నిజం చెపుతాం న్యూస్):

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినరెండు లక్షల రైతు రుణమాఫీ కాని రైతులకోసం రైతుల కుటుంబ సర్వే నిర్ధారణ చేస్తున్న మండల వ్యవసాయ అధికారి జావిద్ నేరేడుచర్ల మండలంలో రెండు లక్షల లోపు రుణమాఫీ కానీ రైతులకు కుటుంబా ఆధారంగా సర్వే చేసి రైతుల కుటుంబ వివరాలు సేకరించి నమోదు చేస్తున్న మండల వ్యవసాయ అధికారి రైతులు భారీగా వచ్చి తన వ్యవసాయ రుణమాఫీ కాలేదని బ్యాంక్ స్టేట్మెంట్ తీసుకొని రైతుల దరఖాస్తు భారీగా చేసుకుంటున్నారు రైతు కుటుంబ సర్వే కోసం భారీ స్పందన రైతు కుటుంబాలు మండల వ్యవసాయ అధికారి కార్యాలయమునకుతరలివస్తున్నారు మాకు రుణమాఫీ కాలేదని కొంతమంది రైతులు మండల వ్యవసాయ అధికారి జావిద్ కి దరఖాస్తు ఇస్తున్నారు వ్యవసాయ రైతు కుటుంబాల డేటాని మండల వ్యవసాయ అధికారి జావిద్ కంప్యూటర్లో కుటుంబ సర్వే డేటా తీసుకొని రైతులతో ఫోటో ద్వారా కంప్యూటర్లో డేటా నమోదుచేస్తున్నారు

ఈ కార్యక్రమంలోవ్యవసాయ విస్తీర్ణ అధికారులు నాగరాజు అన్వేష్ నిర్మల స్నేహలత నేరేడుచర్లప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సిబ్బంది వెంకట్ రెడ్డి రైతు కుటుంబాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ రావు కారుపైరాళ్ల దాడి



కాంగ్రెస్ పార్టీ దిగజారుడు తరానికి నిదర్శనం.

బిఆర్ఎస్ పార్టీ హుజూర్నగర్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్.

నేరేడుచర్ల 3(నిజం చెపుతాం న్యూస్):

వరద బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన బీఆర్ఎస్ నాయకత్వంపై రాళ్ల దాడి చేయటం కాంగ్రెస్ పార్టీ దిగజారుడుతనానికి నిదర్శనమని బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ కుమార్ తీవ్రంగా ఖండించారు. సోమవారం నాడు ఆయన నేరేడు చర్ల లో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో గత మూడు రోజులుగా కురిసిన వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తమై అల్లాడుతుంటే ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు చోద్యం చూశారే తప్ప కనీసం పరిశీలనకు పోలేకపోయారని, ప్రతి జిల్లాకు ఒక ముఖ్య మంత్రి ఉన్నారని ప్రత్యేకించి ఖమ్మం జిల్లాకుముగ్గురు ముఖ్యమంత్రులు ఉన్నారని, అయినా ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని ఆయన విమర్శించారు. వరదల్లో నష్టపోయిన వారిని ఆదుకోలేనిసహాయం చేయని స్థితిలో ప్రతిపక్ష నాయకులపై దాడులు చేయడం కాంగ్రెస్ వారి వెకిలి తనానికి నిదర్శనం అని, బిఆర్ఎస్ నాయకులపై దాడి చేస్తే ప్రజలకు ఏమైనా న్యాయం జరుగుతుందా. అనిప్రజలకు న్యాయం చేయడం చేతకాని వాళ్లు మాత్రమే ఇలాంటి భౌతిక దాడులకు దిగుతారని ఎన్నికల సందర్భంగా ఎన్నో బూటకపువాగ్దానాలు చేసి ప్రజలకు ఎప్పుడు ఎలాంటి అవసరం వచ్చినా తలలో నాలుకలా ఉంటామని అన్ని విధాల ఆదుకుంటామని వాగ్దానాలు చేసి ఓట్లు వేయించుకొని తమ నాయకుల పుట్టినరోజులకు హెలికాప్టర్లో వెళ్లిన వారికి ఇవాళ ప్రజలు నానా అవస్థలు పడుతుంటే హెలికాప్టర్ దొరకడం లేదా అని ప్రశ్నించారు భౌతిక దాడులకు బిఆర్ఎస్ పార్టీ బెదర బోదని... చావుకు సిద్ధపడి మా నాయకుడు ఉద్యమించాడని ఆ నాయకుడు నాయకత్వంలో ప్రజలకు నిరంతరం అండగా ఉంటామని, కాంగ్రెస్ పార్టీ మాయ మాటలకు లొంగి 1.75% ప్రజలు చేసిన చిన్న పొరపాటు వల్ల ప్రజలు ఈరోజు తలలు పట్టుకుని కూర్చున్నారని భవిష్యత్తు బిఆర్ ఎస్ పార్టీదేదని ఆయన ధీమా వ్యక్తం చేశారు..

## వైభవంగా అయ్యప్ప దేవాలయంలో 16 రోజుల పండుగ



నేరేడుచర్ల, సెప్టెంబర్ 3 నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల పట్టణంలో నూతనంగా నిర్మించిన స్వామి అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం అత్యంత వైభవంగా –సాంప్రదాయ, సిద్ధంగా భక్తి శ్రద్ధలతో 16 రోజుల పండుగను నిర్వహించారు. ఈసందర్భంగా వేద పండితులు ఇటువంటి వెంకటరమణ శాస్త్రీ –ఆధ్వర్యంలో ఆలయంలోని స్వామి వారి విగ్రహాలకు ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్ర మాలను నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో ద్వంసమైన నేరేడుచర్ల నుంచి గంటవారిగూడెం వెళ్లే రవాదారి భారీ వర్షంతో దెబ్బతిన్న గంటవారిగూడెం



గూనలు తీసి కల్వర్టు నిర్మించాలని కోరుతున్న ప్రజలు

నేరేడుచర్ల, సెప్టెంబర్ 3 నిజం చెపుతాం న్యూస్: గత రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి మండలంలోని గంటవారిగూడెం నుండి నేరేడుచర్లకు వచ్చే రహాదా రి పూర్తిగా ద్వంసమైంది. కాల్వపై సిమ్మెంట్ గూనలు వేసి మట్టిపోస్ని వేయడంతో వర్షం వచ్చిన సమయంలో చెత్త చెదరారం మొత్తం ఆగూనల్లో ఇరుక్కపోతుంది. దీంతో చుట్టూత ఉన్న పంట పొలాల్లోని నీటితో పాటు ఎన్ఎస్పీ కాలువ నీరు భారీగా రోడ్డుపై నుంచి ప్రవహించడంతో రహదారి మొత్తం దెబ్బతింటుంది. ప్రతీ వర్షాకాలంలో ఈ రహదారి దెబ్బతినడంతో గంటవారిగూడెం, తెలగరామయ్య గూడెం గ్రామాల ప్రజలు నేరేడుచర్లకు రావడానికి నానా ఇబ్బందులు పడడం రిపాటిగా మారింది. ఈ గ్రామాల ప్రజలు నిత్యం వివిధ పనుల నిమిత్తం నేరేడుచర్లకు రావడానికి చాలా –ఈ మార్గం చాలా దగ్గర అవుతుంది. కాని రోడ్డు డ్యామేజీ కావడం వల్ల పెంచికల్ దిన్న నుంచి లేదా చిల్లేపల్లి నుంచి తిరిగిరావాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అధికారులు స్పంధించి వెంటనే రోడ్డు మరమ్మత్తు లు చేపట్టడంతో పాటు సిమ్మెంట్ గూనల స్థానంలో కల్వర్టు నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## నేరేడుచర్ల వ్యవసాయ కార్యాలయంలో కొనసాగుతున్న దరఖాస్తుల స్వీకరణ కార్యాక్రమాన్ని పరిశీలిస్తున్న ఏడీఏ రవి రుణ మాఫీ కానీవారు త్వరితగతిన దరఖాస్తు చేసుకోవాలి.

– హుజూర్ నగర్ ఏ.డీ.ఏ రవి

నేరేడుచర్ల, సెప్టెంబర్ 3 నిజం చెపుతాం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం లు చేస్తున్న రైతు రుణమాఫీ కానీ రైతులు త్వరితగతిన కుటుంబ నిర్ధారణ కోసం దరఖాస్తుల్చుసు కోవాలని హుజూర్నగర్ వ్యవసాయ సహాయ సంచాలకులు రవి కోరారు. మంగళవారం నేరేడుచర్ల వ్యవసాయ కారాలయ ంలో కొనసా గుతున్న కటుంబ నిర్ధారణ నమోదు ప్రక్రియ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో కుటుంబ నిర్ధారణ చేసుకోవాల్సిన 9061 మంది 4500 మంది రైతులు కుటుంబ నిర్ధారణ చేసుకున్నట్లు తెలిపారు. మిగిలిన రైతులు కూడా ఒకటి, రెండు రోజుల్లో గ్రా మాలకు వచ్చిన వ్యవసాయ వ్నిల వద్ద లేదా మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో కానీ ద రఖాస్తులు ఇచ్చి నమోదు చేసుకోవాలన్నారు. మీ నుంచి సేకరించిన వివరాలను యాప్ లో అఫ్ లోడ్ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం అరకొర వసతులతో ఉండి వర్షానికి కురుస్తు న్న కార్యాలయం గురించి వ్యవసాయ అధికారి జావిద్ ఆయన దృష్టికి తీసుకరాగా పరిశీలించి ఉన్ నతాధికారులకు తెలియజేస్తానని అన్నారు. భారీ వర్షం కారణంగా మండలంలో ఎంత పంట నష్టం వాటి ల్లింది అనే వివరాలను ఏఓని అడిగి తెలుసుకున్నారు. ఏఈవోలు నాగరాజు, అన్వేష్, నిర్మల. స్నేహ తదితరులు ఉన్నారు.

## రెండు లక్షల రైతు రుణమాఫీ కోసం రైతు కుటుంబ సభ్యుల నిర్ధారణ ఏవో అనిల్ కుమార్



పెన్ పహాడ్ సెప్టెంబర్ 3(నిజం చెపుతాం న్యూస్):

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినరెండు లక్షల రైతు రుణమాఫీ కాని రైతులకోసం రైతుల కుటుంబ సర్వే నిర్ధారణ చేస్తున్న మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ పెన్ పహాడ్ మండలంలో రెండు లక్షల లోపు రుణమాఫీ కానీ రైతులకు కుటుంబా ఆధారంగా సర్వే చేసి రైతుల కుటుంబ వివరాలు సేకరించి నమోదు చేస్తున్న మండల వ్యవసాయ అధికారి రైతులు భారీగా వచ్చి తన వ్యవసాయ రుణమాఫీ కాలేదని బ్యాంక్ స్టేట్మెంట్ తీసుకొని రైతుల దరఖాస్తు భారీగా చేసుకుంటున్నారు రైతు కుటుంబ సర్వే కోసం భారీ స్పందన రైతు కుటుంబాలు మండల వ్యవసాయ అధికారి కార్యాలయమునకుతరలివస్తున్నారు మాకు రుణమాఫీ కాలేదని కొంతమంది రైతులు మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ కి దరఖాస్తు ఇస్తున్నారు వ్యవసాయ రైతు కుటుంబాల డేటాని మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ కంప్యూటర్లో కుటుంబ సర్వే డేటా తీసుకొని రైతులతో ఫోటో ద్వారా కంప్యూటర్లో డేటా నమోదుచేస్తున్నారు ఈ కార్యక్రమంలో భాగంగా చిదేళ్ల రైతు వేదికలో ఏ ఈ ఓ సోమవారం మంగళవారం రెండు రోజులలో చిదేళ్ల రెవెన్యూ పరిధిలో 70 మంది రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ ఆన్లైన్ చేయడం జరిగిందని రాకేష్ తెలిపినారు మండల వ్యాప్తంగా పలు రైతు వేదికలలో రైతుల దరఖాస్తులు స్వీకరిస్తూ పలు గ్రామాలలో రైతుల దరఖాస్తులను ఆన్లైన్ చేస్తున్నామని ధూపహాడ్ రైతు వేదిక ఏ ఈ ఓ కారింగుల గోపి తెలిపినారు...

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## ఆశ వర్కర్ విత్తనాలు పెంచాలని ...



నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా (సెప్టెంబర్ 3 )

జికెవిది మండలం పెదవలస పిఎచ్ లో స్థానిక డాక్టర్ కు ఆశా వర్కర్ వేతనాలు పెంచాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది . పెంపుకై . ఆశ వర్కర్ వేతనాలు పెంచాలని 2024 ఫిబ్రవరి 9న ప్రభుత్వం ఏపీ ఆశ వర్కర్స్ సిఐటియు రాష్ట్రపతి నీది వర్గంతో జరిపిన సరస్సుల్లో కుదిరిన ఒప్పందల జీవో లో మరియు సర్కులర్ ని వెంటనే విడుదల చేయాలని స్థానిక సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ..ఈసమవేశంలో సిఐటియు జిల్లాసహాయకార్యదర్శి. గడుతూరి సత్యనారాయణ మాట్లాతూ.అశావర్కర్సవేతనాలు పెంచాలని కొరుతున్నాము. అశా వర్కర్లు సమస్యలపై కుటుంబ సంక్షేమ శాఖ అధికారులు యూనియన్ రాష్ట్ర ప్రతినిధి వర్గంతో సరస్సుల్లో కుదిరిన ఒప్పందల జీవోలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్ పెద వలస పిహెచ్ యూనియన్ అధ్యక్షులు సాగని కృష్ణకుమారి కార్యదర్శి రమాదేవి అరుణ జ్యోతి ప్రభ గంగాభవాని సుందరమ్మ తదితరులు పాల్గొన్నారు

## చేయి చేయి కలిపి కల్వర్టు నిర్మించుకున్న"మాదిమల్లు గ్రామ యువత"



నిజం న్యూస్ సీలేరు/జీ.కే వీధి అల్లూరి జిల్లా (సెప్టెంబర్ 3 ) గూడెం కొత్త వీధి మండలంలోని గుమ్మిరేవుల పంచాయతీ పరిధిలోని మాదిమల్లు గ్రామంలో రెండు రోజుల క్రితం తుపాను కారణంగా భారీ వరదలు రావడంతో కల్వర్టు కొట్టుకుపోయిందనీ,దీనిని గమనించి అధికారులు స్పందించి అధికారులు పునర్నిర్మిస్తారేమోనని ఎదురుచూసిన మాదిమల్ల గ్రామ యువతకు నిరాశ కలగడంతో,నేటికీ స్పందించక పోవడంతో చేయి చేయి కలిపి కల్వర్టుని మరమ్మత్తులు చేసుకున్నారు.చిన్నపాటి కల్వర్టు పై ఉన్న కంకరరాయు ఎత్తుకుపోవడం వలన వాహనాలకు,మనుషులకు తిరగడానికి తీవ్ర ఇబ్బందికరంగా ఉండడంతో ఆ గ్రామానికి సంబంధించిన యువకులు చేయి చేయి కలిపి శ్రమదానంతో రోడ్ కల్వర్టు మరమ్మతులు చేసుకోన్నారు.ఆ యువతకు పలువురు అభినందించారు.

## మండలంలో పంట పొలాలను పరిశీలించిన శాస్త్రవేత్తల బృందం



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి )3-సెప్టెంబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు మండలంలో నీ వెల్లలూరు, గోళ్లమూడిపాడు గ్రామాలలోని పంట పొలాలను మంగళవారం గుంటూరు డాట్ సెంటర్ శాస్త్రవేత్తలు డాక్టర్ నగేష్, డాక్టర్ ప్రతిభ, డాక్టర్ కిషోర్ బృందం పరిశీలించారు. పొలాలలోని నీటిని వెంటనే బయటికి పంపి ఎకరాకు బూస్టర్ డోస్ గా 30 కిలోల యూరియా 15 కిలోల మ్యూరేట్అఫ్ పొటాషియం చల్లి పంటలను రక్షించుకోవాలనీ రైతులకు పలు సూచనలు ఇచ్చారు. ఏడిఏ రామకోటేశ్వరి ఏవో దేగల వెంకట్రామయ్య పాల్గొన్నారు.

## కబ్జాకు గురవుతున్న స్మశాన వాటికను కాపాడండి



ఆదోని సెప్టెంబర్03 (నిజం చెబుతాం) పట్టణంలో హిందూ స్మశాన వాటికలో అంతర్భాగమైన వీరశైవ రుద్రభూమి ప్రహరీ గోడ చుట్టూ ఆక్రమణలకు గురి అవుతుందని కొందరు వీరశైవులు ఆరోపిస్తున్నారు అదేవిధంగా రుద్రభూమి యందు కైకర్యాలకు వెళ్ళినప్పుడు అక్కడ చుట్టుపక్కల నివాసం ఉంటున్నవాళ్ళు కొంతమంది రెచ్చగొట్టే విధంగా మహిళలు ప్రవర్తిస్తున్నారని ఆవేదన చెందుతున్నా రు వీరశైవులు నియమించినటువంటి బస్సు డ్రైవరును మట్టి గుంతతవ్వే సిబ్బందిని భయాం దోళనలకు గురిచేసే విదంగా మాట్లాడుతున్నా రని తెలిపారు

## వైభవంగా అయ్యప్ప దేవాలయంలో 16 రోజుల పండుగ



నేరేడుచర్ల, 3 (నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల పట్టణంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం అత్యంత వైభవంగా -సాంప్రదాయ, సిద్ధంగా భక్తి శ్రద్ధలతో 16 రోజుల పండుగను నిర్వహించారు. ఈసందర్భంగా వేద పండితులు ఇరువంటి వెంకటరమణ శాస్త్రీ -ఆధ్వర్యంలో ఆలయంలోని స్వామి వారి విగ్రహాలకు ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్ర మాలను నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. పూజా కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కొణతం కృష్ణారెడ్డి సంధ్యా దంపతులు కుమారుడు శివచరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు అయ్యప్ప స్వామి గురుస్వాములు చిన్న పల్లిశ్రీనివాస్ ఆలయ కమిటీ సభ్యులు దొంతి రెడ్డి వెంకటరమణారెడ్డి కర్ణాకర్ రెడ్డి కొనతం ఆదిరెడ్డి చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి లక్ష్మారెడ్డి ఒంటెద్దు ప్రభాకర్ రెడ్డి మన్యం దుర్గారావు యారవ సురేష్ యామిని వీరయ్య దేవులపల్లి శంకరాచారి కిషోర్ అయ్యప్ప స్వామిభక్తులు, యడవల్లి సత్యనారాయణ రెడ్డి కీత కనకయ్య సైదులు భోగాల వెంకట్ రెడ్డి మల్లేపల్లి సైదులు హరిబాబు అయ్యప్ప స్వామి భక్తులు మహిళలు పూజార్లు తదితరులు పాల్గొన్నారు.

## కాలువ మరమ్మతులు చేపట్టేందుకు కృషి చేస్తా



కోదాడ, సెప్టెంబర్ 03(నిజం చెపుతాం)

కోదాడ శ్రీమన్నారాయణ కాలనీ 21వ వార్డు బీసీ హాస్టల్ పరిధిలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి సుమారు 150 ఇండ్లు నీట మునిగాయని విలువైన వాహనాలు ఇండ్ల సామాన్లు దెబ్బతిన్నాయని వార్డు ప్రజలు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి కి వివరించారు .లోతట్టు ప్రాంతం అగుటవలన నడుము లోతు వరద నీటితో వార్డు ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆక్రమణకు గురైన పంట కాలువను సర్వే చేయించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఎమ్మెల్యేకు వార్డు కౌన్సిలర్ కట్టెబోయిన జ్యోతి శ్రీనివాస్ యాదవ్ వార్డు ప్రజలు వివరించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాల్వ మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ ,మున్సిపల్ కమిషనర్ రమాదేవి , వంగవీటి రామారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ నంబూరి సూర్యం ,వార్డు కౌన్సిలర్ కట్టబోయిన జ్యోతి శ్రీనివాస్ యాదవ్ , శ్రీమన్నారాయణ కాలనీ వార్డ్ ఇంచార్జ్ చామర్తి బ్రహ్మం, తెప్పని శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నాయకులు షేక్ మునీర్, ఆకవరపు రమేష్ ,తోగరు రమేష్, కొల్లు లక్ష్మీనారాయణ, కోటిరెడ్డి, బత్తిని శ్రీనివాస్, రమాదేవి, నాగమణి రమేష్ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై వెలగని కరెంటు... దీపాలు.



రాత్రి వేళలో వాహనదారులకు ఇబ్బందిగా మారిన వైనం... పట్టించుకోని అధికారులు.

తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్3 నిజం చెపుతాం

తుంగతుర్తి మండలంలోని జాతీయ రహదారి 365 పై తుంగతుర్తి ఊరి చివర వెలుగుపల్లి రోడ్డు, ఊరు బయట స్టేడియం సమీపంలో ఏర్పాటు చేసిన పెద్ద విద్యుత్ స్తంభాల వీధి దీపాలు రాత్రి వేళల్లో వెలగకపోవడంతో ప్రయాణికులకు ఇబ్బందిగా మారి యాక్సిడెంట్ చోటుచేసుకుని ఇబ్బందులకు గురవుతున్నారు. తక్షణమే ఎన్ హెచ్ 365 అధికారులు, సంబంధిత అధికారులు చొరవ చూసి, రహదారులపై వెలుగని దీపాలకు మరమ్మతులు చేయాలని వాహనదారులు, గ్రామస్తులు కోరుతున్నారు

## కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



పెన్ పహాడ్ సెప్టెంబర్ 03(నిజం చెపుతాం)

మండల పరిధిలోని వివిధ గ్రామాలలో కౌలు రైతుల కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కౌలు రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చి దాని ఇచ్చిందని అట్టి హామీని అమలు చేయాలని మండలంలోని వివిధ గ్రామాల కౌలు రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు వ్యవసాయ పనులు నాట్లు ముమ్మరంగా జరుగుతున్న తరుణంలో కౌలు రైతులకు పెట్టుబడి సహాయం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కౌలు రైతులు ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి కాలువలకు గండిపడి పంట పొలాలు పూర్తిగా దెబ్బతిన్నాయని పూర్తిగా పంట కొట్టుకుపోయి ,పూర్తిగా దెబ్బతిన్న పంట పొలాల కౌలు రైతులను కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదుకోవాలి లేనిపక్షంలో కౌలు రైతు పూర్తిగా దెబ్బతినే అవకాశం ఉందని కౌలు రైతులు తమ గోడును వినిపించారు.

## బిఆర్ఎస్ కార్యాలయంలో మాజీమంత్రి హరీష్ రావు



సూర్యాపేట్ ప్రతినిధి సెప్టెంబర్ 3 నిజం చెపుతాం న్యూస్

ఖమ్మం జిల్లాలో పర్యటన

మూడు నాలుగు రోజుల గా రాష్ట వ్యాప్తంగా జనజీవనం స్తంభించింది.

ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం.ప్రభుత్వం వై పల్యం వల్లే ఇంత నష్టం జరిగింది.వరద బాధితులకు సహాయం చేసేందుకు మేము వచ్చాము.ప్రభుత్వం వైపల్యం పై స్పందించి ఇక్కడకు వచ్చాము.9మందినీ కాపాడలేక పోయారు.పాలన పై పట్టు కోల్పోయి ప్రతి పక్షాల పై మండిపడుతున్నారు.ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోక పోవడం వల్ల ఈ నష్టం జరిగింది.కట్టు బట్టలు తప్పమాదగ్గర ఏమి లేవని వరద బాధితులు ఆవేదన వ్యక్తంచేశారు.తక్షణమే మరణించిన వారి కుటుంబాలకు రూ.25 లక్షల ఇవ్వాలి.

కోల్పోయిన వస్తవులకు రూ.2లక్షల ఆర్థిక సహాయం అందించాలి.చదువుకున్న సర్టిఫికేట్ లు ఇపించాలి.వరద బాధితులకు కనీసం తాగు నీళ్లు, అన్నం అందించలేకపోయారు.ముఖ్యమంత్రి కి వైరాగ్యం ఎక్కువ.ప్రభుత్వం ని డిమాండ్ చేస్తున్నాం.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విఫలం వల్ల నష్టం జరిగింది.ఇప్పటికే మరణించింది 28 మంది అయితే..ఈ ప్రభుత్వం 16 అని చూపిస్తుంది.భక్త రామదాసు, పాలమూరు పాజెక్ట్ లు మునిగిపోయాయిఇప్పుడు పంట నష్టం రూ.30 ఎకరానికి ఇవ్వాలి.అధికారంలో ఉమ్మడి ప్రతి పక్షం సహాయం అడగుతున్నావ్.మీ బురద ప్రతిపక్ష నికి పూయాలని ముఖ్యమంత్రి చూస్తున్నారు.వరద ల్లో ముఖ్యమంత్రి రాజకీయం చేస్తున్నారు.6 గురు ఉపన్యాసాలు చెప్పారు తప్ప ప్రణాళిక గురించి మాట్లాడారా.ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఫెయిల్ అయ్యారని ముఖ్యమంత్రి వచ్చారు.ప్రశ్నించిన ఓ ఒఅమ్మాయి మీద దాడి చేయాలని బెదిరిస్తున్నారు.ఎమ్మెల్యే గా ప్రజల కష్టాల తెలుసుకోవడాని వస్తే మా పై దాడి చేస్తారా.ఇదా కాంగ్రెస్ పాలన దాడులు చేయడమా.

మిమ్మల్ని ప్రశ్నించడమే మాబాధ్యత.

## తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హైడ్రాను విస్తరింపజేయాలి..

సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 3 నిజం చెపుతాం న్యూస్

సెప్టెంబర్ 10 నుండి 17 వరకు జరిగే తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి. వరదల వల్ల సర్వం కోల్పోయినరైతాంగాన్ని ప్రజానీకాన్ని ఆదుకోండి. అంటూ వ్యాధులు,విష జ్వరాల బారిప్రజా ఆరోగ్యాన్ని రక్షించాలి. సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా స్థాయి విస్తృత సమావేశంలోసిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి సూర్యాపేట: హైడ్రాను హైదరాబాద్ కే పరిమితం చేయకుండా రాష్ట్రవ్యాప్తంగా హైడ్రాను విస్తరింప చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సూర్యాపేట జిల్లాకేంద్రంలోనిఎస్ఆర్ఎన్ గార్డెన్ లో నిర్వహించిన సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా విస్తృత సాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేక గ్రామాలలోచెరువులు, కుంటలు అక్రమాలకు గురయ్యాయని వాటిని వెలికి తీసేందుకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో హైడ్రాను నిర్వహించాలనికాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

కోదాడ, సెప్టెంబర్ 03(నిజం చెపుతాం)

కోదాడ పట్టణంలోని మినీ బైపాస్ రోడ్డులో గల బంజర కాలనీ సమీపంలో 10 ఎకరాల పంట పొలం నీట మునిగిందని కౌలు రైతు కోవూరి చెన్నకేశవులు అన్నారు నాగు బండి లక్ష్మయ్య పది ఎకరాల భూమిని కౌలుకు చేస్తున్నానని గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి కాలువలకు గండిపడి పంట పొలాలు పూర్తిగా దెబ్బతిన్నాయని పూర్తిగా పంట కొట్టుకుపోయి ఇసుకనెర్రలు భారిందని కంటతడి పెట్టి తమ బాధను వెల్లబుచ్చారు ,పూర్తిగా దెబ్బతిన్న పంట పొలాల కౌలు రైతులను కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదుకోవాలి లేనిపక్షంలో కౌలు రైతు పూర్తిగా దెబ్బతినే అవకాశం ఉందని తమ గోడును వినిపించారు.



## 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే ధ్యేయం - ఎమ్మెల్యే బోనేల విజయచంద్ర

పార్వతీపురం, సెప్టెంబర్ 3 (నిజం చెపుతాం ప్రతినిధి) : రానున్న ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడం ధ్యేయంగా ఎన్.డి.ఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని పార్వతీపురం శాసన సభ్యులు బోనేల విజయచంద్ర అన్నారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో భాగంగా పార్వతీపురం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో పార్వతీపురం శ్రీ వేంకటేశ్వర గవ్నమెంట్ డిగ్రీ కాలేజీ ఆవరణంలో మినీ జాబ్ మేళ నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు జాబ్ మేళాలు నిర్వహించటం జరుగుతుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధి పొందుటకు మంచి కమ్యూనికేషన్




నైపుణ్యాలు పెంపొందించుకోవాలని ఆయన అన్నారు. అభ్యర్థులు ఉపాధి అవకాశాలు పొందుతూ ఇతర ప్రాంతాలకు వెళ్లాలని తద్వారా జీవన నైపుణ్యాలు పెరుగుతుందని చెప్పారు. కొత్త విషయాలు పట్ల అవగాహన కలుగుతుందని ఆయన అన్నారు. యువత త్వరగా ఉద్యోగంలో స్థిరపడి కుటుంబానికి అండగా ఉండాలని, సమాజానికి ఆదర్శంగా ఉండాలని ఆయన సూచించారు. త్వరలో నిర్వహించే జాబ్ మేళాలకు 12, 13 కంపెనీల ప్రతినిధులను తీసుకువచ్చుటకు ప్రయత్నిస్తామని, యువత పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శ్రీ వేంకటేశ్వర గవ్నమెంట్ డిగ్రీ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ బి. శాంతి కుమారి మాట్లాడుతూ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో మరిన్ని నిర్వహించడానికి సిద్దంగా ఉన్నామన్నారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి యూ.సాయికుమార్ మాట్లాడుతూ జాబ్ మేళలను నిరుద్యోగ యువత అందిపుచ్చుకుని ఉన్నతా శిఖరాలు అదిరోహించాలని అన్నారు.ఈ మినీ జాబ్ మేళకు వనిత లాబ్స్, మంజు శ్రీ టెక్నో ప్యాక్ , కె ఎల్ గ్రూప్ - అమెజాన్ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ జాబ్ మేళాలో 205 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరుకాగా 89 మంది ఎంపిక అయ్యారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్, జిల్లా ఉపాధి కల్పన అధికారి ఆర్ వహీదా, సి డాప్ ప్లేస్ మెంట్ అధికారి అశోక్, నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారులు ఎం కంచిబాబు, మనోజ్, డి ప్రవల్లిక, ఆర్ అశ్విని, వనిత లాబ్స్, మంజు శ్రీ టెక్నో ప్యాక్ , కె ఎల్ గ్రూప్ - అమెజాన్ ప్రతినిధులు, స్థానిక అధికార, అనధికారులు పాల్గొన్నారు.

## ఏలూరులో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



ఏలూరు సెప్టెంబర్ 3( నిజం పత్రిక ప్రతినిధి) : ఏలూరులో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. జనసేనఉభయ గోదావరి జిల్లాల అధికార ప్రతినిధి ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు జనసైనికులకు, నాయకులకు, కార్యకర్తలకు, వీర మహిళలకు అభినందనలు తెలిపారు. జనసేన పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఏడు రోజులుగాఏలూరులో పలు సేవా కార్యక పలు డివిజన్ లో వృద్ధులకు, వికలాంగులకు, చీరలు, దుప్పట్లు పంపిణీ కార్యక్రమం, మొక్కలు పంపిణీ కార్యక్రమం, చేయడం జరిగిందన్నారు సమాజ సేవా దృక్పథాన్ని ముందుకు తీసుకెళ్ళడంలో జనసేన, టిడిపి,బీజేపి, మిత్రపక్షమెప్పుడూ ముందే ఉంటుందని ఆయన పునరుద్ఘాటించారు.. అదేమార్గంలో జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పయనిస్తూ, ప్రజాసేవా స్ఫూర్తిమంత్రాన్ని తన అభిమానులకు కూడా ఆస్తిగా పంచారని ఆయన అభివర్ణించారు..

నేతలు అంకితభావంత రక్తదానం చేసిన 200 మంది జనసైనికులను రక్తదాతలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.. ఏలూరులో జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు వరదల నేపథ్యంలో నిరాడంబరంగ జరుగుతున్నాయన్నారు.. సేవ ద్వారా వచ్చే గుర్తింపే శాశ్వతం అని సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్ళడంలో కూటమి ప్రభుత్వమెప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. పుట్టినరోజు వేడుకల రోజున తమ విలువైన సమయాన్ని కేటాయించి మాకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) గారికి,జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, దెందులూరు సమన్వయకర్త ఘంటసాల వెంకటలక్ష్మి ,కో ఆప్షన్ సభ్యులు ఎస్.ఎమ్.ఆర్.పెదబాబు ఇతర బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## అనంతలో భారత్ క్రికెటర్ల సందడి



నిజం చూపుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 3:

అనంతపురంలో భారత్ కితకితలు రాకతో సందడి వాతావరణం నెలకొంది. ఈనెల 5 నుంచి దులీప్ ట్రోఫీ జరగనున్న నేపథ్యంలో శ్రేయాస్ అయ్యర్,అర్షదీప్ సింగ్, అక్షర్ పటేల్, రుతురాజ్ గైక్వాడ్, తుషార్ దేశ్ పాండే తదితర ప్లేయర్లు బస్సులో బెంగళూరు నుంచి అనంతపురం చేరుకున్నారు. తొలి మ్యాచ్ ఆర్డిటి మైదానంలో 5న ఇండియా సి,డి జట్ల మధ్య జరగనుంది.ఆటగాళ్లకు అలెగ్జాండర్ 3 స్టార్ హోటల్లో వసతి కల్పించారు.

## వరద బాధితుల సహాయార్థం మున్సిపల్ కార్మికులు



ఏలూరు సెప్టెంబర్ 3 ( నిజం పత్రిక ప్రతినిధి) విజయవాడ పరిసర ప్రాంతాల్లో వరదల్లో చిక్కుకున్న వారి ప్రజాజీవనం యధాస్థితికి వచ్చేవరకు శానిటేషన్ పనులు నిర్వహణకు ఏలూరు నగర పాలక సంస్థనుండి 150 మంది సిబ్బందిని తరలిస్తున్న లారీలను నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ మున్సిపల్ శాఖ మంత్రివర్యులు పి.నారాయణ ఆదేశాలతో ఏలూరు శాసనసభ్యులు బడేటి చంటి సూచన ప్రకారం ఏలూరు నగరపాలక సంస్థ నుండి 150 మంది శానిటేషన్ పనివార్లను విజయవాడ పంపిస్తున్నామన్నారు.వీరందరూ అదనపు కమిషనర్ జి.చంద్రయ్య నేతృత్వంలో అక్కడ పనులు నిర్వహిస్తారన్నారు.వీరితోపాటు సచివాలయ సానిటరీ సెక్రటరీలు,ఇన్స్పెక్టర్లు, మేస్త్రీలు ఏలూరు నుండి బయలుదేరారు అన్నారు.విజయవాడ పరిసర ప్రాంతాలు జలదిగ్బంధం అయ్యి కొన్ని ప్రాంతాల్లో వరద నీరు ఇంకా ఉందన్నారు అక్కడ ప్రజలకు ఏ విధమైన అంటువ్యాధులు వ్యాపించకుండా ఎన్ని రోజులైనా అక్కడే ఉండి శానిటేషన్ పనులు నిర్వహిస్తారన్నారు.అక్కడ ప్రజలు ఇంకా కష్టాల్లోనే ఉన్నారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వీయ పర్యవేక్షణలో పగలు రాత్రులు సహాయక చర్యలు జరుగుతున్నాయని మేయర్ నూర్జహాన్ పెదబాబు అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రయ్య,ఎంహెచ్ఓ డాక్టర్ మాలతి,కార్పొరేటర్లు బత్తిన విజయకుమార్,జున్నూరు కనక నరసింహారావు,దేవరకొండ శ్రీనివాసరావు, సబ్బన శ్రీనివాసరావు,నున్న కిషోర్, పాము శామ్యూల్,ఆరేపల్లి సత్తిబాబు, ఈదుపల్లి పవన్ తదితరులు పాల్గొన్నారు...

## పెన్షన్ పంపణి లో అనంతపురం జిల్లాకు మూడోస్థానం..



నిజం చొప్పుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 3:

సామాజిక పింఛన్ల పంపిణీలో రాష్ట్రంలోనే అనంతపురం జిల్లా మూడో స్థానంలో నిలిచిందని కలెక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. తొలి రోజు వంద శాతం పింఛన్లు పంపిణీ చేసిన అధికారులను కలెక్టర్ అభినందించారు. కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో పింఛన్ల పంపిణీలో తాడిపత్రి మొదటి స్థానం నిలిచిందన్నారు.గుత్తి, పుట్లూరు మండలాలు రెండు మూడు స్థానాల్లో,ఉన్నాయని తెలిపారు. జిల్లాలో 99.46% పింఛన్ పంపిణీ పూర్తి అయింది అన్నారు.

## నేత్ర దానం పై అవగాహన సదస్సు

నేత్ర దానం చేయండి ఇద్దరు అంధులకు చూపునివ్వండి – నేత్ర అధికారి నగేష్ రెడ్డి



పార్వతీపురం సెప్టెంబర్ 3(నిజం చెపుతాం ప్రతినిధి) : “సర్వేంద్రియానం నయనం ప్రధానం” ఈ సృష్టిలో మానవునికి అన్నిటికంటే అపురూపమైనది, ప్రాధాన్యత కలది దృష్టి. కంటి చూపు లేకపోవడం అనేది ఒక శాపం. ఈ రోజు కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రంలో నేత్ర దానం పై అవగాహన సదస్సు,నేత్రదానం ప్రాముఖ్యత,నేత్ర పరీక్షలు డా నగేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కంటి ఆరోగ్యం సంరక్షణపై అవగాహన పెంపొందించుకోవాలి. ముఖ్యముగా నేత్రదానం చేయుటకు ముందుకు రావాలనే ఉద్దేశంతో ప్రతి ఏడాది ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 8వ తారీఖు వరకు నేత్ర దాన పక్షోత్సవాలు దేశ వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుంది. నేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాలు ప్రకారం అందత్వ కేసుల్లో ఎక్కువ శాతం కార్నియాఅంధత్వం ఆక్రమించి ఉన్నదని తెలుపుతుంది. మనదేశంలో 68 లక్షల మంది ఒకటి లేదా రెండు కళ్ళలో అంధత్వంతో బాధపడుతున్నట్టు, వీరిలో 10 లక్షల మంది రెండు కళ్ళు కూడా అంధత్వం వలన పూర్తిగా దృష్టి కోల్పోయారని తెలుస్తుంది. వ్యాధి వున్నప్పుడు మరియు కంటి కి ప్రమాదాలు జరిగినప్పుడు సకాలంలో సరైన చికిత్స పొందకపోవడం వలన, నిర్లక్ష్యం చేయడం వల్ల శాశ్వతంగా అంధత్వం పొందుతున్నారు. నేత్రదానానికి వయసు, కులము, మతము, లింగ బేధము లేకుండా అందరూ కూడా నేత్రదానము చేయవచ్చు. ఈ కార్యక్రమ%శీ%లో నేత్ర వైద్య సహాయకులు మాలిక , ఐ సి టి సి కౌన్సిలర్ మోహనరావు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పోషకాలతో కూడిన ఆహారం అందించాలి




పార్వతీపురం, సెప్టెంబరు 3(నిజం చెపుతాం ప్రతినిధి) : పాఠశాలలలో పోషకాలతో కూడిన, పిల్లలు యిష్టపడే రుచికరమైన మెనూ అందించాలని జిల్లా కలెక్టరు ఎ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. డొక్కాసీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకంలో విద్యార్థులకు అందిస్తున్న మెనూపై జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమం జిల్లా కలెక్టరు అధ్యక్షతన మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాఠశాల మేనేజ్మెంటు కమిటీలు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్నబోజన వర్కర్లు, విద్యార్థులు పాల్గొని ప్రస్తుతం అందిస్తున్న మెనూ, దానిలో తీసుకురావలసిన మార్పులపై చర్చించి పాఠశాల మేనేజ్మెంటు కమిటీలు, విద్యార్థుల అభిప్రాయానికి అనుగుణంగా మెనూలో కొన్ని మార్పులు చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ మధ్యాహ్న బడి భోజన పథకంలో విద్యార్థులకు అందిస్తున్న మెనూలో జిల్లా స్థాయిలో స్థానిక ఆహారపు అలవాట్లకు, విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా మార్పులు చేసుకొనుటకు ప్రభుత్వం వీలు కల్పించిందని తెలిపారు. విద్యార్థులకు అందించే ఆహారంలో పోషకవిలువలు కోల్పోకుండా విద్యార్థులు ఇష్టపడేలా రుచికరంగా తయారు చేయాలని తెలిపారు. ఆకుకూరలు ఆహారంలో తప్పని సరిగా భాగం చేయాలన్నారు. సాంప్రదాయ బోజనం పట్ల విద్యార్థులు యిష్టం పెంచుకొనేలా ఆహారాన్ని రుచికరంగా తయారుచేయాలని మధ్యాహ్న బోజన నిర్వహకులకు సూచించారు. పోషకాలు కోల్పోకుండా రుచికరంగా వంటలు చేయుటలో మధ్యాహ్న బోజన నిర్వహకులకు అవగాహన, శిక్షణ అందించాలని తెలిపారు. ఆకుకూరలు, కాయగూరలు కొరకు ప్రతి పాఠశాలలో మనబడి–మనతోట సిద్ధంచేయాలని, ఇప్పటికే చాలా పాఠశాలలకు విత్తనాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి పాఠశాల, అంగన్ వాడి సెంటర్లతో తప్పని సరిగా న్యూట్రిషన్ గార్డెన్ పెంచాలని తెలిపారు. జాతీయ పోషకాహార వారోత్సవాలు నిర్వహిస్తున్నామని గర్భిణిలు, బాలికలలో పోషకాలు, రక్తహీనత లోపం లేకుండా ఆహారం తీసుకొనేలా అవగాహన, ప్రచారం నిర్వహించాలని ఐ.సి.డి.ఎస్. అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి జి. పగడాలమ్మ, పాఠశాల మేనేజ్మెంటు కమిటీలు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్నబోజన వర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాలువలో కొట్టుకొచ్చిన గుర్తు తెలియని మృతదేహం..



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)3– సెప్టెంబర్

గుంటూరు జిల్లాలో భారీ వర్షాలు కురవడంతో కొన్ని ప్రాంతాలలో నీటి ప్రవాహం అధికంగా ప్రవహిస్తుంది. వర్షం తగ్గటంతో పలు ప్రాంతాలలో కాలువలు సాధారణ స్థితికి వచ్చాయి. మంగళవారం గుంటూరు నాగరాజు కాలనీ సమీపంలోని కాలువలో గుర్తుతెలియని మృతదేహాన్ని స్థానికులు కనుగొన్నారు. పెద్దకాకాని పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని గుంటూరు ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించారు. వివరాలు తెలియాల్సి ఉంది.

## “ పేరుకు అంతర్రాష్ట్ర జాతీయ రహదారి “

### ప్రయాణికులకు తప్పని తిప్పలు “లి

### పట్టించుకునే నాధుడే కరువయ్యాడు



నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి జిల్లా (సెప్టెంబర్,3 )

జీ.కే వీధి –మండలంలోని గూడెం నుంచి లంకపాకల మీదుగా సప్పర్ల,ధారకొండ మీదుగా సీలేరు వెళ్లే రోడ్డు తీవ్ర అధ్వానంగా ఉన్నాయని, సంవత్సరాలు గడుస్తున్న ఈ రహదారి వార్తల్లో మాత్రమే నిలుస్తుందని, అభివృద్ధి నోచుకోవడంలో ఆమడదూరంలో ఉంటుందని వాహనచోదకులు ఈ ప్రాంత ప్రజలు వాపోతున్నారు.ఈ రోడ్లలో ప్రయాణించే వాహనాలు ఏ క్షణానైనా ప్రమాదం గురికావచ్చు అనే విధంగా చెరువులు తలపించేటట్లుగా రోడ్ల పరిస్థితి ఉందనీ,ఎంతోమంది అల్లూరి జిల్లా కలెక్టర్లు వస్తున్నారు పోతున్నారు ఈ జాతీయ రహదారి కి మాత్రం కరుణించే అధికారులు, ప్రజా ప్రతినిధులు మాత్రం కనుమరుగయ్యారని ఈ ప్రాంత ప్రజలు గుసగుసలాడుతున్నారు.ఈ రహదారికి సంబంధిత అధికారులు మారిన ఈ రోడ్లను పట్టించుకునే నాథుడే లేడు.ఈ రోడ్ల పరిస్థితి వలన పర్యాటకుల సందడి కూడా తగ్గిందనీ,వర్తక వ్యాపారాలు కూడా దెబ్బతిన్నాయి.ఈ దారిలో ప్రసిద్ధ చెందిన దేవాలయం దారాలమ్మ తల్లి ఆలయానికి ప్రతినిత్యం ఆదివారం రోజున రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు తరలి వస్తుఉంటారని అయినా అధికారుల దృష్టికి తాకలేదని,ఎవరికైనా అనారోగ్య పరిస్థితి వస్తే ఈ ఈ జాతీయ రహదారి గుండానే విశాఖపట్నం వెళ్లే మార్గము మధ్యలోనే పేషెంట్లు ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందని,ఈ సీజన్లో వచ్చే వానలు వలన కొండ చర్యలు కొమ్మలు చెట్లు విరిగిపడి రోడ్డు మీదకు వచ్చి రోడ్డుకి సగభాగం ఆక్రమిస్తున్నాయినీ అందువలన వాటికి తప్పించబోయి పెద్ద వెహికల్స్ లోయలో పడే ప్రమాదం కూడా జరుగుతుందని,ఈ ప్రాంతంలో లక్షల మంది జీవిస్తూ నిత్యం రాకపోకలు కొనసాగిస్తున్నారని అయినా రోడ్ల అస్తవ్యస్తంగా ఉండడంవల్ల వాహనాలు తిరగకపోవడం వలన బయట నుంచి వచ్చే ఆహార ధాన్యాలపై ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారని తద్వారా గ్రామస్తులు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు.ఇదే ప్రాంతంలో ఏపీ జెన్కో ప్రాజెక్టు మూడు ఉన్నాయి.వాటిని చూసైనా రోడ్లను అభివృద్ధి జరుగుతుందనీ,అనుకుంటే మాకు నిరాశ మిగులుతుంది. అన్ని పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయి కానీ మా గిరిజన ప్రాంతంమైన అభివృద్ధికి ఆమడ దూరంలో ఆర్ వి నగర్ నుండి సీలేరు వరకు రోడ్లకు మోక్షం కలిగేది ఈ కూటమి ప్రభుత్వంలోనైనా జాతీయ రహదారి నిర్మానం సాధ్యమయితే బాగుంటుందని గిరిజనలు ఆశగా ఎదురుచూస్తున్నారు.

## పునరావాస కేంద్రాల్లో ప్రజలకు భోజనం అందించిన బాలశౌరి యువత..



నిజం న్యూస్ (మచిలీపట్నం)3– సెప్టెంబర్

మచిలీపట్నం, ఎంపీ బాలశౌరి సూచనల మేరకు బాలశౌరి యువత పామర్రు నియోజకవర్గంలో మచిలీపట్నం ఎంపీ బాలశౌరి సూచనల మేరకు పామర్రు నియోజకవర్గం జమిదగ్గుమిల్లి గ్రామానికి చెందిన జనసేన నాయకులు, కార్యకర్తలు కలిసి తోట్లవల్లూరు, వల్లూరు పాలెం వద్ద ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లోని 700 మందికి భోజనం అందజేయడం జరిగింది. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో. ఎంపీ బాల శౌరి, జనసేన నేత బండి రామకృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ సుందర్ నగర్ లో పార్కు ఏర్పాటు చేయటంతో పాటు కళ్యాణ మండపం నిర్మించేందుకు కృషి చేస్తామని వారు అన్నారు. త్వరలో కేంద్రం సహకారంతో కొల్లు రవీందర్ బండి రామకృష్ణ కొనకల్ నారాయణ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేస్తామని వారు హామీ ఇచ్చారు. 5%శీ% డివిజన్ జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు నష్టపరిహారం అందజేత.



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)3– సెప్టెంబర్

గుంటూరు జిల్లా, అకాలవర్షం వలన వరద ఉదృతికి పెదకాకాని మండలం ఉప్పలపాడు గ్రామంలో మరణించిన పసుపులేటి సౌదీస్, నడుంపల్లి రాఘవేంద్రరావు, కొప్పారావూరు గ్రామానికి చెందిన తోట శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అందిస్తున్న ఎక్స్ గ్రేషియా రూ. 5 లక్షలు నష్టపరిహారం చెక్కును మంగళవారం పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పార్టీ నాయకులతో కలిసి అందించారు. కార్యక్రమంలో స్థానిక అధికారులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నల్లవాగు ప్రాజెక్టును సందర్శించిన డా. పట్లోళ్ల సంజీవరెడ్డి



సంగా రెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి ఆగస్టు 03(నిజం చెపుతాం ) నారాయణఖేడ్ నియోజకవర్గం లోని సిర్గాపూర్ మండల పరిధిలోని సుల్తానాబాద్ జిల్లా మధ్య తరహా పెద్ద ప్రాజెక్టు అయినా నల్ల వాగును సందర్శించిన డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి శాసనసభ్యులు నారాయణఖేడ్ అనంతరం ఎమ్మెల్యే ప్రాజెక్టును సందర్శించి నల్లావాగు ప్రాజెక్టు ఇటీవల కురుస్తున్న వర్షాలకు పూర్తి నీటిమట్టం నిండి అలుగు పారడంతో నీటి సామర్థ్యం ఏదయితే ఉందో దాన్ని మెయింటెయిన్ చేసుకుంటూ నీటిని వృధా కానీవ్వకుండ చూడాలని ప్రాజెక్టు దిగువన ఉన్న కల్హేర్ మండలంలోని పలు గ్రామాల చెరువులకు రైట్ కెనాల్ ద్వారా నీటిని విడుద చేయలని ఇరిగేషన్ అధికారులకు ఎమ్మెల్యే గారు సూచించారు. సందర్శన అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఖమ్మం మరియు వరంగల్ నల్గొండ మరియు ఇతర జిల్లాలలో కురుస్తున్న భారీ వర్షల కారణంగా రైతులకు మరియు ప్రజలకు ఎంతో నష్టం కలిగింది కానీ మా ప్రభుత్వం మరియు మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు నష్టం జరిగిన వారికి తప్పకుండా అండగా ఉండి వారికి న్యాయం చేస్తారు మరియు మన సంగారెడ్డి జిల్లాలో మాత్రం తక్కువ వర్షపాతం ఉండడం వలన మనకు ఎక్కువగా నష్టం జగలేదు. మన నల్లవాగు ప్రాజెక్టు కూడా కురుస్తున్న ఈ వర్షాలకు నిండుకుండల మారడం వలన ఆయ కట్టు రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారు. అని ఎమ్మెల్యే అన్నారు. మరియు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు మరియు నారాయణఖేడ్ ఆర్ డి ఓ గారు మరియు సిర్గాపూర్ మండల్ ఎమ్మార్వో మరియు చుట్టుపక్కల గ్రామాల రైతులు, మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ రాఘవులను పరామర్శించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 3 విమోచన హాస్పిటల్ డాక్టర్ రాఘవులు గారి భార్య కీ,శే, మార్తమ్మ మరణించినందున తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, తెలంగాణ రాష్ట్ర టిఆర్ఎస్ పార్టీ నేత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారు ఆ కుటుంబాన్ని సందర్శించి మార్తమ్మ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,ఆ కుటుంబానికి సానుభూతి తెలుపుతూ, డాక్టర్ రాఘవులు గారికి మనోధైర్యాన్నిస్తూ, ధైర్యంగా ఉండాలని, జీవితంలో ఒడిదుడుకులనేటివి సహజం, వాటిని ఎదుర్కొంటూ ముందుకు సాగాలని, మీకు మీ కుటుంబానికి ఎల్లవేళలా తోడుగా ఉంటానని ధైర్యం చెప్పారు, ఈ కార్యక్రమంలోసింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారితో పాటు,టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, టిఆర్ఎస్ పార్టీ వనపర్తి జిల్లా అధికార ప్రతినిధి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి,మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు గులాం ఖాదర్ ఖాన్,టిఆర్ఎస్ పార్టీ మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్,టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉంగ్లం తిరుమల్, స్టార్ రహీం, టిఆర్ఎస్ పార్టీ మండల యువత అధ్యక్షులు చిట్యాల రాము, వనపర్తి పట్టణ టిఆర్ఎస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు జోయెబ్ హుస్సేన్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తోట శ్రీను తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## ముంపు గ్రామాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



వెల్గటూర్ సెప్టెంబర్ 03(నిజం చెపుతాం ) వెల్గటూర్ మండలంలోని కోటిలింగాల,వెంకట్రావుపేట, చెగ్యాంలో జగిత్యాల జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ముంపు గ్రామాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిథిలవ్యవస్థలో ఉన్న బడిలో నివసిస్తున్న ప్రజలను వెంటనే అక్కడి నుండి ఖాళీ చేసి పలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని వారికి సూచించారు.అదేవిదంగా మిగతా గ్రామాలకు కూడా వెళ్లి అక్కడి పరిస్థితిలను చూసి ప్రజలకు పలు సూచనలు చెశారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట డి.ఎస్పీ రఘు చందర్, సిఐ రాంనరసింహారెడ్డి, ఎస్ఐ ఉమా సాగర్ తదితరులు పాల్గొన్నారు

## భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం...



### - గుడి ఆవరణలో పరిశుభ్రతకుపెద్దపీట్ట వేస్తాం.
### - అభయ ఆంజనేయ స్వామి టెంపుల్ ఈవో సత్య చంద్రారెడ్డి.

ఉరుకొండ న్యూస్ సెప్టెంబర్ 03( నిజం చెప్తాం.) ఊరుకొండ మండలం ఊరుకొండ పేట శ్రీ అభయ ఆంజనేయస్వామి గుడి దగ్గర ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో గుడికి ఇరువైపులా చెట్లు నాటారు. అదేవిధంగా కొత్తగా కట్టించిన నల్లాలు సిసి రోడ్డు లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా త్రాగునీటి సౌకర్యం అలాగే రోడ్డు సౌకర్యం ప్రకృతి ఆహ్లాదం కొరకు చెట్లు నాటడం కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ మారుతీ రావు, వరలక్ష్మి, పూజారులు దత్తాత్రేయ శర్మ, శ్రీనివాస్ శర్మ,ప్రవీణ్, మహేష్, సిబ్బంది శ్రీశైలం, రవి సంపూర్ణ, వసంత, లక్ష్మమ్మ యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టులు చెక్ డాములు చెరువుల పునరుద్ధరణతో నియోజకవర్గం సస్యశ్యామలం

### - గంగమ్మ తల్లికి మాజీ ఎంపీపీ ఘనంగా పూజలు
### - బ్రిడ్జి నిర్మాణంతో వర్షం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు



దేవరకద్ర/కొత్తకోట సెప్టెంబర్ 3 (నిజం న్యూస్): గత నాలుగు రోజులుగా నిరంతరం కురుస్తున్న వర్షాలకు కొత్తకోట మండల పరిధిలోని కనిమేట్ట పాత జంగమయ్యపల్లి మధ్యలోని ఊక చెట్టు వాగు జలకలతో నిండుగా పొంగిపోర్లడంతో మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్ గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్ మాట్లాడుతూ ప్రజల రాకపోకలను దృష్టిలో ఉంచుకొని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి 12 కోట్ల నలభై లక్షల నిధులతో కనిమెట్ట , పాత జంగమయ్య పల్లి , వర్నే , ముత్యాలంపల్లి , పేరూరు గ్రామ ప్రజల రాకపోకలకు అనువుగా బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తిచేసి ప్రజాభివృద్ధికి అండగా నిలిచారన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు ఎమ్మెల్యేలు పల్లెటూర్లను పట్టించుకున్నది లేదని.. తెలంగాణ ఏర్పాటు అనంతరం నేడు దేవరకద్ర నియోజకవర్గంలో బ్రిడ్జి నిర్మాణాలు చెక్ డ్యామ్ లు నూతన ప్రాజెక్టులను నిర్మించి రైతుల వ్యవసాయ అభివృద్ధికి నియోజకవర్గన్నీ సస్యశ్యామలం చేశారన్నారు. ప్రస్తుతం కనిమెట్ట , పాత జంగమయ్య పల్లిపై బ్రిడ్జి నిర్మాణం కావడంతో నేటి వర్షాకాలంలోనూ గ్రామ ప్రజలకు రాకపోకలు సులువుగా కొనసాగుతున్నాయన్నారు. అందుకు గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డికి ఎల్లపుడూ రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలియజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్ , మాజీ వైస్ ఎంపీపీలు వాకిటి బాలరాజు, గుంత మల్లేష్, గ్రామ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ , మండల గ్రామ నాయకులు కృష్ణ కుమార్ ,గాదం పరమేష్, సురేష్, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీనివాసులు, కొల్లంపల్లి, ప్రతాపరెడ్డి , సంజీవాచారి, భీమ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సంజీవరెడ్డి, కట్టెల వెంకటరెడ్డి, జమ్ములన ,సీఎం మన్నెంకొండ, శివా చారి, ఫోటో స్టూడియో రవి, సురేందర్ ,సిర్ల కురుమూర్తి , వెంకటన్న గౌడ్, గురుకుల శీను ,కొత్త కాపు ప్రభాకర్ రెడ్డి, అమరచింత సాయి రెడ్డి, దాసు, ప్రభాకర్, పాత జంగమయ్యపల్లి, బోయ కొండన్న, వేపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, జలంధర్ రెడ్డి , యుగంధర్ రెడ్డి, బాబు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీకి జెసిబి మిషన్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ చైర్పర్సన్ కు వినతి



దేవరకద్ర/కొత్తకోట సెప్టెంబర్ 3 (నిజం న్యూస్): కొత్తకోట మున్సిపాలిటీకి మున్సిపల్ జనరల్ ఫండ్ ద్వారా లేదా..ప్రభుత్వం నిధుల నుంచి మున్సిపాలిటీకి జెసిబి మిషన్ కొనుగోలు చేసి..అందుబాటులో ఉంచాలని మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేషిని విశ్వేశ్వర్ కు మున్సిపల్ కౌన్సిలర్ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ ఖాజా మైనోద్దిన్,కో ఆప్షన్ సభ్యులు వసీం ఖాన్ లు వినతి పత్రం అందించారు. కొత్తకోట మున్సిపాలిటీ అద్దె జెసిబి మీద ఆధారపడి..లక్షల రూపాయలు అద్దె చెల్లించి.. సరైన సమయంలో అద్దె జెసిబి మిషన్ అందుబాటులో లేక..తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని గుర్తు చేశారు. అంతేకాకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతి మూడు లేదా ఆరు నెలలకోసారి పట్టణ ప్రగతి కార్యక్రమం నిర్వహించి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసి జెసిబి మిషన్ల ద్వారా కంపతారు చెట్లు..పాత ఇండ్లు..వార్డులలో కాలనీలలో పెరిగే అల్లంతో పాటు..పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేసే వారని..ప్రస్తుతం పట్టణ ప్రగతి ఫండ్ ఈ ప్రభుత్వం నిలిపివేయడంతో పిచ్చి చెట్లను తొలగించే అవకాశం కోల్పోయామని..వెంటనే మున్సిపల్ ఫండ్ ద్వారా మున్సిపాలిటీకి జెసిబి మిషన్ కొనుగోలు చేసి..వార్డులను శుభ్రం చేసి అభివృద్ధి చేయుటకు జేసిబి మిషన్ అందుబాటులో ఉంచాలని కోరారు.

## శాంతియుత వాతావరణంలో పండగలు జరుపుకోవాలి




### - జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్.

నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 03 ( నిజం న్యూస్) రానున్న గణేష్ ఉత్సవాలు మరియు మిలాద్ ఉన్ నబి పండగల సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలంతా శాంతియుత వాతావరణంలో తమ పండుగలను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతం తెలిపారు. జిల్లా కేంద్రంలో మంగళవారం ఎస్పీ ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నారాయణపేట జిల్లాలోని ముస్లిం మిలాద్ ఉన్ నబి కమిటీ మత పెద్దలతో శాంతి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ... ఈనెల 7న వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహ ప్రతిమలు స్థాపన జరుగుతుందని అనంతరం నెల 17వ తేదీ వరకు గణేష్ నిమజ్జనం కొనసాగుతుందని దాని మధ్యలో 16వ తేదీన ముస్లింల యొక్క మిలాద్ ఉన్ నబి పండుగ వచ్చింది అని ఈ సందర్భంగా భద్రతా మరియు బందోబస్తు పరంగా ఎలాంటి సమస్యలు రాకుండా ముస్లిం మత పెద్దలు 16న నిర్వహించవలసిన మిలాద్ ఉన్ నబి యొక్క ర్యాలీని 19వ తేదీన నిర్వహించవలసిందిగా ఎస్పీ మత పెద్దలను కోరారు. వారు దానికి ఈ రెండు రోజుల్లో చంద్రవంక (నెలవంక) చూసిన అనంతరం ముస్లిం కమిటీ సభ్యులతో చర్చించి అందులో అందరి సలహాలు సూచనలు స్వీకరించి తమకు రెండు రోజుల్లో తెలియజేస్తామని హామీ ఇచ్చారు. 16వ తేదీన ర్యాలీ నిర్వహించడానికి గణేష్ నిమజ్జనం కూడా నిర్వహిస్తున్నందున ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞాపన మేరకు 19 వ తేదీన హైదరాబాదులో మిలాద్ ఉన్ నబీ ర్యాలీ నిర్వహిస్తున్నారని అన్నారు. ఇక్కడ కూడా అదేవిధంగా మిలాద్ ఉన్ నబి ర్యాలీని 19 వ తేదీన నిర్వహించుకోవాలని ఎస్పీ సూచించారు. గణేష్ నిమజ్జనం, మిలాద్-ఉన్-నబి పండుగలకు పూర్తిస్థాయి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని అవసరమైన చోట పికెట్లు ఏర్పాటు చేసి కట్టుదితమైన భద్రతా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ప్రజలంతా కులమతాలకు అతీతంగా శాంతియుతంగా తమ పండుగలు జరుపుకొవాలని పోలీసులకు పూర్తి సహకారం అందించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ర్యాలీ సమయంలో యువత సంయమానం పాటించాలని అందుకు కమిటీ పెద్దలు ముందుండి చూసుకోవాలని సూచించారు. శాంతి భద్రతాల విషయంలో విఘాతం కలిగిస్తే సహించేది లేదని చట్ట ప్రకారం అట్టి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి నల్లపు లింగయ్య, సిఐలు శివశంకర్, చంద్రశేఖర్, దస్రు నాయక్, రాజేందర్ రెడ్డి, ముస్లిం మత పెద్దలు నవాజ్ మున, సలీం, అమీరోద్దిన్, తకి చాంద్,దస్తగిరి చాంద్, మహమ్మద్ ఖురేషి, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలు కురుస్తున్న కారణంగా కూలిన ఇంటిని పరిశీలించి వారికి నిత్యవసర సరుకులను అందించిన డా. పట్లోళ్ల సంజీవరెడ్డి



సంగా రెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి సెప్టెంబర్ 03(నిజం చెపుతాం )నారాయణఖేడ్ నియోజకవర్గం నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని మంగళ పేట్ లో నివాసముంటున్నటువంటి పశువుల శ్రీనివాస్, ఇప్పలి అంబదాస్, వై.శాంతమ్మ నివాసం ఉన్నటువంటి ఇల్లు భారీ వర్షం కారణంగా వారి ఇల్లు పైకప్పు మరియు ఇల్లు కూలిపోవడం జరిగింది ఇట్టి విషయం తెలుసుకొని వారి దగ్గరకి వెళ్లి వారిని పరామర్శించిన డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి శాసనసభ్యులు నారాయణఖేడ్ మరియు మున్సిపల్ కమిషనర్ జగ్ జీవన్.మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్ మరియు మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ సేట్ అనంతరం వారు వారి కుటుంబానికి నిత్యవసర సరుకులను అందించడం జరిగింది.మరియు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు హనుమా%శీ%డ్లు కౌన్సిలర్, ఇప్పలి బాలయ్య రామన్న నర్సింలు ఉప్పరి రాములు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మోజర్ల ఉద్యాన కళాశాలలో నేరుగా అడ్మిషన్లు

### - కళాశాల వైస్ ప్రిన్సిపల్ పిడిగం సైదయ్య



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 3వనపర్తి జిల్లా మోజర్లలోని ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాలలో నేరుగా అడ్మిషన్లకు అవకాశం ఉన్నట్లు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పిడిగం సైదయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి కలిగిన విద్యార్థులు ప్రవేశాల కోసం తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈనెల 8 వరకు కళాశాలకు హాజరుకావాలని, అదనపు సమాచారం కోసం 7780509322 ను సంప్రదించాలన్నారు.

## గణేష్ ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు చేయండి

### - అధికారులను ఆదేశించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 3,( నిజం న్యూస్ )గణేష్ ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లను చేయాలని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.ఉప్పల్ లోని నల్ల చెరువు సమీపంలోని గణేష్ నిమజ్జన కొలనును మంగళవారం కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. భక్తులకు ఉత్సవాల, నిమజ్జన సమయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేలా ఏర్పాట్లను చేయాలని ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ,డిప్యూటీ కమీషనర్ ఆంజనేయులు ,ఈఈ నాగేందర్ డిఈ నిఖిల్ రెడ్డి ,బాకారం లక్ష్మణ్ లింగంపల్లి రామకృష్ణ,తుమ్మల దేవి రెడ్డి ఆగం రెడ్డి ,మార్తం ఉపేందర్ రెడ్డి పాలడుగు లక్ష్మణ్ ,సుంకు శేఖర్ రెడ్డి ,షాగా శ్రీధర్, సందీప్, భాస్కర్ సతీష్ గౌడ్,మంద మురళి కృష రెడ్డి , గౌరిగ మహేష్ ,నాగూర్ బాషా అమర్ సత్యం ,జిల్లు ,సాయి గౌడ్ ,తెల్కల రాజ్ రెడ్డి ,తెల్కల సుధాకర్ ,పంగ దుర్గ రెడ్డి ,పిల్లి రవి పాల్గొన్నారు

## కాప్రా మునిసిపల్ కార్యాలయం అధికారులతో సమీక్ష సమావేశం

### - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జోనల్ కమిషనర్ హేమంత్ పాటిల్,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 3,( నిజం న్యూస్ )కాప్రా మునిసిపల్ కార్యాలయం లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, జోనల్ కమిషనర్ హేమంత్ పాటిల్ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు డీసీ జగన్ ఎస్ సీ అశోక్ రెడ్డి ఈ ఈ హరిలాల్ ,దేవేందర్ రెడ్డి ప్రభుదాస్ , మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గంధం నాగేశ్వర్ రావు, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, బద్రుద్దిన్ నవీన్ గౌడ్ , కాసం మహిపాల్ రెడ్డి ,మహేష్ గౌడ్, ఇంద్రయ్యా బోదాసు నరేష్,గిల్బర్ట్ మహేష్ ,కొండల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమర్జన ఏర్పాట్ల కోసం కాప్రా చెరువులను పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కుషాయిగూడ సి ఐ అంజయ్య



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 3,( నిజం న్యూస్) కాప్రా చెరువులను పరిశీలించి వినాయక నిమర్జననానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలని అధికారులను అప్రమత్తం చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి .ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలకు అన్ని ఏర్పాటు పూర్తి చేశామని ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని ఆయన తెలిపారు.చెరువుల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపకార వేతనాలకు ఈ-పాస్ లో దరఖాస్తు చేసుకోండి

### - వనపర్తి జిల్లా షెడ్యూల్డ్ కులాల అధికారి నుషితా



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 032024-2025 విద్యా సంవత్సరానికి వనపర్తి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల ఎస్సీ విద్యార్థులు ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అధికారి నుషిత ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను హెచ్ టి టి పి తెలంగాణ ఈపాస్ డాట్ సి జి జి గవర్నమెంట్ ఇన్ వెబ్సైట్ నందు దరఖాస్తు చేసుకొని సంబంధిత కళాశాలలో సమర్పించాలన్నారు. దరఖాస్తులను డిసెంబర్ 31 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు

## అండర్ గ్రౌండ్ విద్యుత్ సుందరీ కరణ పనుల పరిశీలన




రామగుండం సెప్టెంబర్ 3, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: రామగుండం పారిశ్రామిక కేంద్రంలో సోమవారం రోజున, సాయంత్రం కళ్యాణ్ నగర్ చౌరస్తా నుండి,లక్ష్మీ నగర్,మేదర్ బస్తి, అడ్డగుంట చౌరస్తా వరకు నూతన అండర్ గ్రౌండ్ విద్యుత్ సుందరీ కరణ కోసం కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామీ ఎమ్మెల్యే,ఆదేశాల మేరకు ట్రాన్స్కో అధికారులతో కలిసి పర్యటించి,ఇటీవల టీయూఎఫ్ఐడిసి ద్వారా..పనుల శంకుస్థాపన కార్యక్రమం జరిగిన సందర్భంగా వెంటనే పనులు ప్రారంభం చేయవలసి ఉండగా.. ముందుగా అండర్ గ్రౌండ్ విద్యుత్ పనులు ప్రారంభం చేయాలని స్థానిక డివిజన్ల కార్పొరేటర్లు బాల రాజ్ కుమార్,పొన్నం విద్యా లక్ష్మణ్ గౌడ్,గన్ముక్కుల తిరుపతి అదేవిధంగా..ట్రాన్స్కో అధికారులు,డి.ఈశ్వర ప్రసాద్,ఏడి ఈ.అడిచెర్ల శ్రీనివాస్ లైన్మెన్ శ్రీనివాస్ మరియు వారి సిబ్బంది,అదేవిధంగా మునిసిపల్ ఇంజనీరింగ్ విభాగం,డి ఈ హనుమంతు నాయక్,ఏఈ రాంజీ,లింగయ్య,మరియు సిబ్బంది పాల్గొని పనులు ప్రారంభించవలసిన ఏరియాను పరిశీలించారు.ఈ సందర్భంగా నాయకులు మహంకాళి స్వామి మరియు స్థానిక కార్పొరేటర్లు పనులు పనులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా..త్వరిత గతిన పనులు ప్రారంభించి స్థానిక వ్యాపారస్తుల ప్రజల ఇబ్బందులను తొలగించాలని కోరారు. అతి త్వరలో ప్రారంభిస్తామని ట్రాన్స్కో అధికారులు అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముస్తఫా,నాయకులు గట్ల రమేష్,దశరథం,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ జీ వన్ ఏరియాల్లో అనుకున్న లక్ష్యాన్ని ఉత్పత్తిని సాధించలేకపోయాం



రామగుండం సెప్టెంబర్ 3, నిజం న్యూస్. ఆర్ జీవన్ 79 శాతం ఉత్పత్తి.లిఆర్ జీ 1జిఎం డి. లలిత్ కుమార్ఉత్పత్తి ఉత్పాదకత ఆర్జీ- వన్ ఏరియాలకు సంబంధించిన వివరాలను సోమవారం ఆర్ జీ -వన్ జీ ఎం డి.లలిత్ కుమార్ తెలియజేస్తూ.. ఆర్ జీ -వన్ ఏరియాలో ఆగస్టు మాసంలో 3.65,700 బొగ్గు ఉత్పత్తి లక్ష్యం కు గాను, 2.90.647 టన్నులతో 79% ఉత్పత్తి సాధించామని తెలిపారు.అధిక వర్షాల వలన ఆగస్టు నెలలో 100% ఉత్పత్తి సాధించలేకపోయామని, ఉద్యోగులు,అధికారులు కలిసి కట్టుగా రక్షణతో పనిచేసి,రానున్న రోజులలో 100% ఉత్పత్తి సాధించాలని జీఎం తెలిపారు.అదేవిధంగా ఆగస్టు 31,నాటికి ఈ సంవత్సరమునకు గాను, 19 47,700 ఉత్పత్తి లక్ష్యం కు గాను,17, 00,300 టన్నులతో 87% ఉత్పత్తి సాధించామని తెలిపారు. ఆర్ జీ -వన్ ఏరియాలో మెడికల్ ఇన్వాలాడేషన్ అనగా..1506 మందికి కారుణ్య నియామక ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందనీ తెలిపారు. అదేవిధంగా133 మందికి 25 లక్షల చొప్పున, లంసమ్ అమౌంట్ తీసుకోవడం జరిగిందని, తెలిపారు.14 మందికి ఎ%శీ%. ఎం.సి ద్వారా..నెలకు 26 వేల చొప్పున ఇవ్వటం జరిగింది.ఇప్పటి వరకు ఆర్ జీ -వన్ ఏరియాలో మొత్తం 1653 మందికి లబ్ధి చేకూరటం జరిగిందని, జిఎం తెలిపారు.సి పి ఆర్ ఎం ఎస్ ద్వారా.. ఇప్పటివరకు 5831 మందికి మెడికల్ కార్డులను,పదవి విరమణ పొందిన కార్మికులకు అందించడం జరిగిందని జి ఎం తెలిపారు.వాటిలో 49 86 మంది తమ కార్డులు రెన్యువల్ చేసుకున్నారు. మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు మరియు ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ ఎనర్జీ రామగుండం ఏరియా-వన్ సింగరేణి యాజమాన్యం నిర్వహించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశం కల్పించుటకు విటల్ నగర్ నందు సుమారు..మూడు కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించిన,స్కిల్ డెవలప్మెంట్ ప్రారంభ శిలాఫలకం మరియు ఐదు కోట్ల రూపాయలతో గోదావరిఖని వివిధ కాలనీలలో..23 కిలోమీటర్ల పరిధిలో రోడ్ల పునరుద్ధరణ శిలాఫలకలను ఆవిష్కరణ చేయడం జరిగినది. మూతపడిన మేడిపల్లి ఓపెన్ కాస్ట్ నందు,500 మెగావాట్ల సామర్థ్యం గల పంపుడ్ స్టోరేజీ పవర్ ప్లాంట్ నిర్మాణ ప్రతిపాదనల గురించి,స్థల పరిశీలన చేశారు.ఈ ప్రాజెక్టును టాటా కన్సల్టెంట్ సంస్థ ద్వారా.. పరిశీలన చేస్తున్నారు అని ఆయన తెలిపారు.వర్షాకాలం దృష్ట్యా ఉత్పత్తికి అంతరాయం కలగకుండా ఉండటానికి జీడీకి ఓసి-5 నూతన వాటర్ పంపుల ఏర్పాటు చేయడం జరిగిందని,వర్షపు నీటిని తొలగించుటకు ప్రణాళికలు చేయటం జరిగిందని, ఉత్పత్తికి అంతరాయం కలగకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. సమిష్టి కృషితో అందరం కలిసికట్టుగా ఆర్ జీ -వన్ ఏరియాకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించుకోవాలని జిఎం తెలిపారు.ఈ సంవత్సరం కంపెనీ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తిని కలిసికట్టుగా రక్షణతో ఉత్పత్తి చేసి కంపెనీ అభివృద్ధిలో అందరం భాగస్వామ్యం కావాలని జిఎం తెలిపారు.

## ఎల్లంపల్లి ప్రజెక్ట్ ముంపు ప్రాంతల్లో పర్యటించిన ఎమ్మెల్యే ఎమ్ ఎస్ రాజ్ ఠాకూర్



రామగుండం సెప్టెంబర్ 3,నిజం న్యూస్.పెద్దపల్లి జిల్లా: ఎల్లంపల్లి ప్రాజెక్ట్ సామ్యర్థం ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో తీరును పరిశీలించి,ప్రజలను అప్రమత్తం చేస్తూ.. అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అంతర్గాం మండలంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఏదైనా నష్టం జరిగి ఉంటే నా దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంతర్గామ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీ లు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధికి విరాళం



తొర్రూరు సెప్టెంబర్ 03(నిజం న్యూస్) రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాలు, వరదల కారణంగా అనేక కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. వరదబాధితుల సహాయార్థం మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఫౌండర్ సిరికొండ విక్రమ్ కుమార్ సంస్థ ప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి సహాయనిధికి రూ. 5000 విరాళం అందించారు. చెక్కును మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వినోద్ కుమార్ కి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం ఈ మంగళవారం నిలిపివేసి అట్టి మొత్తాన్ని వరద బాధితులకు సహాయార్థం వినియోగపడాలనే ఉద్దేశంతో తహశీల్దార్ కు అందించడం జరిగిందన్నారు.

# మానేరు బ్రిడ్జ్, కాల్వ శ్రీరాంపూర్ జరిగిన ప్రమాద సంఘటన ప్రాంతాలను సందర్శించిన సీపీ

### - అత్యవసరం పరిస్థితులలో తప్ప బయటకు రావద్దు

రామగుండం సెప్టెంబర్ 3, నిజం న్యూస్.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల పట్ల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి:పోలీస్ కమీషనర్ ఎం,శ్రీనివాస్ ఐపిఎస్ రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్,కాల్వ శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కూనారం గ్రామం చెరువు లో నిన్న జరిగిన మాత్స్య కారుడి గల్లంతు సంఘటన గురించి సీపీ చెరువు సందర్శించి అధికారులను అడిగి తెలుసుకోవడం జరిగింది.ఉసెన్మియా వాగు,గుంపుల వద్ద మానేరు వరద ఉధృతి ని డ్రోన్ కెమెరా ద్వారా పరిశీలించి,అత్యవసర పరిస్థితిలలో తీసుకోవాల్సిన ముందస్తు భద్రత చర్యలపై అధికారులకు పలు ఆదేశాలు,సూచనలు చేయడం జరిగింది.అదేవిధంగా కాల్వ శ్రీరాంపూర్ గ్రామ పంచాయతీ కారో బార్ గల్లంతైన మీర్జాపూర్ గ్రామ పరిధి కొత్తపల్లి నక్కల వాగు వద్ద నిన్న జరిగిన ప్రమాద ప్రాంతం ను సీపీ సందర్శించి సంఘటన గల వివరాలు ప్రజలను, అధికారులను అడిగి తెలుసుకోవడం జరిగింది.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల పట్ల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్, అధికారులకు సూచించారు. గుంపుల మానేరు బ్రిడ్జ్ పై ప్రమాదకరంగా ఉన్న సైడ్ సేఫ్టీ వాల్ ను మరమ్మత్తు చేపించాలని అధికారులకు సూచించారు.ఈ సందర్బంగా సీపీ మాట్లాడుతూ..ప్రజలు ఎవరుకూడా అత్యవసర



పరిస్థితులలో తప్ప బయటకు రావద్దని, ప్రయాణాలు చేయకూడదని సీపీ సూచించారు.వర్షాలతోవరద ప్రవహించే ప్రాంతాలలో,నదులు, కాలువలు,వంకలు, ప్రాజెక్ట్,జల పాతాల ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపారు. వరదల వలన ఇబ్బంది ఏర్పడిన సమయంలో రక్షణ చర్యలు చేపట్టేందుకు వెంటనే స్పందించి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా కాపాడడం కోసం శిక్షణ పొందిన సిబ్బంది తో పాటు ఒక వాటర్ బోటు,వివిధ రక్షణ పరికరాల ద్వారా కూడిన డిడిఆర్ఎఫ్ (డిస్టిక్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) పోలీసు టీమ్ ఎల్లపుడు అందుబాటులో ఉంచడం జరిగింది అని తెలిపారు.పలు చోట్ల లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు చేరడం,లో లెవెల్ బ్రిడ్జ్ లు మునిగి రహదారుల పై నుండి వరద ప్రవహించడం వలన రవాణా అన్ రాకపోకలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అన్నారు.ముంపునకు గురైన ప్రజలు ఎవ్వరూ అధైర్య పడవద్దని,నీటి ప్రవాహం ఉన్న వంతెనలు,రోడ్ల వద్ద రాకపోకలు నిలిపి వేయాలని ఆదేశించారు.అన్ని శాఖల అధికారుల సమన్వయంతో జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు.ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే పోలీస్ కంట్రోల్ రూం నెంబర్: 8712656597,స్థానిక పోలీస్ వారికీ లేదా డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసువారి సహాయం పొందాలని అన్నారు.భారీ వర్షాల, వరదల వలన ఎలాంటి ప్రాణ,ఆస్థి నష్టం లేకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సీపీ అధికారులను ఆదేశించారు.ప్రజలు, యువత అత్యవసరమైయితే తప్ప బయటకి రావద్దని ఉధృతంగా ప్రవహిస్తున్న నదులను పొంగిపొర్లుతున్న వరద నీటిని,జలపాతంలను, చెరువులను,వాగులను చూడటానికి బయటికి వచ్చి ప్రమాదాల బారిన పడవద్దని విజ్ఞప్తి చేశారు. సీపీ వెంట పెద్దపల్లి చేతన ఐపిఎస్,అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు,పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు,సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి,పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్,కాల్వ శ్రీరాంపూర్ ఎస్ఐ వెంకట్, పోత్కపల్లి ఎస్ఐ అశోక్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మహిళల భద్రతే షీ టీం ప్రధాన లక్ష్యం..

రామగుండం సెప్టెంబర్ 3,నిజం న్యూస్. ఇబ్బందులు ఎదురైతే షీ టీంను సంప్రదించాలి..మీ రక్షణ..మా బాధ్యత: పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్ రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిదిలోని మహిళలు,బాలికల, విద్యార్థిని విద్యార్థుల భద్రతే షీ టీం లక్ష్యంగా పనిచేస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.(ఐజీ )తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ లో రెండు షీ టీం బృందాలు పని చేస్తున్నాయని షీ టీం ఆధ్వర్యంలో వివిధ ప్రదేశాలలో,స్కూల్స్,కాలేజీ లలో ర్యాగింగ్/ఈవ్ టీజింగ్/పోక్సో/ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ /టి సేఫ్ అప్/ఆత్మహత్యలు/డ్రగ్స్ /బాల్య వివాహాలు/వరకట్నం చట్టాలపై, నూతన మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తునట్లు తెలిపారు.టీమ్ సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు తీసుకుంటారని,ఆన్లైన్, క్యూ ఆర్ కోడ్,వాట్సప్ ద్వారా కూడా స్వీకరిస్తారని తెలిపారు.మహిళలు, బాలికలపై ఆన్లైన్లో అసభ్యకర పోస్టులు పెట్టే సైబర్ నేరగాళ్లపై కూడా సైబర్,షీ టీమ్ సమన్వయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు.మహిళలు బాలికలు విద్యార్థులు షీ టీం సేవలు ఉపయోగించుకోవాలని సూచించారు. ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు.ఎవరైనా వేధించిన,రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా



మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన విద్యార్థినిలు, మహిళలు అత్యవసర పరిస్థితులలో రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీం నెంబర్: 6303923700కి కాల్ చేసి,వాట్సాప్ ద్వారా సందేశం పంపించి లేదా డయల్ 100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. ఆగష్టు నెలలో రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీం కి మొత్తం 09 పిర్యాదులు రావడం జరిగింది.అందులో 07 పిర్యాదులు పెద్దపల్లి మరియు మంచిర్యాల షీ టీం కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేయడం జరిగింది. 02 పిటిషన్ లు పెద్దపల్లి, మంచిర్యాల షీ టీం వారికీ వాట్సప్ ద్వారా ఫిర్యాదు చేయడం జరిగింది .01పిర్యాదుకు సంబందించి బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ కి తదుపరి విచారణ నిమిత్తం పంపించి విచారణ అనంతరం 01ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగింది.08 పిటిషన్ లో తల్లితండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో 57 షీ టీం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.అందులో పెద్దపల్లి జోన్ పరిదిలో -28,మంచిర్యాల జోన్ పరిదిలో -29 అదేవిధంగా 204 హార్ట్ స్పాట్స్ విజిట్ అందులో పెద్దపల్లి జోన్ పరిదిలో -114, మంచిర్యాల జోన్ పరిదిలో -90 మరియు డెకాయ్ ఆపరేషన్స్ నిర్వహించడం జరిగింది.

# రైతు రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్వో కార్యాలయం ఎదుట బిజెపి ధర్నా..

రామగుండం సెప్టెంబర్ 3, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా:కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం వెంటనే రైతు రుణ మాఫీ చేయ్యాలని డిమాండ్ చేస్తూ..స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ముందు రామగుండం బిజేపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఆద్వర్యంలో.. పెద్దేత్తున ధర్న కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ..ఎద్దు ఏడిసిన వ్యవసాయ,రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడ్డట్టు చరిత్ర లో లేదని అన్నారు.చెయ్యి గుర్తుకి ఓటు వేసిన పాపానికి అదే చేత్తో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందన్నారు.ఎలాంటి షరతులు లేకుండా..2 లక్షల వరకు రుణమాఫీ రైతులందరికీ చేస్తాం అని చెప్పి,ఇప్పుడు13 కొర్రీలు పెట్టీ తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని, దాదాపు 50లక్షల మంది అర్హులైన రైతులు ఉంటే 20లక్షల మందికి కూడా రుణ మాఫీ చేయలేదన్నారు.దేవుని నెత్తి మీద చెయ్యి పెట్టీ ఆగస్టు15 వరకు రుణమాఫీ చేస్తాం అని ఒట్లు వేసి ఇప్పుడు రైతుల కడుపు మీద కొట్టడం జరిగిందనీ గుర్తుచేశారు.బడ్జెట్ లో ఆర్భాటంగా 31,000 కోట్లు రూపాయలు పెట్టీ, అసలుకు వచ్చేసరికి కొసరు 17,000 కోట్లు రూపాయలు,మాత్రమే మాఫీ చేసాము అని ప్రభుత్వం చెప్తుంది.రైతులు అంటేనే కాంగ్రెస్ కి చిన్నచూపు.రుణమాఫీ లేదు,రైతు బంధు15,000 కాదు కనీసం 10వెలు కూడా అర్హులకు రావటం లేదని అన్నారు. రైతు పంట భీమా పథకం ఊసు లేదని, వడ్లకు క్వింటాల్ కి 500 బోనస్ ఇవ్వలేదని,ఇలా ప్రతి అంశం లో రైతుని మోసం చేయాలని కాంగ్రెస్ కంకణం కట్టుకున్నది అని తెలిపారు. కాంగ్రెస్






కేవలం హైడ్రా పేరు చెప్పి, హైదారాబాద్ చుట్టే తిరుగుతుందన్నారు.మరి మిగితా జిల్లాల ప్రజలు అంటే పట్టింపు లేదా? ఇది ప్రజా పాలన కాదు..దగా పాలన అని ఎద్దేవా చేసారు.తక్షణ చర్యలు తీసుకొని రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే,ఈ నిరసన కార్యక్రమాలు కాస్త ఉద్యమ కార్యాచరణగా రూపుదిద్దుకుంటాయి అని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో కందుల సంధ్య రాణీ,ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిడుగు కృష్ణ,బోడకుంట సుభాష్,కోమల మహేష్, కొండపర్తి సంజీవ్,బీజేపీ మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్,బాణాల స్వామి,కోడూరి రమేష్, గోపగాని నవీన్ గౌడ్,అందే రాజ కుమార్,బుంగ మహేష్,మామిడి వీరేశం,గుర్రం సురేష్,కన్నూరు భాస్కర్,కుర్ర రాజేందర్,ఈదునూరు చిరంజీవి,పల్లికొండ నర్సింగ్,తడగొండ నర్సయ్య,సిలివేరు అంజి,మాడ ప్రభాకర్ రెడ్డి,బోడకుంట మల్లేష్, బొడ్డు రాజమల్లు,లగిశెట్టి తిరుపతి,కందుల కిషన్,కొల్లూరి లచ్చన్న,రాజేష్ నాయక్,భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాల్లో పర్యటించిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు జంపన్న

ఏటూరునాగారం సెప్టెంబర్3 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: ములుగు జిల్లాలో గతంలో వరద ముప్పు గురి అయినా ప్రతాలను గత రెండు మూడు రోజులనుండి పడుతున్న వర్షం వలన ప్రజల ప్రస్తుత స్థితి గతి యోగక్షేమాలు తెలుసుకోవడానికి ఏటునగరం ,కొండాయి మాల్యాల ఐలాపూర్ చిన్నబైన పల్లి పలు గ్రామాలు సందర్శించి సుడిగాలి పర్యటలు చేస్తున్న భూక్య జంపన్న నాయక్ బీ ఆర్ స్ పార్టీ ములుగు జిల్లా నాయకులు.గతంలో 27/07/2023న వచ్చిన తుఫాన్ వల్ల తెలంగాణలో కొండాయి, మోరంచ గ్రామాలలో చాలా మంది వరద ఉధృతకు గల్లంతై కొంతమంది చనిపోయారు, కాంగ్రెస్ ప్రభుత్వం డిసెంబర్ 9న అధికారంలోకి వచ్చి వాగులకు శేంకుస్థాపన చేయడమే కానీ ఎటువంటి ఉపయోగం లేదు,కొండాయి, మల్యాల,ఐలాపూర్ వంటి గ్రామాలకు అనారోగ్యం తో వున్నవారు వైద్యం కొరకు జ్వరం వస్తే ఎటువెల్లాలో తెలియక జంపన్న వాగు దగ్గరికి వచ్చి బోటు తో వాగు దాటి హాస్పిటల్ కి వెళ్లే పరిస్థితి నెలకొంది కొందరు ప్రాణాలు పోయిన వాళ్లు కూడ ఉన్నారు, కొండాయి జంపన్న వాగుకు ఐరన్ బ్రిడ్జ అని 35లక్షలు నిలపాలు చేసారు జేబులు నిప్పుకున్నారు అవతల పడ్డారు..అప్పడి నుండి ఇప్పటివరకు మంత్రి సీతక్క వచ్చి జంపన్న వాగు వేలాడుతున్న,35లక్షల ఐరన్ బ్రిడ్జ్ ఎలాఉంది అని ఒక్కసారి కూడా వచ్చి చూడలేదు అంటే అధికారం ఉంటే ఒక్కలాగ అధికారం లేకుంటే ఒక్కలాగాన,ప్రతిపక్షంగా ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దనసరి సీతక్క ,మేము అధికారంలోకి వస్తే వరద ముప్పు ప్రతాల ప్రజలకుఇండ్లుకటిస్తాం,వాగులకు వంతెన నిర్మాణాలు చేపడతాం అని ఓట్ల ముందు బాగానే చెప్పారు గా ఎక్కడ ఏసిన గొంగడ్డి అక్కడే ఉంది, ఇదేనా ప్రజా పాలన అంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ప్రజలకు చేరేవరకు ప్రశ్నించే గొంతుకగా ప్రజల తరుపున ,రైతుల తరుపున ,ఉంటాం..అని భూక్య జంపన్న అన్నారుమోసం చేయడం కాంగ్రెస్ నాయకులకు వెన్నతో పెట్టిన విద్య ఆనాడు వరదల్లో మృతి చెందిన కుటుంబాలకు రూ.25 లక్షలు ఇవ్వాల్సిందేనని విరుచుకుపడిన మీరు నేడెందుకు రూ. 5 లక్షలే ఇస్తానంటున్నావ్ ?పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 30 వేలు ఇవ్వాల్సిందేనని ఉదరకొట్టిన నీ మంత్రి పొంగులేటి మాటలు గుర్తులేవా ముఖ్యమంత్రి ? మరి నేడెందుకు రూ. 10 వేలతో సరిపుచ్చుతున్నావ్ ?మాట తప్పం.. మడమ తిప్పం అనే ఊకదంపుడు ఉపన్యాసాలు తగ్గించి మాట మీద నిలబడడం నేర్చుకో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని భూక్య జంపన్న అన్నారు వర్షాల వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు నష్ట పరిహారం ప్రభుత్వం అందించాలి, ఇండ్లు కూలిపోయిన వారికి ఇండ్లు కంటించాలి, ప్రాణ



నష్టం జరిగిన వారిని గుర్తించి వారి కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని భూక్య జంపన్న డిమాండ్ చేశారుతమ వెంట కార్యకర్తలు నాయకులు రాజు గంగపుత్ర , గణేష్ రెడ్డి , ఎంపెల్లి రాజు సర్వేషర్ ,శ్యామ్ రవి కిషోర్ తదితరులు ఉన్నారు.

# సీరోల్ ఎస్సై నగేష్ ను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి



సిరోల్,నిజంచెపుతాం,సెప్టెంబర్, 03: భారీ వర్షం ధాటికి మరిపెడ మండలంలోని సీతారాం తండాను వరద ముంచెత్తింది.దీంతో సమాచారం అందుకున్న సీరోల్ ఎస్సై నగేష్ తన సిబ్బందితో వెళ్ళి ప్రజలను ఎత్తైన ప్రదేశంలోకి తరలించడంతో పాటు ఓ వృద్ధురాలిని స్వయంగా ఎస్సై జోలె కట్టి ఎత్తుకొని వెళ్ళారు.ఈ క్రమంలో ఎస్సై చూపిన ప్రతిభ,ధైర్య సాహసాలకు ఎస్సై నగేష్ ను సీఎం రేవంత్ రెడ్డి శాలువాతో సత్కరించి అభినందించారు.

# మెడికల్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

**- మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య**
**- కమిషనర్ శాంతి కుమార్**



తోరూర్ సెప్టెంబర్ 03(నిజం న్యూస్)విష జ్వరాలు ప్రబలుతున్నందున ప్రతి ఒక్కరు మెడికల్ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య కమిషనర్ శాంతి కుమార్ అన్నారు. మంగళవారం ఆరో వార్డ్ యందు వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి తో కలిసిమెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి ముందల నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు ఇంట్లో డ్రమ్ములలో కూలర్లలో నీటి తొట్ల యందు నీరు నిలువ లేకుండా ఎప్పటికప్పుడు రిఫ్రెష్ చేయాలన్నారు. సీజనల్ వ్యాధులు డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా వ్యాధులు రవళి ప్రమాదం ఉన్నందున ప్రతి ఒక్కరు జాగ్రత్తలు వహించాలని జ్వరం వచ్చినట్లు అనిపిస్తే అశ్రద్ధ చేయకుండా దగ్గరలో ఉన్న హాస్పిటల్కు వెళ్లి పరీక్షలు చేయించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో మేనేజర్ కట్ట స్వామి. డాక్టర్ మహేష్. వార్డ్ ఆఫీసర్ పట్టాభి. శ్రీను.ఏఎన్ఎం అనురాధ ఆశా వర్కర్లు లత. సుజాత. సమ్మక్క. శోభ. కోమలత. విజయ. తదితరులు పాల్గొన్నారు.

# సినిమా పోస్టర్ ను ఆవిష్కరించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 3(నిజం న్యూస్ ) నర్సంపేట పట్టణానికి చెందిన ఉ వ ం వ ం వే ం శ్వ ర్ దర్శకత్వంలో, ప్రొడ్యూసర్ గా ఎడ్ల రవితేజ కాంబినేషన్ లో నిర్మించిన చిత్రం లాస్ట్ డ్రైవ్ విత్ ఫస్ట్ క్రష్ సినిమా పోస్టర్ ను ఆవిష్కరించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో మంది యువకులలో అనేక రంగాలలో టాలెంట్ ఉన్నా, వారిని ప్రోత్సహించే వారు లేక వారి ట్యాలెంట్ బయటికి రావడం లేదు అని వారు అన్నారు.నర్సంపేట నియోజకవర్గంలో ఎవరికైతే ఏ రంగంలో ట్యాలెంట్ ఉందో వారిని ప్రోత్సహించి వారికి అండగా ఉంటామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.

# ఆర్టిఐ జాతీయ ప్రధానకార్యదర్శి చంటి ముదిరాజ్ కు డాక్టరేట్



చెన్నారావుపేటరిపోర్టర్ సెప్టెంబర్ 3(నిజం న్యూస్ )సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ కు డాక్టరేట్ అదే విధంగా జాతీయ ఉపాధ్యక్షురాలు సుర స్రవంతికి అంబేద్కర్ ఎక్సలెంట్ అవార్డులు అందుకున్న సందర్భంగా వరంగల్ జిల్లా అధ్యక్షుడు కాట కుమారస్వామి జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నెం వీరేందర్ రెడ్డిలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సామాజిక కార్యక్రమాలలో వారు చేసిన సేవలను గుర్తించిన స్ప్రింగ్ యూనివర్సిటీ టెక్సాస్ యు.ఎన్.ఎ విశ్లేషించి గౌరవప్రదంగా వారికి అవార్డులు హైదరాబాదులో అందజేయడం సంతోషకరంగా ఉందన్నారు. అవార్డులు అందుకున్న చంటి ముదిరాజ్ మరియు సూర స్రవంతి లకు వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా యూత్ కన్వీనర్ సాదబోయిన రాజు జిల్లా ఉపాధ్యక్షుడు మల్లాడి వీరారెడ్డి నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ జాటోత్ యాకూబ్ జిల్లాల నియోజకవర్గాల ఇన్చార్జి కూస సుదర్శన్ నర్సంపేట మండల అధ్యక్షుడు కట్ల మోహన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి నూనె అశోక్ చెన్నారావుపేట మండల ప్రధాన కార్యదర్శి చెలుకల పెల్లి రాజు దుగ్గొండి మండల అధ్యక్షుడు గూడెపు అమరేందర్ ప్రధాన కార్యదర్శి దార కుమారస్వామి నెక్కొండ మండల అధ్యక్షుడు జాటోత్ అనిల్ నాయక్ ప్రధాన కార్యదర్శి భానోత్ రాము నల్లబెల్లి మండల అధ్యక్షుడు సుదర్శన్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# నిత్యవసర సరుకులు అందించిన అధికారులు

ఏటూరునాగారం(తాడ్వాయి)సెప్టెంబర్3 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:భారీ వర్షాల కారణంగా పడిగాపూర్ ఏలుబాక జలదిగ్బంధం ఉన్నందున నిత్యవసర సరుకులు, జ్వరాల బారిన పడిన వారికి వైద్యం అందించనైనదని మండల స్పెషల్ ఆఫీసర్ డి.ఎం. అండ్ హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్, రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు, సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల ప్రకారం పడిగాపూర్, ఏలుబాక జలదిగ్బంధం గ్రామాలను సందర్శించడం జరిగినదని మండల ప్రత్యేక అధికారి డా. అప్పయ్య తెలిపారు.ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ ఈరోజు ఉదయం ఏడు గంటలకే పడిగాపూర్ ఏలుబాక గ్రామాలకు వెళ్లి , గ్రామస్తులు అందరితో సమస్యల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. గ్రామస్తులు ముఖ్యంగా రవాణా సౌకర్యం బాగా లేనందున నిత్యావసర సరుకులు, కానీ, అనారోగ్య సమస్యలు ఏర్పడినప్పుడు గానీ, ఇబ్బంది అవుతుందని అలాగే కొంగలమడుగు బ్యాక్ వాటర్ రోడ్డుపైకి రావడం వలన రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని, గ్రామంలో ఒక చింత చెట్టు ఎప్పుడు కూలుతుందో తెలియదనే భయం ఉందని, ఈజీఎస్ డబ్బులు పోస్టాన్పోస్ట్ మ్యాన్ సరిగా ఇవ్వడం లేదని మండల టీంనకు గ్రామస్తులందరూ తెలపడం జరిగింది.రవాణా సౌకర్యం కల్పించడానికి గౌరవ మంత్రివర్యులు ఇటీవలే మొదట వర్షాలు వచ్చినప్పుడు చింతల్ క్రాస్ వద్దకు వచ్చినప్పుడు బ్రిడ్జి మంజూరు అయ్యిందని స్వయంగా ప్రకటించడం జరిగిందని బ్రిడ్జి నిర్మించడం ఎమర్జెన్సీ కాదని అయినప్పటికీ మీ కోరిక నెరవేరుతుందని తెలపడం జరిగింది. మిగతా మూడు విషయాలు అనగా రోడ్డు పైకి వచ్చిన కొంగలవాగు నీటిని తొలగిస్తామని , చెట్టు



కొట్టించడం లాంటి సమస్యలన్నింటినీ ఈరోజే తీరుస్తామని ప్రజల్ని ఉద్దేశించి మాట్లాడడం జరిగింది.ఎట్టి పరిస్థితుల్లో ప్రజలు భయభ్రాంతులకు గురి కావద్దని ఎమర్జెన్సీ ఉంటే జ్వరాలు రావడం వాంతులు ఇటువంటి వాటిని త్వరిత గతిన తీర్చవచ్చని ప్రజలకు చెప్పడం జరిగింది. అదేవిధంగా ఈరోజు కొడిశెల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులచే మెడికల్ క్యాంపు కూడా నిర్వహించి దాదాపు 237 మందిని పరీక్షించగా అందులో 32 మందికి జలుబు దగ్గు మరియు జ్వరం ఉన్నట్లు గుర్తించి అందరికీ మలేరియా ఆర్డిటి మరియు డేంగి ఆర్డిటి, పది మందికి పరీక్షలు నిర్వహించడం జరిగింది. కానీ ఎవరికి మలేరియా ఉన్నట్లుగానే డెంగీ ఉన్నట్లుగానే నిర్ధారణ కాలేదని, వచ్చిన




ప్రతి జ్వర%శీ%, డెంగీ కాదు కాబట్టి వైరల్ ఫీవర్ రావడానికి కారణం అయిన దోమలను పుట్టకుండా చేయాలని, ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని దోమ తెరలను పగలు రాత్రి పడుకునేటప్పుడు తప్పకుండా వాడాలని ఇండ్లలో నీరు నిల్వ ఉంచే గోలాలను తొట్లను డ్రమ్ములను ప్రతి మూడు నుండి నాలుగు రోజులకు నీతిని పడబోయాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రవీందర్, ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, ఎంపీ ఓ శ్రీధర్ రావు, సెక్రెటరీ ధర్మేందర్, గ్రామపంచాయతీ సిబ్బంది ఊరు పెద్దలు కాక లింగయ్య కృష్ణ ఐలయ్యలు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగికి కలెక్టర్ సన్మానం






స్టేట్ బ్యూరో సెప్టెంబర్ 03 (నిజం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యొక్క సమగ్ర స్వరూపం అనే పుస్తకం ఆవిష్కరణ జరిగింది ఈ పుస్తకావిష్కరణలో నేను రాసిన వ్యాసం గిరిజన జాతి ముద్దుబిడ్డ కోయ భాషలో సంగీత కళాకారుడు పద్మశ్రీ 2022 అవార్డు గ్రహీత సకిన రామచంద్రయ్య కళాకారుడు గురించి ఆర్టికల్ వ్రాయడం జరిగింది నేను రాసిన వ్యాసం ఈ పుస్తకంలో అచ్చు వేయబడింది. గిరిజన జాతి గురించి కోయ భాష గురించి ఆ భాషలో ఉన్న సంగీతం గురించి వాయిద్యం గురించి తరతరాలుగా వారి యొక్క సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుంటూ వచ్చిన రామచంద్రయ్య గురించి, ఆసియా ఖండంలోని అతిపెద్ద గిరిజన పండుగ అయినటువంటి సమ్మక్క సారాలమ్మ జాతరలో ముందుండి డోలు వాయిద్యాలు వాయించుకుంటూ కోయ భాషలో పాటలు పాడినటువంటి సకిన రామచంద్రయ్య గురించి వ్రాసినందుకు నన్ను జిల్లా కలెక్టర్ సన్మానం చేయడం జరిగింది. నాకు ఈ అవకాశం కల్పించిన పుస్తక రచయిత కమిటీ కన్వీనర్ ప్రభాకర్ చార్యులు మరియు కమిటీ మెంబర్ కసుపు వెంకటరమణ లకు కృతజ్ఞతలు.

# బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను బూచిగా చూపి , ప్రజా సమస్యలను విస్మరించవద్దు

నర్సంపేట టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 3(నిజం న్యూస్ ) గత బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను బూచిగా చూపి ప్రజాసమస్యలను విస్మరించడం తగదని ఎం సిపిఐ (యు ) వరంగల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పెద్దార పు రమేష్ అన్నారు .మంగళవారం రోజున ఎం సిపిఐ (యు ) నర్సంపేట మండల కమిటీ సమావేశం పట్టణంలోని స్థానిక ఓంకార్ భవన్ లో అనుమల రమేష్ అధ్యక్షతన జరిగింది .ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ , రాష్ట్రంలో ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని , రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ రైతులకు పూర్తిగా అందలేద న్నారు.మరోవైపు గ్రామాల్లో ప్రజలు తీవ్రమైన జ్వరాలతో ఇబ్బందులు పడుతున్న , ప్రభుత్వం పట్టించుకోవడంలేదని డెంగ్యూ , మలేరియా , టైఫాయిడ్ జ్వరాలతో ప్రజలు బాధపడుతున్నారని , గ్రామాల్లో ఇప్పటివరకు హెల్త్ క్యాంపులు నిర్వహించకుండా ప్రజల ప్రాణాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతుందని ఆరోపించారు .రైతు రుణమాఫీ పూర్తిగా అమలు చేయకపోగా , మరోవైపు పెట్టుబడికి రైతులకు బ్యాంకు రుణాలు కూడా ఇవ్వడం లేదని అన్నారు .గత ప్రభుత్వాల మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం , మాటలతో కాలయాపన చేస్తూ , కాలం వెళ్ళదిస్తుందని విమర్శించారు .ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే ఎం సిపిఐ ( యు ) ఆధ్వర్యంలో భవిష్యత్తులో ప్రజా ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతామని హెచ్చరించారు




.గ్రామస్థాయిలో నెలకొన్న ప్రజా సమస్యలపై , ఎంసీపీఐ ( యు ) డివిజన్ వ్యాప్తంగా పోరుబాట కార్యక్రమా నికి మండల కమిటీలో నిర్ణయం తీసుకున్నామని ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లో ఎండగడతామన్నారు .ఈ సమావేశంలో ఎం సి పిఐ (యు ) రాష్ట్ర కమిటీ సభ్యురాలు కామ్రేడ్ వంగల రాగసుధ ,పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి ,జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం ,ఏ ఐ సి టి యు జిల్లా అధ్యక్షులు ఎండి మా షూ క్ ,విద్యార్థి సంఘం మహిళా విభాగం కన్వీనర్ గణిపాక బిందు ,తదితరులు పాల్గొన్నారు .

# అత్యవసర వాహనాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎగ్జిక్యూటివ్ మేనేజర్

ఏటూరునాగారం (వెంకటాపురం) సెప్టెంబర్3 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: ములుగు జిల్లా మారుమూల ఏజెన్సీ మండలం వెంకటాపురం మండల వ్యాప్తంగా అత్యవసర సేవలు అందిస్తున్న 108 అంబులెన్స్,102 అమ్మఒడి వాహనాలను మంగళవారం రోజున జిల్లా ఎమర్జెన్సీ మేనేజ్మెంట్ ఎగ్జిక్యూటివ్ చంద్రశేఖర్ ఆకస్మిక తనిఖీ చేసి సిబ్బందికి వానాకాలం సీసనల్ వ్యాధుల పట్ల పలు సూచనలు చేసి అత్యవసర సేవలకై ఎల్లవేళలా తక్షణమే స్పందించాలని ఆదేశించారు. అనంతరం అంబులెన్స్ లో రోడ్డు ప్రమాదాలకు,జ్వరం, విష పురుగు కాటులకు, పురుగుల మందుకు,శ్వాస, సుఖ ప్రసవాలకు కావాల్సిన పరికరాలు అందుబాటులో ఉంచుతున్నారా లేదా,కాలపరిమితి అయిన మందులు ఉంచకూడదని ప్రాణవాయువైన ఆక్సిజన్ సిలిండర్లు ఉండాలని, ప్రమాద బాధితుల నుండి వచ్చే సమాచారం చేరగానే హుటాహుటిన వెళ్లి క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించడానికి సిద్ధంగా ఉండాలనిఆదేశించారు.అనంతరం సిబ్బందికి,వాహన రికార్డులను తనిఖీ చేసి వాహనాలను ఎప్పటికి శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.గర్భిణీ స్త్రీలకు సేవలకు అతి చేరువలో ఉండాలని,ప్రతి నెల చెకప్ లకు మండల,జిల్లా స్థాయి ఆసుపత్రులకు తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉండి సురక్షితంగా చేర్చాలని 102 సిబ్బందికి సూచించారు.



ఆసుపత్రుల నుండి డిశ్చార్జి అయిన బాలింతలను వారి గమ్య స్థానాలను చేర్చడంలో జాగ్రత్త వహించాలని ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ తనిఖీల్లో వెంకటాపురం అంబులెన్స్ సిబ్బంది ఈ ఎమ్ టి ప్రవీణ్, పైలట్ కృష్ణ,102 క్యాప్టెన్ రాము,సందీప్ ఉన్నారు.

# రోడ్డు రిపేరు చేయాలని వామపక్షాల నిరసన...



**- వామపక్ష పార్టీల నాయకుల డిమాండ్...**

తొర్రూర్ సెప్టెంబర్ 03(నిజం న్యూస్)తోరూరు నుండి నర్సంపేట వైపు వేళ్ళు రోడ్డు అమ్మపురం కాల్వర్టు తెగి రాకపోకలు నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వామపక్ష నాయకులు ఆరోపణ చేస్తూ రోడ్డు పై నిరస తెలియజేశారు.గత నాలుగు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలతో తొర్రూరు నర్సంపేట రోడ్డు యుద్ధ ప్రాతిపదికన తాత్కాలిక మరమ్మతులు చేయాలని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు, సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బోల్ల%శీ% అశోక్ లు డిమాండ్ చేశారు. వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో అమ్మాపురం గ్రామం వద్ద తెగిన ప్రధాన రోడ్డు కల్వర్టు వద్ద నేడు నిరసనను తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తొర్రూర్ నర్సంపేట ప్రధాన రహదారి తెగి నాలుగు రోజులైనా తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టడంలో మండల అధికారులు తీవ్ర నిర్లక్ష్యాన్ని వహిస్తున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జోక్యం చేసుకొని రోడ్డు తాత్కాలిక మరమ్మతులు చేసి బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారులు గంభీర ప్రకటనలతో కాలయాపన చేయటం కాకుండా తాత్కాలిక మరమ్మత్తులు చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా రోడ్లను మరమ్మత్తులు చేసి రవాణా సౌకర్యాన్ని పునరుద్ధరించాలని కోరారు. అనంతరం వరద తో దెబ్బ తిన్న వరి , మొక్కజొన్న పంటలను బాధిత రైతులతో కలిసి పరిశీలన చేయడం జరిగింది. పంట దెబ్బతిన్న రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి ఆహార పంటలకు 30 వేలు, వాణిజ్య పంటలకు 50 వేలు నష్టపరిహారాన్ని అందించాలని అన్నారు. పంట నష్టపోయిన రైతాంగానికి అప్పులను రద్దుచేసి కొత్త అప్పులను వెంటనే ఇవ్వాలని వారు కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ఓమ బిక్షపతి, సిపిఎం మండల కార్యదర్శి ఎండి యాకుబ్, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మండల నాయకులు గజ్జి యాకయ్య, గణపురం లక్ష్మణ్, కొత్త వెంకట్ రెడ్డి, కిరణ్ కుమార్, జిలకర పరుశరాములు, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బి. ఆర్.ఎస్. పార్టీ మాజీ మంత్రులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**-బి ఆర్ ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు:తాత గణేష్.**



బయ్యారం:సెప్టెంబర్. 03.(నిజం చెపుతాం )ఖమ్మం వరద బాధిత కుటుంబాలను పరామర్శించి,వారిలో మనో ధైర్యాన్ని కల్పించటానికి మంగళవారం ఖమ్మం వచ్చిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు హారీష్ రావు,మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి,సబితా ఇంద్రారెడ్డి, పువ్వాడ. అజయ్ కుమార్, మాజీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు నామా నాగేశ్వరావు లపై కాంగ్రెస్ గుండాల దాడిని బి ఆర్ ఎస్ మండల పార్టీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ పార్టీ మండల అధ్యక్షులు తాత గణేష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ముగ్గురు కాంగ్రెస్ మంత్రులు ఉండి కూడా వరద బాధితులకు సహాయం చేయలేక, ప్రజలకు ధైర్యం చెప్పడానికి వచ్చిన మా నాయకులపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దాడిచేయడం సిగ్గుమాలిన చర్య అని,సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే మా మంత్రులకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.ఇలాంటి చర్య పిరికి పందల చర్య అని, జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి కూడా వరద బాధితులకు ఏం చేయలేక మా నాయకులపై ఈ దాడి చేశారని,వరద బాధితులను పరామర్శించి మనోధైర్యం ఇవ్వడానికి వచ్చిన బి అర్ ఎస్ నాయకులపై దాడీ చేస్తుంటే స్పందించని కాంగ్రెస్ పెద్దలు సిగ్గుపడాలని,బి ఆర్ ఎస్ నాయకులు ప్రజల్లోకొస్తే కాంగ్రెస్ పతనం ప్రారంభమవుతుందన్న అభద్రతా భావంతోనే కాంగ్రెస్ గుండాలు దాడి చేశారని, భవిషత్ లో కాంగ్రెస్ పతనం ప్రజాక్షేత్రంలో ప్రజలే బుద్ధి చెప్పుతారని,ఇటువంటి దాడులు చేస్తూ మాది ప్రజాపాలన అని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని వారు ఘాటుగా స్పందించారు,ఇటువంటి చర్యలను మేధావులు,విద్యార్థులు,ప్రజలు ఖండించాలని విజ్ఞప్తి చేశారు.

# భారీ వర్షానికి నష్టపోయిన బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

**– కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్ర గౌడ్.**

కురవి,నిజంచెపుతాం,సెప్టెంబర్,3:కురవి మండలంలోని మోదుగులగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో భారీ వర్షానిక నష్టపోయిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వ అధికారులు ఎంపీడీవో కె.వీరబాబు,ఎం.పీ.ఓ,మహమ్మద్ గౌస్,కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్,మండల నాయకులు శ్యామల శ్రీనివాస్,గ్రామంలోని ఎడతెరిపిలేని వర్షానికి నష్టపోయిన కుటుంబాలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది.అతి భారీ వర్షాల వల్ల కొన్ని ఇండ్లు కూలిపోయి మరికొన్ని కూలడానికి సిద్ధంగా ఉన్నట్లు,అధికారులు పర్యవేక్షణ చేసి తగు జాగ్రత్తలు గ్రామ ప్రజలు సూచించాలన్నారు. సురక్షితమైన స్థావరాలకు బాధ్యత కుటుంబాలను పంపించడం జరిగింది.

## మరో సారి తన మానవతా దృక్పథం చాటుకున్న సామాజిక కార్యకర్త కర్నె రవి బృందం



భద్రాచలం సెప్టెంబర్ 3 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లామణుగూరు: మరో సారి తన మానవతా దృక్పథం చాటుకున్న సామాజిక కార్యకర్త కర్నె రవి బృందంమణుగూరు పట్టణం లో నివాసం ఉండే ఆక్సిడెంట్ అయినా వ్యక్తి కి చాపల మార్కెట్ లో నివాసం ఉండే హైమ్మద్ ఓ మైబెల్లి నిత్యావసర సరుకులు 25 కేజీ ల బియ్యం, అందచేసిన కర్నె రవి మరియు సమితిసింగారం లో నివాసం ఉండే క్రాంతి కుమార్ కు క్యాన్సర్ తో బాధపడుతున్నారు వారికీ నిత్యావసర సరుకులు, 25కేజీ బియ్యం అందాచేసి వారికీ ఎల్లాంటి ఆపద ఉన్న మేము ఆదు కుంటాము అని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమం లో కర్నె రవి మరియు మట్టపల్లి సాగర్ యాదవ్,లింగాల . వెంకట్, సురేందర్ పటేల్, దాచేపల్లి శ్రీనివాస్, ఊసికల నాగేందర్ మొదలగు వారు పాలుగోన్నారు

## జనావాసాల మధ్య "సెల్ టవర్ నిర్మాణం"నిలుపుదల చేయాలి

**- స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మరియు అధికారులకు కాలనీవాసుల వినతి**

**- స్పందించిన ఎమ్మెల్యే. తక్షణమే టవర్ పనులు ఆపాలని అధికారులకు ఆదేశాలు**






భద్రాచలం సెప్టెంబర్ 3( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:జనావాసాల మధ్య నిర్మించే సెల్ టవర్ ను తక్షణమే నిలుపుదల చేయాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అధికారులను ఆదేశించారు. భద్రాచలం పట్టణంలోని జగదీష్ కాలనీ లో సెల్ టవర్ నిర్మించేందుకు సెల్ కంపెనీ వారు ప్రయత్నించడంతో స్థానిక ప్రజలు సెల్ టవర్ నిర్మాణం ఆపాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకు మరియు మండల తహసిల్దారు కు, గ్రామపంచాయతీ ఈవోకు వినతి పత్రం అందించడం జరిగింది. స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు బాధితుల సమక్షంలోనే గ్రామపంచాయతీ ఈవో కు ఫోన్ చేసి తక్షణమే సెల్ టవర్ పనులను నిలిపివేయాలని ప్రజల సమ్మతి లేకుండా ఎటువంటి నిర్మాణాలు చేపట్ట వద్దని హెచ్చరించారు.ప్రజల అనుమతి లేకుండా సెల్ టవర్ నిర్మాణం చేపట్టవద్దుసిపిఎం డిమాండ్.జగదీష్ కాలనీలో సెల్ టవర్ నిర్మించేందుకు సెల్ కంపెనీ వారు ప్రయత్నిస్తున్నారని,తక్షణం టవర్ నిర్మాణం పనులను నిలిపివేయాలని లేకుంటే ప్రజా ఆందోళన నిర్వహిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి లు హెచ్చరించారు. స్థానిక ప్రజల సమ్మతి లేకుండా 80 అడుగుల ఎత్తు సెల్ టవర్ నిర్మాణం కు పూనుకోవడం దారుణమని అన్నారు. పేదలు మధ్యతరగతి ప్రజలు నివాసముంటున్న సెల్ టవర్ నిర్మించడం వల్ల సెల్ టవర్ రేడియేషన్ ద్వారా వచ్చే అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారని అన్నారు. 80 అడుగుల ఎత్తు నిర్మించే సెల్ టవర్ గాలి దుమ్ములకు కూలిపోతే చుట్టూ ఉన్న గృహాలపై పడే ప్రమాదం ఉందని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. అందుకోసం స్థానిక ప్రజల అనుమతి లేకుండా సెల్ టవర్ నిర్మాణం చేపట్ట రాదని అన్నారు. స్థానిక ప్రజలకు అండగా నిలబడి పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జగదీష్ కాలనీ ప్రజలు అంబోజిరత్నం, నాగమణి, బోడమని,గడ్డంశివ,హరీష్,మహేష్,శంకర్,లక్ష్మి,ముత్యం,సుశీల, కనక రత్నం,ప్రియాంక, వసంత, మంగ, ముత్యాలు, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## జలమయమైన మణుగూరు పలు ప్రాంతాలను పర్యటించిన బీజేపీ నాయకులు బాలరాజు లింగంపల్లి రమేష్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ సెప్టెంబర్ 3 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో ఇటీవల సంభవించిన భారీ వర్షాల కారణంగా కట్టువాగు ఉదృతంగా ప్రవహించి కట్టువాగు ఉప్పొంగడం కారణంగా కట్టువాగు పరిసర ప్రాంత ప్రజల ఇళ్లలోకి నీరు చేరి నిత్యవసర వస్తువులు పూర్తిగా తడిసిపోవడం జరిగింది కట్టు వాగు చుట్టుపక్కల ప్రాంతాలు పూర్తిగా బురదమయం కావడం జరిగింది .ఖాదర్ షాప్ వెనక గల ఇందిరా నగర్ కాలనీనీ భారతీయ జనతా పార్టీ నాయకులు పోడియం బాలరాజు సందర్శించడం జరిగింది వరద బాధితులతో మాట్లాడి వేణు వెంటనే మణుగూరు మున్సిపాలిటీ కమిషనర్ గారితో చేరవారిలో మాట్లాడి వెంటనే బురద భయం గా ఉన్న రోడ్లన్నీ వెంటనే శుభ్రపరచాలని బాధితులకు అత్యవసరంగా భోజనాలు అందించాలని చెప్పడం జరిగింది అదేవిధంగా వరద ప్రభావిత ప్రాంతాలైన సుందర నగర్. లెనిన్ నగర్ .వినాయక నగర్ .శ్రీశ్రీ నగర్ .కుంకుడు చెట్ల బజార్. కాళీమాత ఏరియా. గాంధీనగర్. గ్రామ బాధితులను వెంటనే ఈ ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులందరికీ 20 వేల రూపాయల నష్టపరిహారం ప్రకటిస్తూ వారికి నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను కూడా అందించాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు భోగి చంద్రావు. జిల్లా కార్యదర్శి ముత్యాల వెంకటేశ్వరరావు. జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు చిర్రా సరస్వతి. నియోజకవర్గ కన్వీనర్ పున్నం బిక్షపతి. మండల పట్టణ అధ్యక్షులు కుంజా రామకృష్ణ. లింగంపల్లి రమేష్ . మండల ప్రధాన కార్యదర్శి పట్టా బిక్షపతి. అడ్వకేట్ కామసాని మధుసూదన్. గనిబోయిన శ్రీను. శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

# పారిశుధ్యం పరిశుభ్రత అంటే ఇదేనా










**- మేజర్ పంచాయతీ ఇలా ఉంటే ఎలా?**

**- సంతలో మరుగుదొడ్డి సదుపాయాలు లేక మహిళల అవస్థలు**

**- పంచాయితీ అధికారులు పట్టించుకోరా?**

చర్ల సెప్టెంబర్ 3 (నిజం న్యూస్ ) అన్ని పంచాయతీ కార్యాలయాలకు ఆదర్శంగా నిలవాల్సిన మేజర్ పంచాయతీ కార్యాలయం లోని పక్కన ఉన్న కాంప్లెక్సులు అపరిశుభ్రంగా దర్శనం ఇస్తోంది.సంత నిర్వహకుల వద్ద క్రమం తప్పకుండా పన్నులు వసూలు చేసి అధికారులు కాంప్లెక్స్ ల పరిసరాల పరిశుభ్రతను మాత్రం గాలికొదిలేశారు.కనీసం టాలెంట్స్ వంటి నిత్య అవసరమైన వాటి పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ప్రతి ఆదివారం చర్ల లో జరిగే వారాంతం సంతకు పరిసర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలివస్తుంటారు.ఇలాంటి సందర్భాల్లో అత్య అవసరమైన టాయిలెట్స్ ఉండాలి కాని అపరిశుభ్రతతో మేజర్ పంచాయతీ పరిధిలోని టాయిలెట్స్, బాత్రూం దుర్వాసన వెదజల్లుతున్నాయి... కనీసం సంత జరిగే ప్రాంతం వరకైనా టాయిలెట్స్ శుభ్రపరచాలని ప్రజలు కోరుతున్నారు.నెలవారిగా పంచాయతీకి ఆదాయం మార్గగా వేలాది రూపాయలు తెచ్చే పెడుతున్న ....కాంప్లెక్స్ ల పట్ల నిర్లక్ష్యం ఏంటని ప్రశ్నిస్తున్నారు..

## కార్మికుల సంక్షేమ పథకాలు ఎత్తివేసే కుట్ర ను తిప్పికొట్టండి

**- సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ జె రమేష్**

**- సంక్షేమ పథకాల అమలును ఇన్సురెన్స్ కంపెనీలకు అప్పగించే టెండర్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ లేబర్ ఆఫీస్ ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా**




భద్రాచలం సెప్టెంబర్ 3 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లారాష్ట్రం లో సంక్షేమ బోర్డు ద్వారా అమలవుతున్న పథకాలను ఇన్స్ రెన్స్ కంపెనీలకు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన టెండర్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బిల్డింగ్ అదర్ కనస్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు పట్టణ కమిటీ ఆద్వర్యం లో కార్మిక శాఖా అధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు జాకీర్ అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ.జె.రమేష్ మాట్లాడుతూ 1996 కేంద్ర చట్టం ద్వారా ఏర్పడిన రాష్ట్ర సంక్షేమ బోర్డు లను నీరు గార్చడానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు కొనసాగింపే రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ బోర్డు ద్వారా అమలు జరుపుతున్న పథకాలను ఇన్స్ రెన్స్ కంపెనీల కు అప్పగించడం తప్ప మరొకటి కాదన్నారు.రాష్ట్రం లో 25 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులుంటే 15 లక్షల మంది కార్మికులను మాత్రమే రెన్యువల్ చేశారని అన్నారు.సంక్షేమ బోర్డు లో ఉన్న కార్మికుల క్లెయిమ్ లు భారీగా పెండింగ్ లోఉన్నాయని,వాటికి కేటాయించిన బడ్జెట్ ని రాష్ట్ర ప్రభుత్వం వేరే అభివృద్ధి పనులకు మళ్లించిందని అన్నారు.పెండింగ్ లో క్లెయిమ్ లను పరిష్కరించమని కార్మికులు,యూనియన్ లు డిమాండ్ చేస్తుంటే,వాటిని పరిష్కరించకపోగా,సంక్షేమ బోర్డు ద్వారా అమలు జరుపుతున్న పథకాలను ఇన్స్ రెన్స్ కంపెనీలకు ఇవ్వడం అని అంటే ప్రభుత్వం తన బాధ్యతల నుండి తప్పుకోవడం తప్ప మరొకటి కాదన్నారు.సంక్షేమ బోర్డు లోని 1350 కోట్లను దారి మళ్లించి,కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందని అన్నారు.సంక్షేమ బోర్డు సలహా మండలిని ఏర్పాటు చేయకుండా,కార్మిక సంఘాల భాగస్వామ్యం చేయకుండా ప్రభుత్వం ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందని అన్నారు.సంక్షేమ పథకాల అమలు బాధ్యత ఇన్స్ రెన్స్ కంపెనీలకు అప్పగిస్తే చిన్న చిన్న కారణాలతో క్లెయిమ్ లను తిరస్కరించే పరిస్థితి ఉండటమే కాక అడ్డగోలుగా షరతులు పెట్టి కార్మికులకు పథకాలు వర్తించకుండా చేసే పరిస్థితి వస్తుందని అన్నారు సిఐటియుకన్వీనర్.యం.బీ.నర్సారెడ్డిమాట్లాడుతూ సిఐటియు నాయకత్వం లో పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డు ని కాపాడుకోవడానికి సమర శీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ప్రమాద మరణం 6 లక్షల 30 వేల రూపాయలు నుండి 5 లక్షలకు తగ్గించే ప్రతిపాదన టెండర్లలో ఉన్నదని,వివాహం,ప్రసవాతి,సహజ మరణం,పెన్షన్,స్కాలర్ షిప్ లు,గృహ వసతి,అడ్డాలలో సౌకర్యాలు కల్పన వంటివి ఎండమావిలాగా మారిపోయే పరిస్థితి వస్తుందని అన్నారు.గత రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మోటార్ సైకిల్ పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం ఇతర పథకాలకు మళ్లించిన సంక్షేమ బోర్డు నిధులు 1350 కోట్లను వెంటనే వెనక్కి తెప్పించాలనిని డిమాండ్ చేశారు.ధర్నా అనంతరం లేబర్ అధికారి ఏసుపాదం కి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు.స్పందించిన ఏసు పాదం మాట్లాడుతూ ప్రభుత్వం దృష్టికి మీ సమస్యలను తీసుకువెళ్ళి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో సిఐటియు పట్టణ కమిటీ సభ్యులు నకిరి కంటి నాగరాజు,బిల్డింగ్ వర్కర్స్ యునియన్ పెయింటర్స్, చాట్ల శ్రీనివాసరావు దుర్గారావు రాము వేణు జిన్నా రాజు తో పాటు రాడ్.బెండింగ్,మార్బుల్,యూనియన్ నాయకులు.

## సింగరేణి మండలంలో పర్యటించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి

**- వరద నీటిలో యువ సైంటిస్ట్ మృతి బాధాకరం**



**సెప్టెంబర్ 3 (నిజం చెపుతాం న్యూస్): వైరా వెంకటేశ్వర్లు గోగులు**

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ పరిధిలోని సింగరేణి మండలం గంగారం తండాకు చెందిన యువ శాస్త్రవేత్త అశ్విని ఆమె తండ్రి మోతిలాల్ ఆకేరు వాగులో కారు గల్లంతై మృతి చెందిన వారిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరామర్శించి వారికి వారి కుటుంబానికి ధైర్యాన్ని చెప్పి ప్రభుత్వపరంగా రావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని భరోసా ఇవ్వడం జరిగింది.దేశానికి అన్నం పెట్టే రైతు కుటుంబంలో పుట్టి రైతుల కష్టాలను దగ్గరగా చూసి రైతుల కోసం నూతన ఆవిష్కరణల వైపు ప్రయోగాలు ప్రారంభించడం జరిగింది ఈ క్రమంలో తమ్ముడి నిశ్చితార్థ వేడుకలకు హాజరై తిరిగి రాయపూర్ వెళ్లే క్రమంలో మహబూబాద్ జిల్లా పురుషోత్తమయగూడెం వద్ద ఆకేరు బ్రిడ్జిపై వరద నీరు ప్రవహిస్తూ ఉన్నది దాన్ని అంచనా వేయలేక కారుతో సహా మునిగి కొట్టుకోవడం జరిగింది అందరితో చక్కని పరిచయాలు ఉన్న మోతిలాల్ కుటుంబంలో ఇద్దరు కొట్టుకుపోవటం ఆ గ్రామంలో చాలా విషాదాన్ని నింపింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వైరా నియోజకవర్గ శాసనసభ్యులు రామదాసు నాయక్ డోర్నకల్ చీఫ్ విప్ రామచంద్రనాయక్ ఉమ్మడి ఖమ్మం జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వరద ముంపుతో తీవ్రంగా నష్టపోయిన రైతు బొమ్మకంటి సైదులు....

**- ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకలు.**




బోనకల్ : సెప్టెంబర్ 3. నిజం చెపుతా%శీ%: రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు ఓ రైతు సాగు చేస్తున్న పత్తి పంట నీట మునిగి తీవ్రంగా నష్టపోయిన సంఘటన మండల పరిధిలోని రావినూతల గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే రావినూతల గ్రామానికి చెందిన బొమ్మకంటి సైదులు అనే రైతు కి చెందిన సర్వే నెంబర్ 81/ఆ లో సాగు చేసిన నాలుగు ఎకరాల పత్తి పంట బారి వర్షాలకు వాగు ఉధృతికి సుమారు రెండు ఎకరాల పంట నీటిలో మునిగి కొట్టుకొని పోయింది. దానితో పాటు ఇటీవల తన చేనుకి తోలించిన వెయ్యి ట్రిప్పులు చెరువు మట్టి కూడా కొట్టుకొని పోయిందని, వ్యవసాయ శాఖ అధికారులు తన చేనును పరిశీలించి ప్రభుత్వం నుండి సాయం వచ్చేలా చేయాలని రైతు బొమ్మకంటి సైదులు వాపోతున్నాడు. బొమ్మ కంటి సైదులు పొలంతో పాటు వాగు వెంట ఉన్న పలువురి రైతుల పొలాలు కూడా వాగు ఉధృతికి పంట కొట్టుకొని పై తీవ్రంగా నష్టపడ్డారు.

## పశు వైద్యశాలలో చెలరేగిన మంటలు..




చర్ల సెప్టెంబర్ 3 (నిజం న్యూస్ ) మండల కేంద్రంలోని పశు వైద్యశాల కార్యాలయంలో విద్యుత్ షాక్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. సమాచారాన్ని తెలుసుకున్న సిఐ రాజు వర్మ సిబ్బంది. సీనియర్ ప్రెస్ క్లబ్ సభ్యులు.గ్రామస్తులుఅక్కడికి చేరుకొని మంటలను ఆర్పేందుకు సహకరించారు కార్యాలయంలోని కొంత సామాగ్రిని మంటల భారీ నుండి కాపాడారు

## ముప్పికుంట్ల గ్రామంలో రేషన్ కార్డు లేని రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ సర్వే



బోనకల్, సెప్టెంబర్ 3. నిజం చెవ్తా%శీ%: మండల పరిధిలో ముప్పికుంట్ల గ్రామంలో రేషన్ కార్డు లేని రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి కొందూరి విజయ భాస్కర్ రెడ్డి చే నిర్వహించబడింది.ముప్పికుంట్ల గ్రామంలో మంగళవారం నిర్వహించిన సర్వే లో మొత్తం 146 రైతు కుటుంబ సభ్యులకు గాను,76 రైతు కుటుంబ సభ్యుల నిర్ధారణ చేయడం జరిగింది.అదేవిధంగా వివిధ గ్రామాల నుంచి వచ్చిన 58 మంది రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ చేయడం జరిగింది.షెడ్యూల్ ప్రకారం రేషన్ కార్డు లేని రైతులు ఆయా గ్రామాలలో ధ్రువీకరణ పత్రంతో పాటు, కుటుంబ సభ్యుల ఆధార్ జిరాక్సులు, లోన్ అకౌంట్ జిరాక్సులు, పట్టాదారు పాస్బుక్ నకలు వంటి వివరాలతో మండల వ్యవసాయ అధికారి మరియు వ్యవసాయ విస్తరణ అధికారుల బృందాన్ని సంప్రదించాలి.షెడ్యూలు ప్రకారం సోమవారం(04-09-2024)నాడు పెద్దబీరవల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో మరియు రావినూతల గ్రామ రైతు వేదిక కార్యాలయం నందు కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది కావున అర్హత ఉన్నటువంటి రైతులు గమనించి సంబంధిత పత్రాలతో వ్యవసాయ శాఖ బృందాన్ని సంప్రదించగలరు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు మరీదు త్రివేణి, బద్ధల కార్తిక్, నాగినేని నాగసాయి మరియు రైతులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మొదటి సంవత్సరం ప్రవేశాలకు గడువు పెంపు




భద్రాచలం సెప్టెంబర్ 3 (నిజం చెబుతాం న్యూస్ )ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ నందు మొదటి సంవత్సరం ప్రవేశాలకు గడువును ఈనెల 30 వరకు పెంచడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ పి పద్మ కోఆర్డినేటర్ పారెల్లి శ్రీనివాసులు తెలియజేశారు. అందరికీ విద్య అందాలన్నా లక్ష్యంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ పనిచేస్తుందని ఇప్పటివరకు అడ్మిషన్ పొందలేని విద్యార్థిని విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఆసక్తిగల విద్యార్థిని విద్యార్థులు పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ను సంప్రదించాలని కోరారు.

## బాలినేని విమల జ్ఞాపకార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి పదివేల సహాయం



బోనకల్.సెప్టెంబర్ 3. నిజం చెపుతాం:ఖమ్మం జిల్లాలో తుఫాను కారణంగా ముంపుకు గురైన ప్రాంతాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించటానికి వచ్చిన తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని గోవిందాపురం ఏ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం నాగేశ్వరరావు, కలిసి వారి తండ్రిగారైన భాగం నాయుడు. చెల్లెలు బాలినేని విమల జ్ఞాపకార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి పదివేల రూపాయలను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరావు . అందరి సమక్షంలో అందజేసినారు. భాగం నాగేశ్వరావు నీ జిల్లాకు చెందిన మంత్రులు, ఇలాంటి మంచి సేవా కార్యక్రమాలు ఇంకెన్నో చేపట్టాలని అభినందించినారు

## ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో డా.అరుణ కుమారి పుట్టినరోజు వేడుకలు

### - పుట్టిన రోజు సందర్భంగా అనాధలకు అన్నదానం




మధిర, సెప్టెంబర్ 3. నిజం చెవృతా%శీ%: కె.వి.ఆర్ హాస్పిటల్స్ అధినేత.. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు.. డాక్టర్ కోట రాంబాబు సతీమణి శ్రీమతి డాక్టర్ కోట అరుణకుమారి పుట్టినరోజు సందర్భంగా.. ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలోనీ వృద్ధులకు మతిస్థిమితం కోల్పోయిన మానసిక వికలాంగులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న అరుణకుమారి కి అభినందనలు తెలియజేస్తూ అన్నదానం నిర్వహించిన వారి అభిమానులకు. ఆర్కే ఫౌండేషన్ నిత్య అన్నదాత.. ఎన్నోసార్లు పేదలకు సహాయం అందించిన గొప్ప వైద్యులు. డాక్టర్ కోట రాంబాబు కి ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ జ్యోతి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మాజీ మంత్రివర్యుల పై జరిగిన దాడి హేయమైన చర్య...

### - వరద బాధితుల సహాయం కోసం వస్తే బురద రాజకీయాలు చేస్తున్న అధికార పార్టీ.



భద్రాచలం సెప్టెంబర్ 3 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖమ్మం మున్నేరు వరదల సందర్భంగా నష్టపోయిన ప్రజలను సర్వం కోల్పోయిన బాధితులను ఆదుకోవడానికి నిత్యవసర వస్తువులు అందించడానికి జరిగిన నష్టాన్ని పరిశీలించడానికి విచ్చేసిన మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు.పువ్వాడ అజయ్ కుమార్.సబితా ఇంద్రారెడ్డి.జగదీశ్ రెడ్డి కారుపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాళ్ల దాడి చేయడానికి బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు ఆకోజు సునీల్ కుమార్ తీవ్రంగా ఖండించారు.ప్రజా పాలన అని చెప్పుకుంటూ తెలంగాణ రాష్ట్రంలో ప్రశ్నించే వారిపై రాష్ట్రంలో ఎప్పుడు ఏదో ఒకచోట దాడులు జరుగుతూనే ఉన్నాయని వరదలు సర్వం కోల్పోయిన బాధితుల పరామర్శించడానికి వస్తే బిఆర్ఎస్ అగ్ర నాయకులపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దాడి చేయడం చూస్తుంటే వరదను అడ్డం పెట్టుకొని బురద రాజకీయాలు కాంగ్రెస్ పార్టీ చేస్తుందని ఈ సందర్భంగా ఆరోపించారు.మాజీ మంత్రి పై జరిగిన దాడిని ప్రజాస్వామ్యంలో ఖండించాలని దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సందర్భంగా డిమాండ్ చేశారు.

## చెరువు గండిని పరిశీలించిన మండల అధికారులు



బోనకల్, సెప్టెంబర్ 3. నిజం చెబుతాం: రాష్ట్ర వ్యాప్తంగా గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో కలకోట గ్రామంలో, ఉన్నా పెద్ద చెరువు వర్ష తాకిడికి కొట్టుకొని పోయిన గండి పడగ మండల తాసిల్దార్ పొన్నం చందర్ ఇరిగేషన్ డీ ఈ. ఏయ్ భాస్కర్ రెడ్డి, బోనకల్ సబ్ ఇన్స్పెక్టర్ కొండలరావు. రెవిన్యూ ఇన్స్పెక్టర్ గూగుల్ లక్ష్మణ్, లు కలిసి చెరువు కట్టను అలుగులను పరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమంలో మీసేవ •రవి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## దళసభ్యులు మిలీషియా సభ్యులకు తెలంగాణ ప్రభుత్వం మంజూరైన రివార్డులను అందజేత



### - జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

భద్రాచలం సెప్టెంబర్ 3 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:కొత్తగూడెం ఇటీవల జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయిన దళసభ్యులు మిలీషియా సభ్యులకు తెలంగాణ ప్రభుత్వం తరపున మంజూరైన రివార్డులను అందజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ కాలం చెల్లిన నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలు నచ్చక,మావోయిస్టు పార్టీ అగ్రనాయకుల వేధింపులు తట్టుకోలేక ఇటీవల కాలంలో జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయిన నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు దళసభ్యులతో పాటు మరో ఏడుగురు మిలీషియా కమిటీ సభ్యులకు మంగళవారం:జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ చెక్కుల రూపంలో రివార్డ్ నగదును అందజేశారు.లొంగిపోయిన వారికి ప్రభుత్వం తరపున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను అందించి,వారు మెరుగైన జీవితాన్ని గడిపే విధంగా కృషిచేయడంలో జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు.అభివృద్ధి నిరోధకులుగా మారిన నిషేధిత సిపిఐ మావోయిస్టులు కేవలం తమ ఉనికి కోసమే అమాయకులైన ఆదివాసి ప్రజలకు మాయమాటలు చెప్పి బలవంతంగా పార్టీలోకి చేర్చుకుని వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేస్తున్నారని అన్నారు.లొంగిపోయి సాధారణ జీవితం గలపాలనుకునే మావోయిస్టు పార్టీకి చెందిన సభ్యులు తమ బంధుమిత్రుల ద్వారా ,దగ్గర్లోని పోలీస్ స్టేషన్లో,పోలీసు అధికారుల వద్ద నేరుగా లొంగిపోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్ ఐపిఎస్,భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ సంక్వర్ ఐపిఎస్, దుమ్ముగూడెం సీఐ అశోక్,ఎస్సై వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ అవార్డుల విధివిధానా లకు కమిటినీ స్వాగతిస్తున్నాం

### - గద్దర్ అభిమానుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సి ఎల్ యాదగిరి.



మహేశ్వరం, సెప్టెంబర్ 3 నిజం, న్యూస్ ప్రతినిధి: గద్దర్ అవార్డుల కోసం తెలంగాణ ప్రభుత్వం ఒక కమిటీని వేయడానికి స్వాగతిస్తున్నామని గద్దర్ అభిమానుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిఎల్ యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గద్దర్ పేరుమీద అవార్డులను అందజేయడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు.చైర్మన్ గా సినీ దర్శకుడు బి. నర్సింగ్ రావు, వైస్ చైర్మన్ గా సినీ నిర్మాత దిల్ రాజు, మరో 14 మంది సలహా సభ్య లను సినిమా రంగంలో గద్దర్ అవార్డుల కోసం విధివిధానాలు నియమ నిబంధనాలు ఖరారు చేసేందుకు ప్రముఖ చిత్ర దర్శ కుడు బి. నర్సి%శీ%గ్ రావు చైర్మన్ గా రాష్ట్ర ప్రభుత్వం కమిటి ఏర్పాటు చేసిందనీ ఆయన అన్నారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి గారు గత గురు వారం రోజున ఉత్తర్వులను జారీ చేశారని తెలిపారు. తెలంగాణ పిలిమ్ తెలివిజన్ అండ్ ధియేటర్ డేవ లఫ్ మెంట్ కార్పొరేషన్,(టి జి యఫ్ డి సి) చేసిన ప్రతిపాదన మేరకు ప్రభుత్వ%శీ% ఈ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసిందనీ అన్నారు. గద్దర్ అవార్డుల పేరును ఖాయం చే స్తూ దీనికి లోగోను కూడ కమి టి సిఫారసు చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఇది వరకు సినిమా రంగ%శీ%లో నంది అవార్డులను ప్రదానంచేసే వారనీ, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చాక నంది అవార్డుల పేరును మార్చి గద్దర్ అవార్డులు గా ప్రకటించిందనీ అయినా గుర్తు చేశారు. ఈ కమిటి వైస్ చైర్మన్ గా ప్రముఖ సినీ నిర్మాత దిల్ రాజు ( వి.వెంకట రమణ రెడ్డి ) మెంబెర్ కన్వీనర్లుగా టి .జి. యఫ్ డి .సి మేనేజింగ్ డైర క్టర్, సమాచార పౌరసంబంధల శాఖ ప్రత్యేక కార్యదర్శిని నియ మించిందనీ ఆయన చెప్పారు. సలహా సభ్యులుగా సినీ దర్శకులు కే.రాఘవేంద్ర రా వు, జయ జయహే తెలంగాణ గేయ రచయిత అందేశ్రీ ( ఎల్లన్న,) సినీ నిర్మాతలు తమ్మారెడ్డి భర ద్వాజ, అల్లు అరవింద్, గద్దర్ కూతురు గుమ్మడి వెన్నెల, సినీ నటుడు తనికెళ్ల భరణి, సినీ ని ర్మాత డి.సురేష్ బాబు, సినీ గేయ రచయిత కే.చంద్రబోస్, సినీ నిర్మా త,దర్శకుడు,నటుడు ఆర్. నారా యణమూర్తి, సినీ నేపథ్య గాయకు డు వందేమాతరం శ్రీనివాస్, అల్లా ణి శ్రీధర్, సినీ నిర్మాత సాన యాది రెడ్డి, దర్శకుడు హరీష్ శంఖర్,బల గం సినిమా దర్శకుడు ఎల్దండి వేణులను నియామించి నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గౌరవ అనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్య మంత్రి బట్టి విక్రమా ర్క, ప్రధాన కార్యదర్శి శాంతకుమారి కి గద్దర్ అభి మానుల సంఘం, జజ్జనక కళా మండలి కృతజ్ఞతలు, ప్రతేక్య అభినధనాలు తెలుపుతుందనీ ఆయన అన్నారు. నూతన%శీ%గా ఏర్పడిన గద్దర్ అవా ర్డుల కమిటిని స్వాగతిస్తున్నామని కమిటిని విజవంతంగా ముందుకు తీసుకెళ్లాలని కోరుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గద్దర్ అభిమానుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సి.యల్.యాదగిరి, బంటు వెంకటేష్, కో- కన్వీ నర్,డోలాక్ విజయ్, జజ్జనక కళా మండలి, వరంగల్ గద్దర్ సాంబయ్య,గద్దర్ గళం,నల్లమల మురళి తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి విపత్తుల పైన రాద్ధాంతం సరికాదు..

### - మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి.



మహేశ్వరం, సెప్టెంబర్ 3 నిజం, న్యూస్ ప్రతినిధి:ప్రకృతి విపత్తుల పైన విపక్షాలు చేస్తున్నటువంటి రాద్ధాంతం సరికాదని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. గత కొన్ని రోజులుగా తెలంగాణ అంతట భారీ వర్షాలతో రాష్ట్రము అతలాకుతమవుతుంటే విపక్షాలు ప్రభుత్వంపై విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రం తో పాటు ఉమ్మడి ఖమ్మం పట్టణంలో అధికారులు అప్రమత్తంగా ఉండడం వల్ల ప్రాణ నష్టం తగ్గిందని ఆయన తెలిపారు. విపక్షాలు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండానే 10 సంవత్సరాలు పాలన కొనసాగించిన మాజీ మంత్రులు ప్రభుత్వంపై రాద్ధాంతం చేయడం సరికాదన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలి తప్ప విమర్శలకు పోవడం సరికాదని ఆయన సూచించారు. తెలంగాణకు జరిగిన విపత్తును కేంద్రం దృష్టికి తీసుకుపోయి తెలంగాణకు న్యాయం చేయాలని బిజెపి టీఆర్ఎస్ నాయకులకు ఆయన సూచించారు. గత నాలుగు రోజుల నుండి అధికారులు యుద్ధ ప్రాతిపదికన వర్షానికి వెరవకుండా పనులు చేస్తున్నారని ఆయన చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి హుటా హుటి నా సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. త్వరలోనే అధికార యంత్రాంగం జరిగిన నష్టాన్ని అంచనా వేసి బాధితులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. విపక్షాలు విమర్శలు మాని మానవతా దృక్పథంతో స్పందించాలని వరద బాధితులను ఆదుకోవడానికి చర్యలు తీసుకోవాలని ఆయన హితవు పలికారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### - ఎంపీడీవో శైలజ రెడ్డి.



మహేశ్వరం, ఆగస్టు 3 నిజం, న్యూస్ ప్రతినిధి:పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో శైలజా రెడ్డి అన్నారు. మంగళవారం మహేశ్వరంలో పారిశుద్ధ్య పనులను ఎంపీ ఓ రవీందర్ రెడ్డి తో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వర్షాలు తగ్గుముఖం పట్టడంతో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు. కుళాయిలలో నీటిని ఎక్కువ రోజులు నిలువ ఉండకుండా చూసుకోవాలని ఆమె తెలిపారు. రోడ్లమీద మురికి నీరు ఉండకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని ఆమె పంచాయతీ అధికారులను సూచించారు. ఇంటి పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా చూసుకోవాలని ఆమె తెలిపారు. ఈ వర్షాకాలంలో ఎక్కువగా డెంగ్యూ, వైరల్ విషజ్వరాలు వచ్చే ప్రమాదం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ రవీందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుజాత, శేఖర్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ పేరుతో రైతులను మభ్యపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### - షరతులు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలి.
### - బీజేవైఎం మండల అధ్యక్షుడు వనంపల్లి శ్రావణ్.



మహేశ్వరం, సెప్టెంబర్ 3 నిజం, న్యూస్ ప్రతినిధి:రైతు రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని బీజేవైఎం మహేశ్వరం మండల అధ్యక్షుడు వనంపల్లి శ్రావణ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు రుణమాఫీ అవుతుందని రైతులు వేయికళ్లతో ఎదురు చూస్తున్న ఇప్పటివరకు వారికి కన్నీరే మిగులుతుందని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినప్పటికీ ఇప్పటికీ 50 వేల వరకు రైతులకు కూడా రుణమాఫీ చేయకపోవడం విడ్డూరంగా ఉందని ఆయన ఆందోళన వ్యక్తపరిచారు. వ్యవసాయ అధికారుల దగ్గరికి రైతులు ఎన్నో మార్లు వెళ్లి అడిగిన వ్యవసాయ అధికారుల నుండి స్పష్టత లేదని ఆయన ఆందోళన వ్యక్తపరిచారు. రైతు రుణమాఫీలు కాలేక రైతులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. బ్యాంకు అధికారులు ఇప్పటివరకు తీసుకున్న రెండు లక్షలకు వడ్డీలు కడితేనే రుణమాఫీ అవుతుందని చెప్పడంతో రైతులు అయోమయానికి గురి అవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తపరిచారు. ప్రభుత్వం ఏ షరతులు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలని ఆయన తెలిపారు. మహేశ్వరంలో ఒకప్పుడు ప్రజల దాహార్తిని తీర్చిన శివుని కుంట చెరువు, ఎర్ర కుంట చెరువు, ఊర చెరువుల పై హైడ్రా దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు. రుణమాఫీనీ పక్కదారి పట్టియ్యడానికి ప్రభుత్వం హైడ్రాను తెరమీదకి తెచ్చిందని ఆయన ఆరోపించారు. రుణమాఫీ పేరుతో రైతులను ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే బీజేవైఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ముంపు కాలనీ వాసులు అప్రమత్తంగా ఉండాలి

### - భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ సంక్వార్





భద్రాచలం సెప్టెంబర్ 3 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం గోదావరి వరదల కారణంగా ముంపునకు గురయ్యే కాలనీలో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ సంక్వార్ తెలిపారు. మంగళవారం భద్రాచలం పట్టణంలోని ఏఎంసీ కాలనీ, అశోక్‌నగర్ కొత్తకాలనీలో ఆయన పర్యటించి, వరద ఉధృతి పెరిగే అవకాశం ఉందని, కాలనీలోకి వరద నీరు చేరిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. గోదావరి వరద నీరు వేగంగా పెరుగుతుందని, కావున ఎవరూ కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, ఏదైనా సమస్య ఉంటే వెంటనే డయల్ 100 కు గాని లేదా 8712682106 నంబర్‌కు కాల్ చేయాలని కాలనీ వాసులకు ఏఎస్పీ అవగాహన కల్పించారు. అనంతరం కరకట్ట వద్ద ఉన్న విస్తా కాంప్లెక్స్ తో పాటు గోదావరి స్నాన ఘట్టాలను ఆయన పరిశీలించి, గోదావరి వరద ఉధృతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి వరద ఉధృతి వేగంగా పెరుగుతుండడంతో ఎవరినీ గోదావరి నదిలో స్నానం చేసేందుకు అనుమతించవద్దని అధికారులకు తెలిపారు. అదే విధంగా గోదావరి వరద ఉధృతిని తిలకించేందుకు ఎవరిని అనుమతించవద్దని టౌన్ పోలీసులను ఆయన ఆదేశించారు.ముంపు కాలనీ వాసులు అప్రమత్తంగా ఉండాలి

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ కార్యకర్తలు



వంగూరు సెప్టెంబర్ 3 ( నిజం చెపుతా%శీ%) నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలంలోని చౌదర్పల్లి గ్రామంలో గత వారం రోజుల కింద జోగు పట్టాభి గుండెపోటుతో మరణించడం జరిగింది. జోగు పట్టాభికి భార్య ,ఇద్దరు పిల్లలు ఉన్నారు. వారి కుటుంబానికి ఆర్థిక సాయం కింద చౌదర్పల్లి గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు దుష్పాకుల మైబు, బిఎఫ్ వెంకటయ్య, ఎద్దుల వెంకటరామిరెడ్డి, గంగిడి ప్రదీప్ రెడ్డి, మండలం శ్రీనివాసులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి కుటుంబానికి 6000 అందజేశారు.

## రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా వ్యవసాయ అధికారి నరసింహారావు.



మహేశ్వరం, సెప్టెంబర్ 3 నిజం, న్యూస్ ప్రతినిధి:రైతు నేస్తం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి నర్సింహారావు అన్నారు. మంగళవారం దుబ్బచర్ల రైతు వేదిక వద్ద నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, రైతులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు వేదికల వద్ద నిర్వహిస్తున్న కార్యక్రమాలలో శాస్త్రవేత్తలు ఇచ్చే సూచనలు, జాగ్రత్తలు పాటించాలని అన్నారు. అలా తెలుసుకోవడం వల్ల సాగు వ్యయాన్ని తగ్గించుకొని అధిక దిగుబడులను పొందుతూ అధిక లాభాలను అర్జించవచ్చునని ఆయన సూచించారు. అర్హులైన లబ్ధిదారులకు రుణమాఫీ సాయం అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం పంట పొలాలను వారు పరిశీలించారు. అధిక వర్షాల వల్ల పొలంలో నిల్వ ఉన్న నీటిని తీసివేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం డివిజన్ వ్యవసాయ సంచాలకులు సుధారాణి, మహేశ్వరం వ్యవసాయ అధికారి నాగమణి, దుబ్బచెర్ల ఏ ఈ ఓ ఉదయ్ సింగ్ రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో హైడ్రా ద్వారా చెరువులు, భూ కబ్జాలు రక్షించాలని పత్రికాముకంగా తెలిపిన ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి



శేర్లింగంపల్లి కొండాపూర్ డివిజన్ న్యూ హఫీజ్ పేట్ సెప్టెంబర్ 3 మంగళవారం ( నిజం చెపుతాం న్యూస్ )నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ గారి ఆదేశానుసారము....హైడ్రా ద్వారా హైదరాబాద్ పట్టణంలోని చెరువులు, భూ కబ్జాలు చేసి నిర్మించిన మహా భవనాలను కూల్చివేసి తిరిగి చెరువులను ప్రభుత్వ భూములను ప్రభుత్వానికి చెల్లే విధంగా చేస్తున్న సందర్భంగా చెరువులు, భూ కబ్జాలు జరిగిన చోట ప్రభుత్వము హైడ్రా ద్వారా గుర్తించి, చెరువులను తిరిగి పునరుజ్జీవనం పోయాలని, గ్రామాలలో భూగర్భ జలాలు పెరగాలంటే చెరువులు అనేవి మళ్లీ రక్షించుకోవాలని, ప్రజలకు నీరే ప్రధానమని గుర్తించి తెలంగాణ రాష్ట్రమంతటా ప్రజలకు హైడ్ర ద్వారా అన్నిటినీ సర్వే చేయించాలని జాతీయ ప్రధాన కార్యదర్శి మామిడాల మనోహర్ తెలంగాణ రాష్ట్ర సెక్రెటరీ బట్టి దత్తాద్రిగౌడ్ హైదరాబాద్ నగర సిటి చైర్మన్ మారుపాక సతీష్ గార్లు నగరంలోని ఒక ప్రముఖ హొటల్లో సమావేశమై పత్రిక ముఖంగా వివరించడమైంది. ?

## చిన్నలింగాపూర్ లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ




తంగళ్లపల్లి, సెప్టెంబర్ 3, (నిజం చెపుతాం) తంగళ్లపల్లి మండలం చిన్నలింగాపూర్ గ్రామములో గ్రామ శాఖ అధ్యక్షుడు గుర్రం రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన శ్యాగ బాలయ్య కు రూ.27.000 రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కును, లబ్ధిదరునికి అందజేసిన స్థానిక నాయకులు నిరుపేదల కుటుంబాల వైద్యానికి ముఖ్య మంత్రి సహాయ నిధి ఎంత గానో అండగా ఉంటుందని పేర్కొన్న నాయకులు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కెకె మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జే టోనీ, మాజీ ఎంపీటీసీ బైరినేని రాముకి కృతజ్ఞతలు తెలిపిన శ్యాగా బాలయ్య, కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫ్యాక్స్ డైరెక్టర్ నారాయణ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీరాముల వెంకటేష్, రేగుల ఎల్లయ్య, పిట్ల పర్షరములు, మాసిని మధు, గుర్రం రాజు రెడ్డి, బోలవేని రాజుయాదవ్, మంద చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రూం టు రీడ్ కార్యక్రమం




ఇల్లంతకుంట సెప్టెంబర్ 3(నిజం చెపుతాం) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లంతకుంట ఆవరణలో 'రూమ్ టు రీడ్' కార్యక్రమం విద్యార్థినీ,విద్యార్థులచే నిర్వహించడం జరిగింది. 'రూమ్ టు రీడ్'కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ రికార్డ్-సెట్టింగ్ ఈవెంట్ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోకి ప్రవేశించే లక్ష్యంతో నిర్వహించబడింది. వాటాదారుల భాగస్వామ్యాన్ని గణనీయంగా పెంచడం ద్వారా చదివే ఆనందం కోసం విస్తృతమైన నిబద్ధతను ప్రేరేపించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఎమ్. ప్రేమలత మేడం మాట్లాడుతూ' పుస్తక పఠనం అందరు విద్యార్థులు ప్రతిరోజు కొంత సమయం కేటాయించుకొని చేయాలని, పుస్తకాలు చదవడం వల్లనే మనకు ఎన్నో విషయాలు తెలుస్తాయని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు శ్రీ వి.మహేష్ చంద్ర,శ్రీ ఆర్ రమణారెడ్డి,శ్రీ ఎస్.మధుసూదన్ రావు,శ్రీ . ప్రదీప్ రెడ్డి,శ్రీమతి ఎమ్.లత,శ్రీ పి.అనిల్ కుమార్,శ్రీమతి పి. సునీత, శ్రీమతి సి.హెచ్.పుష్పలత,శ్రీమతి ఏ.కవిత,శ్రీమతి పి.స్వప్న,శ్రీ సి.సంపత్ రావు, శ్రీమతి వి.సరిత, శ్రీ ఎన్. సత్తయ్య, శ్రీ ఫయాజ్ మహమ్మద్,శ్రీమతి సుజాత దేవి లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల జెడ్పి జిపిఎఫ్ పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి



**- డిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ:**

రాజన్న సిరిసిల్ల జిల్లా, సెప్టెంబర్ 3, (నిజం చెపుతాం)మంగళవారం డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా పరిషత్ ప్రధాన కార్యనిర్వాణాధికారి (సి.ఇ.ఓ) వినోద్ ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా సిఈఓ వినోద్, డిప్యూటీ సిఇఓ మచ్చ గీత గార్లతో సమావేశమై ఉపాధ్యాయుల జెడ్పి జిపిఎఫ్ సమస్యలపై చర్చించడం జరిగింది. ముఖ్యంగా ఇతర జిల్లాల నుండి రాజన్న సిరిసిల్ల జిల్లాకు బదిలీపై వచ్చిన వారివి, రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి ఇతర జిల్లాలకు బదిలీ అయిన వారివి, లోన్, పార్టీ ఫైనల్ చెల్లింపులు, పదవీ విరమణ పొందిన, త్వరలో పొందబోతున్న ఉపాధ్యాయుల ఫైనల్ పేమెంట్స్, గత సంవత్సర కాలం నుండి అకౌంట్ లో జమ చేయబడనివి, అప్డేట్ చేయనివి, మార్చ్-2024 వరకు అప్డేట్ కాబడిన అకౌంట్లలో వడ్డీ కలుపుట, అకౌంట్లలో ఉపాధ్యాయుల వ్యక్తిగత, పాఠశాలల వివరాలు సరి చేయుట, తదితర సమస్యలు, పెండింగ్లో ఉన్న దరఖాస్తులు సత్వరము పరిష్కరించ వలసిందిగా డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(టిడిఎఫ్) రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ పక్షాన గౌరవ సిఈఓ కి ప్రాతి నిధ్యం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భాగంగా డిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దొంతుల శ్రీహరి, పూర్వ అధ్యక్షులు, రాష్ట్ర కౌన్సిలర్ ఏ.రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అవురం సుధాకర్ రెడ్డి, జిల్లా కౌన్సిలర్ ఈ వెంకట్ రాములు, మండలాల బాధ్యులు జక్కని శ్రీనివాస్, మామిండ్ల వేణు తదితర బాధ్యులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే చిట్టెం పర్నికా రెడ్డి.**




నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 03 ( నిజం న్యూస్)శాంతిభద్రతలకు ఏ మాత్రం విఘాతం కలగకుండా ప్రజల సహకారంతో గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా శాంతియుతంగా జరిగేలా పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులతో నిర్వహించిన గణేష్ ఉత్సవాలు - 2024 పై సన్నాహక( శాంతి) సమావేశంలో వివిధ శాఖలతో ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ఘనంగా జరిపేందుకు పగడ్బందీ ఏర్పాట్లు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 7 వ తేది నుండి 11 రోజుల పాటు జరిగే గణేష్ ఉత్సవాలను వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి ఉత్సవాలను విజయవంతం చేయాలని అన్నారు. ఉత్సవాలను శాంతియుతంగా ఎవరికి ఇబ్బంది కలగకుండా, అత్యంత ఘనంగా జరుపుకోవాలని అన్నారు. సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షణ చేయాలన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా విద్యుత్ శాఖ అధికారులు రౌండ్ క్లాక్ పర్యవేక్షణ చేయాలన్నారు. మండపాల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అగ్నిమాపక శాఖ అధికారులను నియమించాలని సూచించారు. అన్ని వర్గాలకు సంబంధించిన గొప్ప పండుగ గణేష్ ఉత్సవాలని అందరి సహకారంతో గణేష్ ఉత్సవ, నిమజ్జన కార్యక్రమం విజయవంతం చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. భక్తులకు, సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయనున్నట్లు ఆమె తెలిపారు. ట్రాఫిక్, విద్యుత్, నీటి సమస్య తలెత్తకుండా పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును దృష్టిలో పెట్టుకుని మట్టి విగ్రహాలతో పూజలు చేయాలని ఆమె కోరారు. నిమజ్జనం రోజున గుర్తించిన ప్రాంతాలలో క్రెయిన్స్, బారికెట్లు, నిరంతర విద్యుత్, మొబైల్ టాయిలెట్స్, ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే పట్టణంలోని పబ్లిక్ టాయిలెట్లు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. సంస్కృతి, సంప్రదాయలు ఉట్టిపడేలా కళా ప్రదర్శనలు చేపట్టాలని కోరారు. సుప్రీం కోర్టు తీర్పు మేరకు మట్టి విగ్రహాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అదిశగా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. శాంతిభద్రతలపై విఘాతం కల్గకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. విగ్రహాల తరలింపులో ఎక్కడ కూడా చెట్ల కొమ్మలు అడ్డు రాకుండా తొలగించాలని, వేలాడుతున్న విద్యుత్ వైర్లను గుర్తించాలని పట్టణంలో గుంతలు పడిన రోడ్ల కు శాశ్వత మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. నిర్దేశించిన సమయానికి రోడ్ల మరమ్మతులు పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్, ఆర్ అండ్ బి అధికారులకు తెలిపారు. (నేడు) మంగళవారం మున్సిపల్, పోలీస్, రెవిన్యూ, విద్యుత్తు, ఆర్ అండ్ బి శాఖల అధికారులు పట్టణ ప్రధాన రహదారితోపాటు గణేష్ మార్గ్ ను పరిశీలించి ఆయా ప్రాంతాల్లో ఎలాంటి ఏర్పాట్లు చేయాలని అంశంపై నివేదిక తయారు చేసి ఇవ్వాలని సూచించారు. అలాగే మక్తల్ ,కోస్గి మున్సిపాలిటీ కేంద్రాల్లోనూ మున్సిపల్, పోలీస్, రెవిన్యూ, విద్యుత్ శాఖల అధికారులు నిమజ్జన రూట్ మ్యాప్ ను పరిశీలించాలన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాలలో జరిగే నిమజ్జన వేడుకలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేయించాలని జిల్లా పంచాయతీ అధికారి కృష్ణను ఆదేశించారు. ముఖ్యంగా నిమజ్జన ఉత్సవాలలో ప్లాస్టిక్ ను నిషేధించాలని కలెక్టర్ కోరారు. కలెక్టరేట్ లో కూడా ప్లాస్టిక్ నిషేధాన్ని అధికారులు అమలు చేయాలని ఆమె ఆదేశించారు. సమావేశానికి హాజరైన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి మాట్లాడుతూ.. నారాయణపేటలో జరిగే వినాయక నిమజ్జనం వేడుకలు కుల మతాలకతీతంగా ప్రశాంతంగా జరుగుతాయని అన్నారు. ఈసారి వేడుకలలో తాను సైతం పాల్గొంటానని, అధికారులు కూడా పాల్గొనాలని ఆమె కోరారు. ముఖ్యంగా పట్టణంలో అన్ని వార్డుల కౌన్సిలర్లు, అన్ని పార్టీల నాయకులు సహకరిస్తేనే నిమజ్జన వేడుకలు విజయవంతమవుతాయని తెలిపారు. పట్టణంలోని శివాజీ నగర్ నుంచి సరాఫ్ బజార్ గతుకుల రోడ్డు సమస్య శాశ్వత పరిష్కారానికి నిర్ణయం తీసుకున్నట్లు ఆమె తెలిపారు. గణేష్ నిమజ్జన ఉత్సవాలకు ముస్లిం సోదరులు సహకరిస్తారని, అలాగే ఆ తర్వాత జరిగే మిలాద్-ఉన్- నబీ పండగ కు మనం సహకరించాలని ఆమె కోరారు. తాను అన్ని పండుగలలో పాల్గొంటానని చెప్పారు. సమావేశంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ... రానున్న రోజుల్లో జరిగే పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ఇతర మతస్తులను గౌరవిస్తూ తమ పండుగలు శాంతి యుతంగా జరుపుకోవాలని,రాబోయే రోజుల్లో వివిధ పండుగలు వస్తున్నందున ప్రజలంతా తమ పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని పోలీసులు అవసరం అనుకున్న ప్రదేశాల్లో బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, పండుగల సమయంలో అక్కడ అక్కడ ఏమైనా చిన్న సంఘటన జరుగుతాయని తమ దృష్టికి వస్తే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. గణేష్ మండపాల నిర్వహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవా



అన్నారు. గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలని, మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలని,పోలీసు అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో రాసి సంతకం చేస్తారని ఆయన తెలిపారు. కాగా సమావేశంలో పలువురు మత పెద్దలు రెండు పండగల నిర్వహణ పై తమ తమ అభిప్రాయం, సలహాలు, సూచనలు ఇచ్చారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల, మున్సిపల్ చైర్ పర్సన్ గందె అనసూయ, ఆర్డీవో మధుమోహన్, డి.ఎస్.పి లింగయ్య, సిఐలు,శివశంకర్, చంద్రశేఖర్, బిజెపి నాయకులు నాగురావు నామాజీ, రఘువీర్, యాదవ్, నందు నామాజీ, మిర్చి వెంకటయ్య, అప్పిరెడ్డిపల్లి రాము, కాంగ్రెస్ నాయకులు సలీం, గందే చంద్రకా%శీ%త్, సదాశివరెడ్డి, మైనార్టీ నాయకులు అమిరుద్దీన్, సర్ఫరాజ్ అన్సారి, యువజన కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ గౌడ్, అఖిల్, బండి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి నష్టపోయిన బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

**- కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్ర గౌడ్.**



కురవి,నిజంచెపుతాం,సెప్టెంబర్,3:కురవి మండలంలోని మోదుగులగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో భారీ వర్షానిక నష్టపోయిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వ అధికారులు ఎంపీడీవో కె.వీరబాబు,ఎం.పీ.ఓ,మహమ్మద్ గౌస్,కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్,మండల నాయకులు శ్యామల శ్రీనివాస్,గ్రామంలోని ఎడతెరిపిలేని వర్షానికి నష్టపోయిన కుటుంబాలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది.అతి భారీ వర్షాల వల్ల కొన్ని ఇండ్లు కూలిపోయి మరికొన్ని కూలడానికి సిద్ధంగా ఉన్నట్లు,అధికారులు పర్యవేక్షణ చేసి తగు జాగ్రత్తలు గ్రామ ప్రజలు సూచించాలన్నారు. సురక్షితమైన స్థావరాలకు బాధ్యత కుటుంబాలను పంపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు,కురవి ఆలయ ధర్మకర్త గడీల బిక్షపతి,గ్రామ కార్యదర్శి టి.సహదేవరాజు గ్రామ కారోబార్ బొల్లోజు ఉపేంద్ర చారి,గ్రామపంచాయతీ సిబ్బంది,యూత్ నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆటంకాలు..



ఆడపిల్లలకు కౌమారదశలో శారీరక మార్పులు వస్తాయి. అది సహజం. అక్కడి నుంచి సామాన్య, మధ్యతరగతి తల్లిదండ్రుల్లో ఆందోళన మొదలవుతుంది. వారికి కట్నం ఇచ్చి పెళ్లి చేయాలి.. బంగారం కొనాలి.. అంటూ ఆరాటపడుతుంటారు. కానీ తన కూతురికి అసలు ఏమి ఇష్టం? ఎలా చదువుతుంది? ఏ సబ్జెక్టు అంటే ఇష్టం, క్రీడల పట్ల తన ఆసక్తి ఎలా ఉంది? తన చుట్టూ వాతావరణం ఎలా ఉంది? అనే విధంగా ఆలోచన చేయడం లేదు. అలా గమనించి, వెన్నుతట్టిన తల్లిదండ్రులు తమ కూతుళ్లు సాధించిన విజయాలను చూసి గర్వపడుతున్నారు. ఆడపిల్లకి ఇచ్చే బహుమతుల్లోనూ వివక్ష కనబడుతుంది. గాజులు, పట్టీలు, డ్రెస్సులు, వంట సామాగ్రి కొనిపెడతారు. కానీ వాళ్లు చదువుకునేందుకు ఆటంకాలు ఏమైనా ఉన్నాయా? అవి ఏంటి? తన బలహీనతను అధిగమించే విధంగా ఏమి చేయాలి? ఏ వస్తువులు అవసరం? తన సమస్యలు కనుక్కొని పరిష్కరించడం, తన విజ్ఞానాన్ని పెంచే విధంగా, మానసిక వికాసం అయ్యేలా అవసరమయ్యే బుక్స్ కొనివ్వడం, పోషకాహారం పెట్టడం చేస్తే బాగుంటుంది. వాటిని బహుమతిగా ఇస్తే నిజంగా సంతోషిస్తారు.'దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లు అవుతున్నా ఆడపిల్లలకు స్వతంత్రం రాలేదు' అంటాడు ఓ మహానుభావుడు. నిజమే. ఏళ్లు గడుస్తున్నా ఆడపిల్లల హక్కులు సాధన కోసం సవాళ్లను ఎదుర్కొంటూనే ఉన్నారు. కొంత మేరకైనా చదువుకుంటున్నా అందులో మళ్లీ వివక్ష ఉంది. ప్రభుత్వ కాలేజీలు అమ్మాయిలకు, ప్రైవేటు కాలేజీలకు అబ్బాయిలను పంపిస్తున్నారు. అయినా చదివి వారికన్నా ఎక్కువ శాతం మార్కులు సాధించి, చూపిస్తున్నారు ఆడపిల్లలు. బాలికల హక్కుల కోసం గతంలో చేసిన ఉద్యమాల ఫలితంగా బాల్యవివాహాలు తగ్గుముఖం పట్టాయి. స్కూలు, కాలేజీ చదువులకు పంపిస్తున్నారు. సుమారు డెబ్బై శాతం మంది ఆడపిల్లలు పాఠశాలలకు వెళితే, ఉన్నత విద్యకు వెళ్లే వాళ్లు 15 శాతం కన్నా మించి లేరు. ఎందుకు ఇంత తేడా ఉందని సర్వే చేస్తే.. ఎక్కువ చదివిస్తే, తనతో సమానంగా చదివేవాడు దొరుకుతాడో, లేదో.. ఉద్యోగం చేసేందుకు ఒప్పుకుంటాడో లేదోనన్న భయం తల్లిదండ్రులను వెంటాడుతుంది. చదువుకు డబ్బు పెట్టడంకన్నా అమ్మాయి పెళ్లికి, కట్నానికి దాచిపెడితే సరిపోతుందనే వాదనతో.. ఆడపిల్లల అభివృద్ధి ముందుకు సాగడం లేదు. బాలికలు ఎదుర్కొంటున్న సవాళ్లు ఇంకా ఎన్నో ఉన్నాయి. కిశోర బాలికలకు అవసరమైన అన్ని రంగాల్లో నిర్ణయాత్మక భాగస్వామ్యం కల్పించడం నేటి సమాజంలో తక్షణ అవసరం. కుటుంబాల్లో, సమాజంలో వారి శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా బాలికల్లో ఆత్మస్థైర్యాన్ని పెంచినవాళ్లమవుతాం. 'అబ్బాయి పుడితే వంశాన్ని నిలబెడతాడు. తల్లిదండ్రులకు తలకొరివి పెడతాడు. శ్మశానానికి తీసుకెళ్లేది అతనే. ఆడపిల్ల ఎప్పటికైనా 'ఆడ' (అక్కడి) పిల్లే. మన ఇంట్లో ఉండదు. అత్తారింటికి వెళుతుంది' అనే దగ్గరే ఆడపిల్ల వివక్ష మొదలవుతుంది. ఇలాంటి దురభిప్రాయాలు సమాజాన్ని తిరోగమనానికి తీసికెళతాయి. చనిపోతే కొడుకే కర్మకాండలు చేయాలని ఏ శాస్త్రంలోనూ లేదు. ప్రకాశం జిల్లాకు చెందిన ఓ వ్యక్తికి నలుగురు ఆడపిల్లలు. తండ్రి చనిపోతే ఆ ఆడపిల్లలే భౌతికాయాన్ని శ్మశానం వరకూ మోశారు. కర్మకాండలు చేశారు. జనరేషన్ మారుతున్న కొద్దీ ఆలోచనలు, మనస్తత్వాలు మార్చుకుంటూ ఉండాలి. అప్పుడే సమాజం అభివృద్ధి వైపు నడుస్తుంది.

## 5న ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

రాజన్న సిరిసిల్ల జిల్లా, సెప్టెంబర్ 3 (నిజం చెపుతాం)ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని తేది: 05.09.2024 రోజున ఉదయం 10.30 గంటలకు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో జరుగనుందని జిల్లా విద్యాశాఖాధికారి ఎ. రమేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

**ప్రధానోపాధ్యాయులు:**
**బి. సదానందం, జెడ్పిహెచ్ఎస్ కోనాయిపల్లి, జి. కృష్ణహరి జెడ్పిహెచ్ఎస్ రాచర్ల తిమ్మాపూర్,**
**స్కూల్ అసిస్టెంట్లు:**
**బి. గోవింద రావు, జెడ్పిహెచ్ఎస్ (బాలురు) సిరిసిల్ల, డి. రాజిరెడ్డి, జెడ్పిహెచ్ఎస్ లింగన్నపేట కె.రవి, జెడ్పిహెచ్ఎస్, చంద్రంపేట, వి. వసుందర, జెడ్పిహెచ్ఎస్ విలాసాగర్,**
**డి. శరత్ కుమార్, జెడ్పిహెచ్ఎస్ వట్టిముల,**
**ఎన్. నీరజ, జెడ్పిహెచ్ఎస్ కోనాయిపల్లి, పి. రామచందర్ రావు, జెడ్పిహెచ్ఎస్ మండేపల్లి, ఎమ్. లక్ష్మినారాయణ, జెడ్పిహెచ్ఎస్ అవునూర్, కె. రవి, జెడ్పిహెచ్ఎస్ గంబీరావుపేట (ఉర్దు మీడియం),**
**ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు:**
**ఆర్. రాజు, ఎంపిపిఎస్ బాబాజీనగర్,**
**ఫిజికల్ డైరెక్టర్లు:**
**పి. ప్రభాకర్, జెడ్పిహెచ్ఎస్ విలాసాగర్, టి. సురేష్, జెడ్పిహెచ్ఎస్ గీతానగర్,**
**సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు:**
**కె. శోభారాణి, ఎంపిపిఎస్ ఎల్లారెడ్డిపేట, డి. లచ్చిరెడ్డి, ఎంపిపిఎస్ రంగంపేట, జి. శంకరయ్య, ఎంపిపిఎస్ బాబాజీనగర్, ఏ. మధు, ఎంపిపిఎస్ కనగర్తి, కె. యెల్లరెడ్డి, ఎంపిపిఎస్ సింగారం,**
**కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం (కెజిబివి):**
**ఎన్. శారద, తంగళ్ళపల్లి,**
**కె. పద్మ, వీర్ణపల్లి,**
**ఏ మధులత, వేములవాడ అర్బన్, కె. అర్చన, ఇల్లంతకుంట,**
**తెలంగాణ మాడల్ స్కూల్స్ (టిజిఎమ్ఎస్):**
**కె. కొండల్ రావు, కోనరావుపేట,**
**డా. బి. బాబు, ఇల్లంతకుంట,**
**తెలంగాణ రెసిడెన్సీయల్ ఏడుకేషనల్ సొసైటీ (టిజిఆర్ఇ ఐఎస్):**
**డి. మంజుల, నేరెళ్ళ,**

## వరదల వల్ల నష్టపోయిన బాధిత కుటుంబాలను పరామర్శించిన కోదాడ ఎమ్మెల్యే




అనంతగిరి, సెప్టెంబర్ 03(నిజం చెపుతాం న్యూస్)సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం కిష్టాపురం గ్రామంలో గత రెండు రోజుల నుండీ కురిసిన భారీ వర్షాలకు గానూ పాలేరు వాగు నుండి భారీగా వరధ రావటంతో కిష్టాపురం లో ఎస్సీ కాలని, బీసీ కాలనిలో సుమారు 150 ఇల్లులు మునగటంతో గ్రామ ప్రజలు భయానికి కట్టు బట్టలతో ఊరి చివరికు వెళ్ళడం జరిగింది,విషయం తెలుసుకున్న స్థానిక కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి గ్రామంలో పర్యటించి వరదల వల్ల నష్టపోయిన బాధిత కుటుంబాలను పరామర్శించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ బాధిత కుటుంబాల వారికి ప్రభుతం తరపున నష్టపరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు